
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి ®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:217 హైదరాబాద్, ఆదివారం, 2 మార్చి 2025 పేజీలు: 12 వెల: 1.00

# ప్రపంచ కర్మాగారంగా భారత్: ప్రధాని

ప్రపంచ కర్మాగారంగా భారత్ రూపొందుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రపంచ దేశాలు కొన్ని దశాబ్దాలుగా భారత్‌ను ఓ ఉప శాఖగా చూశాయని.. కానీ ప్రస్తుతం ఆ విధానం పూర్తిగా మారిపోయిందని పేర్కొన్నారు. దేశ రాజధానిలో నిర్వహించిన ఎన్ఎక్స్‌టీ కాన్‌క్లేవ్‌లో భాగంగా ప్రధాని మాట్లాడుతూ.. భారత్ గురించి చాలా సానుకూల వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని వ్యాఖ్యానించారు. ప్రపంచ దేశాల ప్రజలు భారత్‌కు రావాలని కోరుకుంటున్నారన్నారు.



ఇన్నేళ్లు శ్రామిక శక్తిగా పేరుపొందిన భారతదేశం ప్రస్తుతం ప్రపంచ శక్తిగా మార్పు చెందిందని మోదీ అన్నారు. సెమీకండక్టర్లు, విమాన వాహక నౌకల తయారీ వంటి వాటిలో వేగంగా అభివృద్ధి చెందుతూ.. ఆటోమొబైల్ ఉత్పత్తిదారుగా మారిందని పేర్కొన్నారు. దేశంలో లభించే సూపర్‌ఫుడ్‌లైన మఖానా, మిల్లెట్‌లు, ఆయుష్ ఉత్పత్తులు, మనం పాటించే యోగా, ధ్యానం వంటి వాటిని విదేశీయులు ఆచరిస్తున్నారన్నారు.

భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు మూడోసారి పట్టం కట్టడం వారికి తమపై ఉన్న విశ్వాసాన్ని తెలియజేస్తోందని సంతోషం వ్యక్తంచేశారు. ప్రస్తుతం ప్రారంభిస్తున్న కొత్త గ్లోబల్ న్యూస్ ఛానల్ దేశం సాధించిన విజయాలను.. స్థానిక ఉత్పత్తులకు ప్రచారం కల్పించాలనే తన ప్రయత్నాన్ని విదేశాలకు తెలియజేస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత్ అభివృద్ధిలో ముందడుగు వేస్తూ అనేక ప్రపంచవ్యాప్త కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తోందని అన్నారు. ఇటీవల పెద్దఎత్తున నిర్వహించిన మహాకుంభమేళా భారతదేశం పాటించే నిర్వహణానైపుణ్యాలు, ఆవిష్కరణలను ప్రపంచానికి చాటిచెప్పిందని అన్నారు. తమ ప్రభుత్వ పాలనలో కాలంచెల్లిన అనేక చట్టాను రద్దు చేసి.. కొత్త వాటిని రూపొందించామని తెలిపారు.

## గల్లంతైన వారి ఆచూకీ మరికొద్ది గంటల్లో.. ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలపై మంత్రి జూపల్లి

దోమలపెంట: ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్ద జరుగుతున్న సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గల్లంతైన వారి ఆచూకీ మరికొద్ది గంటల్లో లభించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. టన్నెల్ వద్ద సహాయక చర్యలను పరిశీలించిన ఆయన మీడియాతో మాట్లాడారు. టన్నెల్‌లో మనుషులు ఉన్నట్లు ఆనవాళ్లు కన్పించిన చోట తవ్వకాలు జరుగుతున్నట్లు తెలిపారు.

"5–8 మీటర్ల మట్టిదిబ్బ కింద నలుగురి ఆనవాళ్లు ఉన్నట్లు స్కానింగ్‌లో కన్పించాయి. మరో నలుగురు సిబ్బంది టన్నెల్ బోరింగ్ మిషన్ కింద ఉన్నట్లు తెలుస్తోంది. సహాయక చర్యల్లో మొత్తం 11 విభాగాల వాళ్లు పనిచేస్తున్నారు. పనులు వేగంగా జరగటం లేదని విమర్శిస్తున్నారు. లోపల పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో వారికి తెలియట్లేదు. విమర్శించే వారు లోపలికి వెళ్లి చూస్తే పరిస్థితి అర్థమవుతుంది.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఈటెల రాజేందర్..!

హైదరాబాద్ రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు ఉన్న నాయకుడుఉద్యమ సమయంలో కేసీఆర్ తర్వాత స్థానంబీసీ నాయకుడుగా ప్రతిపక్షాలను ధీటుగా పోరాటంషార్ట్ లిస్ట్ లో ఈటల రాజేందర్, డీకే అరుణ, రామచంద్రరావు తెలంగాణ భారతీయ జనతా పార్టీ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక క్లైమాక్స్‌కి చేరుకుంది. రాష్ట్ర బీజేపీకి కొత్త రథసారథి వస్తారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించడంతో.



కౌన్ బనేగా తెలంగాణ బీజేపీ చీఫ్, అంటూ కాషాయ పార్టీలో చర్చనీయాంశంగా మారింది అయితే ఇదే కొశ్చన్ పై గతకొన్ని రోజులుగా పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ హాట్ డిబేట్స్ నడుస్తున్నాయ్. అయితే టీబీజేపీ అధ్యక్షుడి ఎన్నిక ఆల్ మోస్ట్ క్లైమాక్స్‌కి చేరుకుంది. షార్ట్ లిస్ట్ సైతం సిద్ధమైనట్లు తెలుస్తోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో ముగ్గురు నేతలు ఉన్నట్లు పేర్కొంటున్నారు. షార్ట్ లిస్ట్‌లో ఈటల రాజేందర్, డీకే అరుణ, రామచంద్రరావు పేర్లు ఉన్నట్లు సమాచారం.

పార్టీలో మొదట్నుంచి ఉండడం, ఆర్ఎస్ఎస్ మద్దతుతో అధ్యక్ష పదవి కోసం రామచంద్రరావు ప్రయత్నాలు చేస్తున్నారు. సునీల్ బన్సల్, బీఎల్ సంతోష్ సహా ముఖ్యనేతలతో ఇప్పటికే అధ్యక్ష పదవి ఆశిస్తున్న నాయకులు సమావేశమయ్యారు. అయితే హైకమాండ్ మహిళా కోటాలో డీకే అరుణ పేరు పరిశీలిస్తున్నట్లు కూడా చెబుతున్నారు. రెడ్డి సామాజికవర్గ సమీకరణాలు డీకే అరుణకు ప్లస్ పాయింట్స్ గా చెబుతున్నారు. అయితే ముగ్గురిలో రేసులో ఈటల రాజేందర్ ముందున్నట్లు చెబుతున్నారు. తెలంగాణలో బీసీ నినాదం వినిపించేందుకు ఈటల ఆప్షన్ అని సుదీర్ఘ రాజకీయ అనుభవం ఈటలకు ప్లస్ పాయింట్ అవుతుందని చెబుతున్నారు. అయితే షార్ట్ లిస్ట్ లో ఉన్న పేర్లను పరిశీలించిన తర్వాత త్వరలోనే కొత్త అధ్యక్షుడిని మోదీ, అమిత్ షా ఫైనల్ చేయనున్నట్లు చెబుతున్నారు.

ప్రస్తుతం తెలంగాణ అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి ప్లేస్‌లో గతకొన్ని రోజులుగా చాలా పేర్లే వినిపించాయి. ఈటలతో పాటు ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావు పేర్లు తెరపైకి వచ్చాయి. కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా ఉంటారనే ప్రచారం కూడా జరిగింది. ఐతే అన్నీ తోసిపుచ్చుతూ ఇప్పుడు 3 పేర్లను షార్ట్‌లిస్ట్ చేసినట్టు తెలుస్తోంది. ఈటల, డీకే అరుణ, రామచంద్రరావు. ఈ ముగ్గురిలో ఒకరు అధ్యక్ష బాధ్యతలు చేపట్టే ఛాన్స్ ఎక్కువగా కనిపిస్తోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# గీత పారిశ్రామిక కార్పొరేషన్ కు నిరా కేఫ్ బాధ్యతలు: మంత్రి పొన్నం

హైదరాబాద్ మార్చి 1

మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ను గౌడ సంఘాల నేతలు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,పల్లె లక్ష్మణ్ రావు గౌడ్ ,ఇతర గౌడ సంఘాల నేతలు శనివారం కలిసారు. పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.



మంత్రి మాట్లాడుతూ తెలంగాణ గౌడ సంఘాల పక్షాన గౌడ ప్రముఖులు మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, , పల్లె లక్ష్మణ్ గౌడ్ నీరా కేకు సంబంధించిన ఇష్యూ , సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి సంబంధించిన అంశం, గౌడ సంఘం భవన నిర్మాణానికి సంబంధించిన మూడు అంశాలను , రాజకీయ ప్రాధాన్యతకు సంబంధించిన అంశాలను నా దృష్టికి తెచ్చారు. నిన్ననే నేను ,పిసిసి మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి తో మాట్లాడాము. భవన నిర్మాణానికి సంబంధించి ప్రముఖులందరిని కలుపుకొని మార్చ్ తర్వాత భవన నిర్మాణానికి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం. ట్యాంక్ బండ్ మీద సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి స్థలం విషయంలో గతంలో చూసిన స్థలం కానీ వేరే స్థలాన్ని చూసే బాధ్యత ముఖ్యమంత్రి మా ఇద్దరికే అప్పగించారు. నీరాకేఫ్ సంబంధించి టూరిజం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు ఎండి ప్రకాష్ రెడ్డి తో వారి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశాం. బీసీ కార్పొరేషన్ ,గీతా పారిశ్రామిక కార్పొరేషన్ ఎండీ సమావేశంలో పాల్గొన్నారు. ఆనాడు శ్రీనివాస్ గౌడ్ ఒక ఆలోచన చేసి నీరాకేఫ్ ఏర్పాటు చేసి ఉండొచ్చు. ఇప్పుడు దానిపై రాజకీయం చేయడం అనవసరం . మేము కుల ప్రతినిధులుగా కులానికి సంబంధించిన విషయంలో బాధ్యతగా వ్యవహరించే ప్రయత్నం చేస్తున్నాం. ఆనాడు నీరాకేఫ్ కట్టే సందర్భంలో గీతా పారిశ్రామిక కార్పొరేషన్ కు దాని హక్కులు అప్పగిస్తే ఈరోజు ఇబ్బందులు ఉండకపోయేది . సగం సగం చేయడం వల్ల ఈరోజు ఇబ్బందులు ఉన్నాయని అన్నారు.

టూరిజం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,టూరిజం ఎండీ నీరాకేఫ్ స్థలం టూరిజం శాఖకు సంబంధించినది టర్మ్ అండ్ కండిషన్స్ చేసుకొని నీరాకేఫ్ ను పూర్తి స్థాయిలో గీత పారిశ్రామిక కార్పొరేషన్ కు అప్పగించడానికి నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

# రెడ్డి కాంగ్రెస్ వర్సెస్ బీసీ కాంగ్రెస్

హైదరాబాద్, మార్చి 1

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు, ఆధిపత్య పోరు, వర్గ విభేదాలు, సీనియర్స్ వర్సెస్ జూనియర్స్ వార్ ఇలాంటివన్నీ సర్వసాధారణమే. ఇవి లేకపోతే తెలంగాణ కాంగ్రెస్ పాలిటిక్స్ ఊహించలేం. ప్రతిపక్షంలో ఉన్నా , అధికారం చేతికొచ్చినా తీరు మాత్రం సేమ్ టూ సేమ్. తాజాగా గ్రూపు రాజకీయాలు కాస్త ప్రక్కకు జరిగి ఇప్పుడు బిసి వర్సెస్ రెడ్డి సమాజిక వర్గం పేరుతో విమర్శల దాడి పెరిగింది. ఏదో? అలవోకగా వచ్చిన మాటలంటే కాదు , కాంగ్రెస్ లో జమానా కాలం నుండి ఉండికూ?డా వాళ్లు మాట్లుతున్న మాటలు వింటుంటే ఇందేందిరా భయై కాంగ్రెస్ లొల్లి అనకతప్పడంలేదు. ఎందుకిలా ఒక్కరి తరువాత ఒకరు అన్నట్లు బిసి నేతలు కాంగ్రెస్ లో రెడ్డి సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారనేది కోటి డాలర్ల ప్రశ్నగా మిగిలింది. నిన్నగాక మొన్న తీన్మార్ మల్లన్న బిసి బహిరంగ సభలో రెడ్డి సామాజికవర్గంపై అగ్గిమీద గుగ్గిలంలా మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి చివరి రెడ్డి సిఎం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే 2028 ఎన్నికల్లో తెలంగాణకు బిసి ముఖ్యమంత్రి కాబోతున్నాడంటూ , బిప్ సౌండ్స్ వేయాల్సిన పదజాలంతో రెడ్డిసామాజిక వర్గంపై రెచ్చిపోయారు. కులగణన పేరుతో 42లక్షల మంది బిసిలను చంపేస్తారా, లెక్కలోనే లేకుండా చేస్తారా అంటూనే 16లక్షల మంది ఓసీ జనాభా ఎలా పెరిగారంటూ ప్రశ్నించారు.కులాల మధ్య చిచ్చురేపుతున్న నోటిదూల వెనుక వ్యూహం ఇదేనారేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించిన కులగణన సర్వేనే తగులబెట్టి, అది ఓ చెత్త సర్వే అంటూ రెచ్చిపోయారు. ఇలా బిసిలను ఐక్యం కావాలంటూనే రెడ్డి సామాజిక వర్గంపై చెలరేగిపోయారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న. బిఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అదేపనిగా ప్రభుత్వతీరును ఎండగడుతూ, కాంగ్రెస్ పార్టీ మనసు దోచుకున్న మల్ల, రేవంత్ రెడ్డి సహకారంతో పార్టీలోకి ఎంట్రీ ఇవ్వడం, ఎమ్మెల్సీగా గెలవడం జరిగింది. ఒక్కమాటలో చెప్పాలంటే మల్లన్న రాజకీయ భవిష్యత్ కు మార్గం చూపింది కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రోత్సాహం. మరి ఇప్పుడు ఎందుకిలా రెడ్డి సమాజికవర్గంపై కత్తులు నూరుతున్నాడనేది అంతుచిక్కడంలేదు.ఒకవేళ రేవంత్ వ్యూహంలో మల్లన్న దూకుడు భాగమైతే అది రెడ్డి వర్గాన్నే ఎందుకు టార్గెట్ చేస్తారు. అలా చేయడం ద్వారా బిసిలు కాంగ్రెస్ కు మరింత దగ్గరవుతారని ఇలా సొంత ఇంట్లో కులం మంట పెట్టి చలికాచుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. దశాబ్దాలుగా రెడ్డి పాలన ,పెత్తనం ఇక చాలు, బిసిల ఓట్లు ఎలాగో ఎక్కువ , మనం అధికారం రావడానికి? ఏం తక్కువ అనుకుని ముందుకు దూసుకుపోతున్నారనే మాటలు వినిపిస్తున్నాయి. ఇలా సొంత పార్టీలో మల్లన్న రేపిన కులం కుంపటి ఎంతరకూ కాంగ్రెస్ కు మేలు చేస్తుందో చూడాలి. ఇదిలా ఉంటే తాజాగా మరో బిసి సీనియర్ నేత, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ సైతం, కాంగ్రెస్ పార్టీలో కొందరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు తన రాజకీయ భవిష్యత్ కు దెబ్బకొట్టారని తీవ్ర ఆరోపణలు చేసారు.ఏకంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానా రెడ్డి అంటూ పేర్లు ప్రస్తావించి మరీ రెడ్డి సామాజిక వర్గంపై సంచలన వ్యాఖ్యలు చేసారు.యాదవులకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వరా అంటూ నిలదీశారు.రాహుల్ గాంధీ గట్టిగా చెబితేనే కులగణనకు ఈ రెడ్డి నేతలు ఒప్పుకున్నారని, లేదా కులగణన కూడా జరిగేదికాదంటూ మరో అడుగు ముందుకేసి సొంత పార్టీలో రెడ్డినేతలను రచ్చకీడ్చారు. సాధారణంగా వివాదాలకు ఆమడదూరంలో ఉండే అంజన్ కుమార్ యాదవ్ , ఒక్కసారిగా రెడ్డినేతలపై కత్తులు దూయడం వెనుక కారణాలేంటి..? ఈ ఇద్దరు నేతల మాటల తూటలచాటున దాదిన రాజకీయ వ్యూహంపై సర్వత్రా చర్చనడుస్తోంది. అంజన్ కుమార్ యాదవ్ దాదాపు రాజకీయాలకు దూరమైపోయారు అనుకున్న సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అవునన్నా, కాదన్నా రేవంత్ నాయకత్వంలో తన కుమారుడు అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్యసభ ఎంపీగా ప్రాధాన్యత దక్కింది. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కూడా రేవంత్ కు అత్యతంత సన్నిహితుల్లో ఒకరు, తాను నమ్మిన కోర్ టీమ్ లో ఒకడు . మల్లన్న సైతం రేవంత్ తో సన్నిహితింగానే మెలుగుతున్నారు. బిఆర్ ఎస్ పై ప్రజావ్యతిరేకత కలగడంలో కీలకంగా వ్యవహరించారు. రేవంత్ సపోర్టుతో ఎమ్మెల్సీ అయ్యారు. ఇలా రెడ్డివర్గంపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్న ఈ ఇద్దరు కాంగ్రెస్ నేతలూ రేవంత్ కు సన్నిహితులే. మరెందుకు ఇలా ఆ సామాజివర్గాన్నే రెచ్చగొడుతున్నారనేది వెనుక పెద్ద వ్యూహమే ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి.బిసి కాంగ్రెస్,వర్సెస్ రెడ్డి కాంగ్రెస్ గా వేరుచేయడంతో మొదలై బిసిలకు ప్రాధ్యానత ఇచ్చేలా చేస్తూ, తమ కాంగ్రెస్ సాధించిన ఘనతగా తిరిగి కాంగ్రెస్ కు బిసిలను ఫిక్స్డ్ ఓట్ బ్యాంక్ గా మార్చాలనేది రేవంత్ వ్యూహం లో భా?గమంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇలా బిఆర్ ఎస్ కు బిసిలు మరలకుండా కాంగ్రెస్ తో ఉండేలా , రేవంత్ అండతోనే ఇలా బీసి నేతలు రెడ్లపై రెచ్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# మీనాక్షి, రూటే... సపరేట్

హైదరాబాద్, మార్చి 1, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్నారు. ఆమె సింప్లిసిటీ, స్ట్రిక్ట్ గా ఉండే తత్వం గాంధీభవన్ లీడర్లను ఆశ్చర్యపడేలా చేస్తుంది. గతంలో ఎన్నడూ ఇలాంటి నేతను చూడలేదే అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకూ పార్టీ ఇన్ ఛార్జులుగా వ్యవహరించిన వారు విమానాల్లో రాకపోకలు, స్టార్ హోటల్స్ లో బస. వారు హైదరాబాద్ వచ్చారంటే లక్షల్లోనే ఖర్చయ్యేది. రోజుకు కొన్ని లక్షలు పార్టీ ఖర్చు చేయాల్సి వచ్చేది. కానీ మీనాక్షి నటరాజన్ తొలిసారి హైదరాబాద్ కు వచ్చినప్పుడు ఆమె వ్యవహరించిన తీరుతో అందరినీ ఆకట్టుకున్నారు. అలాంటి వారితో మాట్లాడాలన్నా, పైరవీలు చేయాలన్నా, ఫిర్యాదు చేయాలన్నా భయమేననట్లుగా ఆమె వ్యవహరించిన తీరు అందరినీ ఉలిక్కిపడేలా చేసింది. ఉన్నత విద్య చదివి... మీనాక్షి నటరాజన్ మధ్యప్రదేశ్ లో బయోకెమిస్ట్రీలో పీజీ చేశారు. ఇండోర్ లో చదువుకుంటూనే రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ వైపు చూశారు. రాహుల్ గాంధీ సింప్లిసిటీని చూసి ఆమె కూడా అదే పార్టీని ఎంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ విద్యార్థి అనుబంధ విభాగమైన ఎన్.ఎస్.యూ.ఐ లో పనిచేశారు. తర్వాత 2008లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 2009 ఎన్నికల్లో మందసౌర్ నుంచి పోటీ చేసి మీనాక్షి నటరాజన్ విజయం సాధించారు. గతంలో 2014, 2019 ఎన్నికల్లో ఓటమి పాలయి 2024 లో విజయం సాధించి ఎంపీగా ఎన్నికయ్యారు. రాహుల్ టీం లో ఒక సభ్యురాలిగా చేరారు. రాహుల్ గాంధీకి నమ్మకమైన నేతగా పేరుపొందారు.. ఇక మీనాక్షి నటరాజన్ ఈరోజు హైదరాబాద్ కు రైలులోనే వచ్చారు. తన బ్యాగ్ ను తానే మోసుకుంటూ వచ్చారు. కార్యకర్తలు, నేతలు ఆమె సామగ్రిని తీసుకునే ప్రయత్నం చేసినా సున్నితంగా వారించారు. తనకు స్వాగతం పలకడానికి ఎవరూ రావాల్సిన అవసరం లేదని ఆమె చెప్పడంతో పాటు కాచిగూడ రైల్వే స్టేషన్ లో దిగిన మీనాక్షి నటరాజన్ కు కేవలం టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మరోఇద్దరు ముగ్గురు నేతలు మాత్రమే స్వాగతం పలికారు. ఎటువంటి హడావిడి లేకుండా ఆమె స్టార్ హోటల్ లో బస



చేయకుండా సింపుల్ గా గెస్ట్ హౌస్ లోనే ఆమె బసచేశారు. తనకు కేటాయించిన వాహనంలోనే ఆమె గాంధీభవన్ కు చేరుకుని టీపీసీసీ విస్తృత సమావేశంలో పాల్గొన్నారు.. తన రాక సందర్భంగా ఎలాంటి హంగు, ఆర్భాటాలు చేయవద్దని మీనాక్షి నటరాజన్ ముందుగానే సూచించారు. తన పేరిట ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయవద్దని ముందుగానే నేతలను హెచ్చరించారు. అలాంటివి తనకు చిరాకు అని మొహంమీదనే చెప్పిన మీనాక్షి నటరాజన్ అంతే సింపుల్ గా ఆమె గాంధీభవన్ కుచేరుకున్నారు. కాంగ్రెస్ లో ఏమాత్రం బలహీనత కనిపించినా వెంటనే క్యాష్ చేసుకోవడానికి ప్రయత్నించక మానరు. రాహుల్ గాంధీ మీనాక్షి నటరాజన్ మీద నమ్మకంతోనే ఇక్కడు పంపారు. ఇక్కడ పార్టీని సెట్ చేయడానికి, ప్రభుత్వంలో జరుగుతున్న తప్పొప్పులను ఎప్పటికప్పుడు టెన్ జన్ పథ్ కు అందించడానికే మీనాక్షి నటరాజన్ వచ్చినట్లు కనపడుతుంది.అందుకే కాంగ్రెస్ నేతలు మీనాక్షి నటరాజన్ ముందు ఏ మాత్రం తోక జాడించినా వెంటనే కట్ చేస్తారని పార్టీ వర్గాలే గుసగుసలాడుకుంటున్నాయి.

భారత శక్తి
VOICE OF INDIAN

## అంతులేని ఆన్ లైన్ మోసాలు

2024లో ఆన్‌లైన్ మోసాలు భయానకంగా పెరిగాయి. వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ వంటివాటిని స్కామర్లు దుర్వినియోగం చేస్తూ, నకిలీ ఖాతాలు, హానికరమైన లింకులు, ఏఐ ఆధారిత సాంకేతికతలతో ప్రజలను మోసం చేస్తున్నారు. ఫలితంగా భారీ ఆర్థిక నష్టాలు నమోదవుతున్నాయి. 2024 తొలి భాగంలోనే భారత్‌లో రూ. 11,000 కోట్లకు పైగా నష్టం సంభవించినట్టు అంచనా.రోజు కు 6,000 ఫిర్యాదులు 'నేషనల్ సైబర్ క్రైమ్' పోర్టల్‌లో నమోదవుతుండగా, అంతర్జాతీయంగా ఈ న ష్టం రూ. 85.49 లక్షల కోట్లకు చేరుకుంది. ఏఐ ఆధారిత మోసాల పెరుగుదలతో డీప్‌ఫేక్ టెక్నాలజీ, ఆటోమేటెడ్ ఫిషింగ్ పద్ధతులు వాళ్ల దుర్మార్గాలను మరింత ప్రమాదకరంగా మార్చాయి. సోషల్ మీడి యా వేదికలు స్కామర్లకు ప్రధాన కేంద్రాలుగా మా రాయి. పెట్టుబడి మోసాలు, ఉద్యోగ మోసాలు, డిజిటల్ లోన్ యాప్ మోసాలు వంటివి బలహీన వర్గా లను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. గూగుల్ యాడ్స్, ఫేస్బుక్ మార్కెట్ ప్లేస్ వంటి వేదికలు సైబ ర్ నేరగాళ్లకు అవకాశంగా మారాయి. దీనిని ఎదుర్కొనేందుకు భారత ప్రభుత్వం గూగుల్, మెటా వం టి టెక్ దిగ్గజాలతో కలిసి కఠిన చర్యలు చేపడుతున్న ది. 'నేషనల్ సైబర్ క్రైమ్' థ్రెట్ అనలిటికల్ యూని ట్ వారు బ్యాంకులు, పోలీసులతో కలిసి ఆర్థిక మోసాలను అరికట్టే ప్రయత్నం చేస్తున్నారు. సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్స్ రిపోర్టింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా 5.75 లక్షలమంది బాధితులకు రూ. 16 బిలియన్ల మేర నష్టపరిహారం అందినట్టు సమాచారం. సైబర్ మోసాల బారినపడకుండా ఉండేం దుకు అనుమానాస్పద లావాదేవీలను ధృవీకరించడం, నకిలీ సందేశాలను క్రాస్‌చెక్ చేయడం, సోష ల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం పంచుకోకూడదనే జా గ్రత్తలు తీసుకోవడం ప్రజలకు అవసరం. మోసానికి గురైతే వెంటనే బ్యాంకులు, పోలీసులకు ఫిర్యాదు చేయాలి. సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రభుత్వ నియంత్రణ, టెక్ సంస్థల చర్యలు, ప్రజల అప్రమత్తత కీలకం అని అందరం గుర్తించాలి. ఇటువంటి మోసాలను వాట్సాప్ నంబర్ ట్రేస్ చేయడం ద్వారా కనిపెట్టవచ్చని పేరు వెల్లడి చేయడానికి ఇష్టపడని ఒక పోలీసు అధికారి వివరించారు. ఆయన గతంలో సీఐడీ సైబర్ క్రైమ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసుగా పని చేశారు. ఇలాంటి కేసుల్లో సంబంధిత సర్వీస్ ప్రొవైడర్‌కు ఒక నోటీసు ఇచ్చి వివరాలను సేకరించవచ్చని చెప్పారు. అయితే, బాధితులు పోగొట్టుకున్న సొమ్ము రూ. 50,000 ఉంటే దానిని కనిపెట్టేందుకు పోలీసులకయ్యే ఖర్చు సుమారు రూ. 10 లక్షల వరకు ఉంటుందని చెప్పారు. తోడు, నేరాలు చోటు చేసుకుంటున్న స్థాయిలో సిబ్బంది ఉండరు. దాంతో, తక్కువ మొత్తం ఉన్న కేసుల పై దృష్టి సారించి విచారణ చేసేందుకు జాప్యం జరగడం లేదా అలసత్వం చోటు చేసుకోవడమో జరుగుతుంది" అని వివరించారు. ఈ వెబ్ సైట్లు నిర్వహిస్తున్న వారు ప్రధానంగా నేరం చోటు చేసుకున్న ఊర్లోనో, రాష్ట్రంలోనో ఉండరు. పక్క రాష్ట్రాలు, లేదా కొన్నిసార్లు విదేశాల నుంచి కూడా తమ కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉంటారు. వారిని ట్రేస్ చేసిన తర్వాత చివరకు వారు ఎవరో నియమించిన సిబ్బంది అని తేలుతుంది. అసలు నేరస్తులను కనిపెట్టి పట్టుకోవడానికి చాలా సమయం పడుతుంది'' అని చెప్పారు. సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమని సూచించారు. ఆన్‌లైన్‌లో అపరిచితులు డబ్బు అడిగినప్పుడు ట్రాన్స్‌ఫర్ చేయకుండా ఉంటే మోసానికి గురికాకుండా ఉండవచ్చని చెప్పారు. ఇటీవల హైదరాబాద్‌లో "మీ కంపెనీ నుంచి డబ్బును దొంగిలించింది నేనే, నాకు సహకరించిన వారిని విడుదల చేస్తే మీ డబ్బును వాపసు చేస్తా" అంటూ హైదరాబాద్ కు చెందిన ఒక సంస్థకు ఒక సైబర్ నేరస్తుడు మెయిల్ పంపారు. భువనేశ్వర్ కేంద్రంగా ఈ నేరం జరిగినట్లు పోలీసులు తెలిపినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఇలాంటి రక రకాల పర్సనల్, బిజినెస్, విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని, వ్యాపార అవకాశాలు కల్పిస్తామని చెబుతూ జరిగే ఫ్రాడ్‌లు వార్తల్లో కనిపిస్తూనే ఉంది. కోవిడ్ లాక్‌డౌన్ తర్వాత టెక్నాలజీ వాడకం పెరిగింది. నిత్యావసర వస్తువుల నుంచి ఇళ్ల కొనుగోలు వరకూ అన్నీ ఆన్ లైన్ ట్రాన్సాక్షన్‌లు జరుగుతున్నాయి. మొబైల్ యాప్స్ వాడకం పెరిగింది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో అందించిన డేటా ప్రకారం భారతదేశంలో 2020లో 50,035 సైబర్ నేరాలు నమోదయ్యాయి. ఇది 2019 కంటే, 12 శాతం ఎక్కువ. టెక్నాలజీ వాడకంతో పాటు మోసాల సంఖ్య కూడా పెరిగిందని ఆంధ్ర యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ వి. వల్లీ కుమారి చెప్పారు. సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మెసేజీలు లేదా లింక్ పంపించి ఆ లింక్ క్లిక్ చేయమని అడుగుతారు. లింక్ పై క్లిక్ చేసిన తర్వాత రిజిస్టర్ చేయమని అడుగుతుంది. కొన్నిసార్లు లింక్ క్లిక్ చేసిన తర్వాత ఓటీపీ ఎంటర్ చేయమని అడిగి దాని ద్వారా అకౌంట్‌లో డబ్బులను దొంగిలిస్తారని చెప్పారు. మొబైల్ ఎస్ఎంఎస్‌ల ద్వారా అపరిచితుల నుంచి వచ్చే లింక్‌లను క్లిక్ చేయకూడదని ప్రొఫెసర్ వల్లీ కుమారి సూచించారు. సాధారణంగా ప్రముఖుల అకౌంట్లను టార్గెట్ చేసి ఇలాంటి పనులకు పాల్పడుతూ ఉంటారని ఆమె చెప్పారు. ఒకామెకు ఒక సంస్థలో ప్రాజెక్ట్ లీడ్‌గా ఉద్యోగం వచ్చిందని చెబుతూ, అందు కోసం నౌకరీ.కామ్ వెబ్ సైటు ద్వారా రిజిస్టర్ చేసుకుని వివరాలను పొందుపరచాలని కోరారు. అయితే, ఈ వెబ్‌సైటులో లాగ్ ఇన్ అయినప్పుడు హెచ్టిటీపిఎస్ తో ఉ ండటంతో ఆ వెబ్ సైట్ నమ్మశక్యమైందేనని ఆమె అనుకున్నారు.

# గుంటూరు, కృష్ణా... ఇప్పుడు చిత్తూరు

తిరుపతి, మార్చి 1,ఆంధ్రప్రదేశ్ లో వరస అరెస్ట్ లు వైసీపీ నేతలను భయపెడుతున్నాయి. ఇప్పటికే అనేక మంది అరెస్టయ్యారు. కొందరు జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారు. మరికొందరు ఇంకా జైలులోనే రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ఇప్పటికే మాచర్లమాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ లు జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారు. తర్వాత కొన్ని రోజుల క్రితం గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. తాజాగా సినీ నటుడు పోసాని కృష్ణమురళికి రైల్వే కోడూరు కోర్టు పధ్నాలుగు రోజులు రిమాండ్ విధించింది. దీంతో పోసాని తర్వాత ఎవరు అరెస్ట్ అవుతారన్న దానిపై వైసీపీలో జోరుగా చర్చ జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన నాటి నుంచి టీడీపీ, జనసేన క్యాడర్ నుంచి ఒకటే డిమాండ్ వినపడుతుంది. తమ అధినేతలను,వారి కుటుంబాలను కించపర్చే విధంగా మాట్లాడిన వారిని ఇంకా ఎందుకు లోపలెయ్యలేదంటూ తెలుగు తమ్ముళ్లు ఆవేశంగా ప్రశ్నిస్తున్నారు. అయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని చంద్రబాబు చెబుతూ వస్తున్నారు. కానీ తొమ్మిది నెలలవుతున్నా తమ అధినేతలను, కుటుంబ సభ్యులను కించపర్చిన వారిని అరెస్ట్ చేయకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అరెస్ట్ చేయాలంటూ నిలదీస్తున్నారు. నిజంగా ఇది అధికారంలో ఉన్న నేతలపై కొంత ఒత్తిడి పెరిగిందనే చెప్పాలి. కానీ ఇప్పుడు పోసాని తర్వాత ఎవరు అరెస్ట్ అవుతారన్న దానిపై పెద్దయెత్తున ఊహాగానాలు చెలరేగుతున్నాయి. మాజీ మంత్రి కొడాలి నాని ఇందులో ఫస్ట్ ప్లేస్ లో ఉన్నారని చెబుతున్నప్పటికీ, ఈసారి మాత్రం చిత్తూరు జిల్లాకు చెందిన ఒక నేతను అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. అనంతపురం జిల్లాకు చెందిన హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మార్చి 5వ తేదీన విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే గోరంట్ల మాధవ్ కంటే ముందుగా రెడ్డి సామాజికవర్గం నేత ఒకరిని అరెస్ట్ చేసే అవకాశముందని టీడీపీ క్యాడర్ పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. ఇప్పటికే సదరు నేతపై అనేక కేసులు నమోదయి ఉండటంతో పాటు అనేక అక్రమాలు గత ప్రభుత్వ హయాంలో జరిగాయన్న నిర్ధారణకు రావడంతో త్వరలోనే అరెస్ట్ కు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. అదే జరిగితే వైసీపీలో ఒక కుదుపు కుదిపినట్లే అవుతుంది. ఎందుకంటే బడా నేతను అరెస్ట్ చేయడంతో టీడీపీ నేతలతో సుదీర్ఘకాలం వైరం ఉన్న ఆ నేత పనిపట్టాలని చిత్తూరు జిల్లా టీడీపీ నేతలు కూడా పట్టుబడుతున్నారు. దీంతో త్వరలోనే ఆ నేతను అరెస్ట్ చేసే అవకాశముంది. ప్రస్తుతం కృష్ణా, గుంటూరు జిల్లాలకే పరిమితమయిన అరెస్ట్ ల పర్వం చిత్తూరు జిల్లాకు పాకే అవకాశముందని తేలడంతో ఫ్యాన్ పార్టీలో కొంత అలజడి రేగిందనే చెప్పాలి. మొత్తం మీద వరస అరెస్ట్ లతో వైసీపీ నేతలు భయపడిపోతున్నారు.

# నిధుల లేకుండానే నిర్మాణం

విజయవాడ, మార్చి 1, అసంబద్ధ రాష్ట్ర విభజన కారణంగా రాజధానిని కోల్పోయిన ఆంధ్రప్రదేశ్ తమకంటూ అమరావతిని ప్రజా రాజధానిగా ఏర్పాటు చేసుకుందన్నారు పయ్యావుల కేశవ్. దీనికి ఆనాడు ఆమోదం తెలిపి.. అధికారంలోకి రాగానే మాట మార్చారని వైసీపీపై విమర్శలు చేశారు. మాట మార్చడమే కాకుండా.. అమరావతి విధ్వంసానికి కూడా నడుం బిగించారని ధ్వజమెత్తారు. నాటి ప్రభుత్వ అరాచక విధానాలపై అమరావతి రైతులు పోరుబాట పట్టి తమను తాము కాపాడుకుంటూ రాజధానిని కూడా కాపాడుకున్నారని కితాబు ఇచ్చారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా. రాజధాని పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని పయ్యావుల ప్రకటించారు. రాజధాని అనేది ఓ ప్రాంతం కోసం కాదు... రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేసే గ్రోత్ ఇంజిన్‌గా అమరావతిని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. మహారాష్ట్ర అభివృద్ధికి ముంబై ఎంత కీలకమో, తెలంగాణ వృద్ధికి హైదరాబాద్ ఎంత ముఖ్యమో, మనరాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడానికి అమరావతి నిర్మాణం అంతే అవసరమన్నారు పయ్యావుల. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ప్రపంచ స్థాయి మౌలిక నదుపాయాలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా అమరావతిని ముంబై, హైదరాబాద్‌తో సరితూగే ఆర్థిక శక్తిగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ చేసిన కామెంట్స్ గుర్తు చేశారు. రాజధాని నిర్మాణం కోసం అంత డబ్బులు ఇవ్వలేం... కాబట్టే మూడు రాజధానుల ఏర్పాటు అన్నారన్ని తెలిపారు. రాజధాని వనుల నిర్మాణం కోసం బడ్జెట్ నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించడం లేదని వివరించారు. కానీ రాజధాని వనులు ప్రారంభం కాబోతున్నాయని వెల్లడించారు. ముఖ్యమంత్రి చెప్పిన విధంగా అమరావతి సెల్ఫ్ సస్టైనబుల్ ప్రాజెక్టు అని మరోసారి పునరుద్ఘాటించారు. తనకు తానే ఆర్థిక వనరులు సంపాదించుకునే ప్రాజెక్టు అమరావతి అని పేర్కొన్నారు. అది నిజమని ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంక్, హడ్కో వంటి ఆర్థిక సంస్థల సహకారంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమరావతికి నిధులు సమకూర్చే ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. దీనితో రాష్ట్ర బడ్జెట్ సహాయం లేకుండానే స్వీయ పెట్టుబడి వనరులు కలిగిన రాజధాని నగర ప్రాజెక్టుగా 'అమరావతి' మారిందన్నారు.

# తల్లికి వందనం పథకంలో వడపోత

నెల్లూరు, మార్చి 1, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బడ్జెట్ లో అయితే నిధులు కేటాయించారు. అయితే ఈ పథకాలకు సంబంధించి నిధులు సరిపోతాయా? లేవా? అన్నదానిపై చర్చ జరుగుతుంది. ఈ ఏడాది రెండు సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తామని ప్రకటించడంతో బడ్జెట్ లో ఎంత మేరకు నిధులు కేటాయిస్తారన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే రెండు పథకాలకు అరకొరగా నిధులు కేటాయించారని, ఇది దేనికి సంకేతమని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలను ఈ ఏడాది అమలు చేస్తామని ప్రకటించింది. అన్నదాత సుఖీభవ పథకానికి 6,300 కోట్ల రూపాయలను కేటాయించింది. ఈ పథకం అమలు చేయాలంటే దాదాపు పదివేల కోట్ల రూపాయలు అవసరం కాగా, 6,300 కోట్ల రూపాయలను కేటాయించడం చర్చనీయాంశమైంది. ఇక ఈ పథకాన్ని ఎప్పటి నుంచి అమలు చేస్తామని బడ్జెట్ ప్రసంగంలో పయ్యావుల కేశవ్ చెప్పలేదు. ఈ ఏడాది మాత్రం అమలు చేస్తామని చెప్పారు. అంటే వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి అమలు చేస్తారని భావించాలి. కేంద్ర ప్రభుత్వం జూన్ లేదా జులై నెలలో విడుదల చేసే పీఎం కిసాన్ పథకం నిధులతో పాటు అన్నదాత సుఖీ భవ పథకాన్ని కూడా అమలు చేసే అవకాశాలున్నాయి. రైతులు ఇందుకోసం మరో మూడు నెలలు వెయిట్ చేయాల్సి ఉంటుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇక తల్లికి వందనం కార్యక్రమం ఈ ఏడాది ప్రభుత్వం అమలు చేయనుంది. మే నెల నుంచి అమలు చేస్తామని స్పష్టంగా బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. అయితే ఈ పథకం కింద 9,407 కోట్ల రూపాయల నిధులను మాత్రమే కేటాయించిందంటున్నారు. దాదాపు పదమూడు నుంచి పధ్నాలుగు వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని చెబుతున్నారు. చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంత తక్కువ స్థాయిలో నిధులు కేటాయించడం పై పలు అనుమానాలు కలుగుతున్నాయని విపక్ష నేతలు అంటున్నారు.. ఈ రెండు పథకాలను ప్రస్తుతం బడ్జెట్ లో కేటాయించిన నిధులతో అమలు చేయాలంటే ప్రభుత్వం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందంటున్నారు. ప్రధానంగా లబ్దిదారుల ఎంపికలోనే జల్లెడ పట్టే అవకాశముంది. స్పష్టమైన అర్హతలతో పాటు దారిద్ర్య రేఖకు దిగువన ఉండటమే కాకుండా విద్యార్థుల హాజరు కూడా తల్లికి వందనం పథకంలో తీసుకునే అవకాశముంది. అలాగే అన్నదాత సుఖీభవ పథకం కింద కూడా పీఎం కిసాన్ పథకం పొందే రైతులకు మాత్రమే చెల్లించే అవకాశలున్నాయి. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే జమ చేస్తామని చెబుతుంది కాబట్టి ఆ రకమైన నిర్ణయం తీసుకునే అవకాశముందని చెబుతున్నారు. ఇక కౌలు రైతులకు కూడా ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇస్తామని ప్రకటించడం శుభపరిణామంగానే చూడాలి.

మే నెల నుంచి




వేే నెల నుంచి... వచ్చే ఏడాది పాఠశాలలు ప్రారంభం కాగానే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి తల్లికి వందనం పథకాన్ని ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అమ్మవొడి పథకం కింద తల్లి ఖాతాలోనే నిధులను జమ చేసేవారు. అయితే చంద్రబాబు నాయుడు తన ఎన్నికల ప్రచారంలో భాగంగా తల్లికి వందనం పేరిట ప్రతి విద్యార్థికి పదిహేను వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారు. ఇంట్లో ఎంత మంది విద్యార్థులున్నా వారికి ఈ పథకం వస్తుందని కూడా చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో పదే పదే చెప్పారు. గత ప్రభుత్వం మాత్రం అమ్మఒడి ఇంటికి ఒక్కరికే ఈ పథకాన్ని అందించింది.. దీంతో పాఠశాలలు జూన్ నెల నుంచి ప్రారంభం కానున్నాయి. మే నెల నుంచి తల్లికి వందనం కింద నిధులు జమ చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం ప్రతి వాళ్ల రేషన్ కార్డు లేదా ఆధార్ కార్డు ఉండాల్సి ఉంటుంది. చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పడంతో ఇప్పటికే దీనిపై అధికారులు కసరత్తులు ప్రారంభించారు. హాజరు శాతం కూడా 75 శాతం పైన ఉంటేనే గత ప్రభుత్వం అమ్మఒడి పథకం నిధులు విడుదల చేసేది. దానిని ఈ ప్రభుత్వం అలాగే కొనసాగించే వీలుంది. దీంతో పాటు దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న వారికే ఈ పథకం వర్తింప చేయనున్నారు. తెలుపు రంగు రేషన్ కార్డు తప్పనిసరి. కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి ఉన్నా ఈ పథకం వర్తించదని అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. అయితే త్వరలోనే దీనికి సంబంధించి విధివిధానాలను ప్రభుత్వం ప్రకటించనుంది

కేంద్ర నిధులతో కలిపి...

న్నదాత సుఖీభవ పథకం కింద రైతుల కు పెట్టుబడి సాయం కింద ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. మ్యానిఫేస్టోలో కూడా ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. మూడు విడతలుగా ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. అంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆరువేల రూపాయల నిధులకు మరో పధ్నాలుగు వేల రూపాయలు జత చేసి రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఆరు వేల రూపాయలను మూడు విడతలుగా విడతకు రెండు వేల రూపాయల చొప్పున అందచేస్తుంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ పథకం కింద విడతకు నాలుగు వేల రూపాయలు జత చేసి ఇవ్వనుంది. అంటే కేంద్ర ప్రభుత్వం నిధులతో కలిపి ఒక విడతకు ఆరువేల, చివరి విడతకు ఎనిమిది వేల రూపాయల చొప్పున అందనున్నాయి. అయితే వచ్చే సీజన్ నుంచి అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం ఈసారి విడుదల చేసే నిధులతో రాష్ట్ర ప్రభుత్వం నాలుగు వేల రూపాయలు జత చేసి రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. దీంతో మరో సూపర్ సిక్స్ హామీని అమలు పర్చేందుకు సిద్ధమయిందని స్పష్టమయింది

## పురాతన సనాతన ధర్మమే లోకానికి రక్ష

హైదరాబాద్

హిందూ ధర్మ రక్షణ మనందరి కర్తవ్యం. పురాతన సనాతన ధర్మమే లోకానికి రక్ష' అని ద్వారక శారద పీఠాధీపతి శ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య స్వామి సదానంద్ సరస్వత్ జీ అన్నారు. స్వామిజీ హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 49లోని 'విజయక్రాంతి', 'మెట్రో ఇండియా' దినపత్రికల చైర్మన్, ఎండీ చిలప్పగారి లక్ష్మీరాజం, విజయ దంపతుల నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా చిలప్పగారి లక్ష్మీరాజం, విజయ దంపతులు, డైరెక్టర్ సౌమ్య, కుటుంబ సభ్యులు స్వామిజీకీ పాదుకా పూజ నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేక పూజలు చేశారు. ప్రయాగ్రాజ్ కుంభమేళా గంగానది కోట్లాది మందిని ఒక చోట చేర్చిందన్నారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ.. సనాతన ధర్మం శాశ్వతమైందని, వేదాలే అందుకు నిదర్శనమని కొనియాడారు. వేదాలు చదివి హిందూ ధర్మాన్ని తెలుసుకోవచ్చన్నారు. సనాతన ధర్మ వైదిక ధర్మమని, అనుసరణీయమన్నారు. మన సంస్కృతిలో అనాదిగా గురు సంప్రదాయం ఉందన్నారు. నేటికాలంలో కొందరు దుష్టులు హిందూ మతాన్ని నాశనం చేసేందుకు చూస్తున్నారన్నారు. వారి నుంచి సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలన్నారు. హిందూ ధర్మాన్ని రక్షించేందుకే ఆదిశంకరాచార్యులు అవతరించారని గుర్తుచేశారు.

## నిరాశే మిగిలింది మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాఖపట్నం

..ఏపీ బడ్జెట్ ద్వారా ప్రజ లకు నిరాశే మిగిలిందని మాజీ మంత్రి గుడి వాడ అమర్నాథ్ అన్నా రు. వైఎస్ జగన్ ను విమర్శించడాని కే బడ్జెట్ ప్రసంగం అంత జరిగింద ని,నిత్యం జగన్నమాస్మ రణతోనే కూటమి పాలన జరుగుతుందని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని కూటమి పాల న కోల్పోయిందని,జగన్ కంటే ఎక్కువ పథకాలు ఇస్తారని ప్రజలు భావించార ని,చంద్రబాబు అంటే మోసమని మరో సారి రుజువైందని అన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవకు నిధుల్లో కోత పెట్టారని,ఆడ పిల్లకు వందనం, ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి కి అసలు నిధులే కేటాయించ లేదని అన్నారు. వైఎస్ జగన్ మేని ఫెస్టో ను భగవద్గీతగా భావించా రని,90 శాతానికి పైగా హామీలు అమలు చేశారని,జగన్ మోహన్ రెడ్డి విలువ ఇప్పుడు అందరికీ తెలుస్తుందని,కొవిడ్ సమయంలో ను సంక్షేమ పథకాలను అమలు చేశారని,కూటమి ఎన్నికల హామీలు అమలు చేసే వరకు పోరాటం చేస్తామని చెప్పారు.

## ధ్యాన బుద్ధుడిని సందర్శించిన ఒడిషా యువత

అమరావతి,

ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం నందు భారత ప్రభుత్వము,కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వశాఖ,నెహ్రూ యువ కేంద్ర,గుంటూరు ఆధ్వర్యంలో మంగళవారం నుంచి 5 రోజులుగా జరుగుచున్న అంతరాష్ట్ర యూత్ ఎక్సేంజ్ కార్యక్రమంలో అమరావతిననందు ధ్యాన బుద్ధుడిని ఒడిషా యువత శుక్రవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఒడిషాలోని 5 జిల్లాలైన మయుర్భంజ్, గంజాం, పుల్బని, నబరంగపూర్,కంధమాల్ నుంచి మొత్తం 26 మంది యువతి యువకులు పాల్గొన్నారు. ఈసందర్శనతో పాటు,ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం,వ్యవసాయ పరిశోధన క్షేత్రం అమరావతి, ఉండవల్లి గుహలను కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నెహ్రూ యువకేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాల మధ్య ఐక్యత, సమగ్రతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్నదని అలాగే చారిత్రక, పర్యాటక పరంగా చరిత్ర గాంచిన అమరావతిని సందర్శించే అవకాశం ఒడిషా యువతకు ఈకార్యక్రమం ద్వారా జరగటం ఆనందదాయకం అని అన్నారు. ఈసందర్శనకు సహకారం అందించిన అమరావతి వ్యవసాయ పరిశోధన క్షేత్రం సీనియర్ సైంటిస్ట్ డా. రవీంద్రారెడ్డి వారి సిబ్బందికి,ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ రెహ్మాన్,టూరిజం డిపార్ట్మెంట్ చెందిన నాయుడమ్మ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య సమితి వ్యవస్థాపకులు దాసరి విజయ్ బెన్నిబాబు,కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు, భావన రాంబాబు నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

# ముస్లింల పవిత్ర మాసం రంజాన్.....

### నేటి నుండి ఉపవాస దీక్షలు ప్రారంభం....

### దాన ధర్మాల మాసం రంజాన్...

కమాన్ పూర్ మార్చి 1.

ముస్లింలకు ఎంతో పవిత్రమైన మాసం రంజాన్ మాసం శనివారం నెలవంక కనిపించడంతో రంజాన్ మాసం ప్రారంభమవుతుంది. ఈనెల 2 వ తేదీ నుండి ఉపవాస దీక్షలు ప్రారంభమవుతాయి. నెలరోజులపాటు ఈ ఉపవాస దీక్షలు కొనసాగిన అనంతరం శవ్వాల్ మాసపు నెలవంక కనిపించడంతో రంజాన్ మాసం ముగిసిన మరునాడు ఈద్గాకు వెళ్లి ప్రత్యేక ( నమాజ్) ప్రార్థన చేస్తారు. ఈ రంజాన్ నెల

ముస్లింలకు ఎంతో ప్రత్యేకమైంది. రమదాన్ లేదా రంజాన్ అనేది పండుగ పేరు కాదు. ఇస్లామిక్ క్యాలెండర్లోని 9వ నెలను రంజాన్ మాసం అని అంటారు. ఈ నెలలోనే ముస్లింల



పవిత్రగ్రంథమైన ఖురాన్ స్వర్గం నుంచి భూమికి వచ్చిందని వారు బలంగా నమ్ముతారు. మానవత్వానికి అద్దంపట్టే ధర్మ సూత్రాలు ఇస్లాంలో ఉన్నాయి. నమాజ్ దగ్గర నుంచి రోజా అవలంభించే పద్ధతుల వరకు ఎన్నో మంచి విషయాలను ఇస్లాం నుంచి ఆదర్శంగా తీసుకోవచ్చు. ఈ నేపథ్యంలో రంజాన్ మాసం విశిష్టత, ఉపవాస దీక్ష లాంటి అంశాల గురించి ఇప్పుడు చూద్దాం.

5 ప్రాథమిక విధులు..

రంజాన్ మాసంలో ప్రపంచంలోని ప్రతి ముస్లిం ఐదు ప్రాతమిక విధులను తప్పనిసరిగా నిర్వర్తించాలి. ఇమాన్, నమాజ్, జకాత్, రోజా, హజ్ అనే విధులను విధిగా నిర్వహించాలి.

ఇమాన్.. భగవంతుడైన అల్లాహ్ పై పూర్తిగా విశ్వాసం ఉంచాలి.

నమాజ్.. ఎనిమిదేళ్లు దాటిన వారు విధిగా 5 సార్లు నమాజ్ చేయాలి.

రోజా.. ఉపవాసం దీక్ష చేయడం. ఉపవాసాన్ని అరబ్బీలో 'సౌమ్' అని, ఉర్దూ భాషలో 'రోజా' అని పిలుస్తారు. ఇస్లాంలో 'రోజా' అంటే ఉషోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఆహారపానీయాలు సేవించకుండా మనోవాంఛలకు దూరంగా ఉండడం.

జకాత్ / సద్కా- తమ స్థోమతను బట్టి నిర్దేశించిన స్థాయిలో దానధర్మాలు చేయడం. కనీసం వార్షిక సంపాదనలో 2/5వ వంతు సాయం చేయాలి.

హజ్.. ప్రతి ముస్లిం తమ జీవితంలో ఒక్కసారైనా మక్కాలోని దైవగృహం కాబాను దర్శించాలి.

ఈ ఐదింటిలో మొదటి మూడింటి తప్పనిసరిగా ఆచరించాలి. మిగిలిన రెండింటిని ఆర్థిక స్థోమతను బట్టి పాటించాలి.

2 హజ్ యాత్ర..

నిర్దేశిత నియమాలను పాటిస్తూ కాబాను దర్శించి పునీతులు కావడమే హజ్ యాత్ర ఆంతర్యం. అయితే, ఆర్థిక స్థోమత, కుటుంబ బాధ్యతల నుంచి విముక్తులైవారా తమ జీవితకాలంలో ఒకసారైనా హజ్‌యాత్ర చేయగలగాలి. హజ్ యాత్ర తప్ప మిగతా నాలుగు అంశాలు ప్రతి ముస్లిం తప్పక పాటించాల్సిందే. వీటిలో రోజా రంజాన్ మాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో పాటించే దీక్ష. ముస్లిం సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరుస్తుంది. రంజాన్ మాసం గురించి దివ్య ఖురాన్ 2-185 అధ్యాయంలో ఇలా తెలిపింది.

ఉపవాస దీక్ష ఎందుకు చేస్తారు..'పవిత్ర దివ్య ఖురాన్ గ్రంథం అవతరించిన మాసం రంజాన్. మానవులందరికీ ఇది మార్గదర్శకం. రుజు మార్గం చూపి, సత్యాసత్యాలను వేరుచేసే స్పష్టమైన ఉపదేశాలు అందులో ఉన్నాయి కాబట్టి ఈ మాసం అంతా విధిగా ఉపవాస దీక్ష పాటించాలి'. దివ్య ఖురాన్‌ను అందజేసినందుకు, మహమ్మద్‌ను ప్రవక్తగా నియమించినందుకు అల్లాహ్‌కు కృతజ్ఞతను తెలియజేయడానికి ముస్లింలు ఉపవాస దీక్ష పాటిస్తారు. రంజాన్ మాసంలో జకాత్ - సద్కాలు ఎక్కువగా జరుగుతాయి. సహనానికి ప్రతీక రంజాన్ మాసం. దీనికి ప్రతిఫలం స్వర్గం. పరస్పరం సానుభూతి కనబరిచి, ఆగ్రహావేశాలకు లోనుకాకుండా శాంతంగా, దయతో ఉండాల్సిన కాలం.

ఉపవాస దీక్ష ముఖ్య ఉద్దేశం..పవాసదీక్ష అంటే కేవలం ఘన,ద్రవ పదార్థాలకు దూరంగా ఉంటమే కాదు....మన జ్ఞానేంద్రియాలను నియంత్రణలో ఉంచడం. దీక్షలో ఉన్నప్పుడు నోటితో అబద్ధాలాడరాదు..చెవుల ద్వారా చెడు వినరాదు...కళ్లతో అశ్లీలం వంటివి చూడరాదు..మనం చేసే ప్రతి చర్య సన్మార్గంలో ఉండే విధంగా చూడటం..నెల రోజుల పాటు ఇలాంటి కఠోర నియమం పాటించటం వలన.. ఏడాదిలో మిగిలిన 11 నెలలు పవిత్రమైన జీవనాన్ని కొనసాగించేందుకు ప్రేరణ కలుగుతుంది. తద్వారా ఆధ్యాత్మిక జీవనం కొనసాగించేందుకు మార్గం సుగమం అవుతుంది. నెలలో సూర్యోదయం నుంచి సూర్యుడు అస్తమించే వరకు ఘన, ద్రవ పదార్థాలు తీసుకోకుండా ఉంటారు. దీని వలన స్వయంగా ఆకలి బాధ మనకు తెలుస్తుంది. ఆకలితో అలమటించే పేదవాడి బాధను మనం స్వయంగా అనుభవించడం వలన పేదవాడికి సాయం చేయాలన్న సేవా దృక్పథం మనకు అలవడుతుంది.రంజాన్.. మానవులకు మార్గదర్శకం.. సత్యాన్ని తెలిపే ఉపదేశం రంజాన్.

# కోనసీమ మోనాలిసా

కాకినాడ, మార్చి 1, మహా కుంభమేళా మొత్తానికి సోషల్ మీడియా వేదికగా సెంట్రాఫ్ అట్రాక్షన్ ఏమైనా ఉందంటే అది పూసలమ్ముకునే మోనాలిసానే... మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ అమ్మాయి ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో పూసలు అమ్ముకుంటుండగా ఆమె కళ్లకు, ఆమె అందానికి ఫిదా అయిన ఓ వ్యక్తి ఆమె వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు... ఇక ఆ వీడియో ఎవ్వరూ ఊహించలేనంతగా వైరల్ అయ్యి దేశవ్యాప్తంగా ట్రెండ్ అయ్యింది. అంతే కాదు భాషతో సంబంధం లేకుండా మోనాలిసా వీడియోలు సోషల్ మీడియా వేదికలపై చక్కర్లు కొట్టాయి. దీంతో మెయిన్ స్ట్రీమ్ మీడియా నుంచి యూట్యూబ్ ఛానెళ్లు సైతం మోనాలిసా ఇంటర్వ్యూ కోసం ఎగబడ్డారు. వీరే కాదు సాధారణ జనం కూడా ఆమెతో ఫోటోలు దిగేందుకు ఆమెను పోలీసులు దాచాల్సిన పరిస్థితి ఏర్పడిరది.ఆమె చివరకు ట్రైన్ ఎక్కి తమ సొంతూరుకు వెళ్లాల్సి వచ్చింది.. ఆ తరువాత ఆమెను బాలివుడ్ దర్శక నిర్మాత కలిసి చివరకు సినిమాలోకూడా తీసుకున్నారు.. అయితే అలాగే అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఓ తీర్థమహోత్సవంలో పూసలు అమ్ముకుంటున్న ఓ బాలికను వీడియో తీసి కోనసీమ మోనాలిసా అంటూ పోస్ట్ చేశాడో యువకుడు.. అయితే ఇప్పుడు ఆయువకుడు కేసుల్లో ఇరుక్కోవాల్సిన పరిస్థితి తలెత్తింది.కోనసీమ ప్రాంతంలో కాట్రేనికోన మండలం చెయ్యేరులో సత్తెమ్మతల్లి తీర్థమహోత్సవం మూడు రోజుల పాటు ఘనంగా జరిగింది. ఈ తీర్థమహోత్సవంలో ముమ్మిడివరానికి చెందిన ఓ బాలిక తల్లితండ్రులకు బాసటగా ఉండేందుకు పూసల దండలు, ఇతర అలంకరణ వస్తువులు అమ్ముతుండగా ముమ్మిడివరంకు చెందిన దుర్గాప్రసాద్ అనే యువకుడు కోనసీమ మోనాలిసా అనే క్యాప్షన్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో పోస్ట్ చేశాడు. అది బాగా వైరల్ అయ్యింది.. దీంతో కేవలం ఇన్‌స్టాలోనే కాకుండా సోషల్‌మీడియా ఇతర వేదికల్లోనూ ఈ వీడియో గిర్రున తిరగడంతో ఈ అమ్మాయిని గుర్తుపట్టిన వారు ఆమెను ఆటపట్టించడం మొదలు పెట్టారు. ఈ బాలిక ఓ ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదోతరగతి చదువుతుండడంతో తోటి విద్యార్థులు కూడా ఆటపట్టించడం మొదలుపెట్టారు.. దీంతో ఆ అమ్మాయి వాళ్ల అమ్మకు చెప్పడంతో కుటుంబీకుల సలహాతో ముమ్మిడివరం పోలీసులకు ఫిర్యాదు చేసింది.. పోలీసుల దర్యాప్తులో ముమ్మిడివరానికి చెందిన దుర్గాప్రసాద్ అనే యువకుడు ఈ వీడియో తీసి ఇన్‌స్టాలో పోస్ట్ చేసినట్లు గుర్తించారు పోలీసులు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పాపం.. పోసాని

## నోరు ఎత్తని సినీ ప్రముఖులు

విజయవాడ, హైదరాబాద్, మార్చి 1,



దక్షిణాదిన రాజకీయాలు సినిమాలు ఒకటిగా కలిసిపోయి చాలా దశాబ్దాలే దాటింది. సినిమాల నుండి వచ్చిన ఎంజీఆర్ ఎన్టీఆర్ జయలలిత పవన్ కళ్యాణ్ వంటి వారు ఉన్నత పదవులు అధిరోహించారు. ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రులైన వాళ్ళు అయితే చాలామందే ఉన్నారు. జనాల్లో సినిమా వాళ్లకు ఉండే క్రేజ్ వాళ్ళ ఫ్యాన్ ఫాలోయింగ్ రాజకీయాల్లో తమకు ఉపయోగపడుతుందని పార్టీలు సినీ రంగంతో వీలైనంత దగ్గరగా ఉండే ప్రయత్నం చేస్తాయి. కాంగ్రెస్ బిజెపి లాంటి జాతీయ పార్టీల నుండి ప్రాంతీయ పార్టీల వరకు ఎవరు దీనికి అతీతులు కాదు. అయితే ఈ విషయంలో వైసిపి పూర్తిగా వెనకబడిందనే చెప్పాలి. వైసిపి మద్దతుదారుడుగా ఉన్న పోసాని కృష్ణ మురళి అరెస్టు అయితే కనీసం ఒక్కరంటే ఒక్కరు కూడా టాలీవుడ్ నుంచి స్పందించలేదు. నిన్న మొన్నటి వరకు అధికారం లో పార్టీకి ఇలాంటి దుస్థితి ఏర్పడడం వెనక స్వయంకృతాపరాధాలే ఉన్న ఎక్కువ ఉన్నాయనే చర్చ నడుస్తుంది. ముఖ్యంగా టాలీవుడ్ కోణంలో వైసిపి ఒంటరి అయిపోయిందన్న వాదన బలపడుతోంది స్వయంగా సినిమా నుండి వచ్చిన ఎన్టీఆర్ పెట్టిన పార్టీ కావడం టాలీవుడ్ తో ఆద్యంతం మంచి రిలేషన్ మెయింటైన్ చేయడం టిడిపికి స్వతహాగా కలిసివచ్చే బలాలు. సామాజిక వర్గం పరంగా టిడిపి అప్రోచ్ పరంగా టాలీవుడ్ లో టిడిపి కి సానుభూతిపరులు చాలామంది ఉన్నారు. ఎంత ఎలా అంటే 2019 ఎన్నికల తర్వాత పూర్తిగా కుదేలైపోయింది టిడిపి అనే ప్రచారం జరుగుతున్న సమయంలోనూ కొంతమంది టాలీవుడ్ పెద్దలు స్టార్లు టిడిపి వెంటే ఉన్నారు. అశ్వని దత్ మురళీమోహన్ లాంటి బడా ప్రొడ్యూసర్లు స్వయంగా టిడిపి పార్టీ సభ్యులు. రాఘవేంద్రరావు, బోయపాటి లాంటి వాళ్ళు అయితే టిడిపి కోసం పని చేసిన చరిత్ర కలిగిన వాళ్లు, జగన్ ప్రభుత్వం చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు చాలామంది ఆయనకు మద్దతుగా మాట్లాడిన వాళ్లే ఉన్నారు. ఎన్టీఆర్ తనయుడు టాలీవుడ్ టాప్ స్టార్ లలో ఒకరైన నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం టిడిపి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు టాలీవుడ్ లో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న మెగా ఫ్యామిలీ నుండి పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. చిరంజీవి మొదలుకొని మొత్తం మెగా ఫ్యామిలీ లో హీరోలు అందరూ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కు నైతిక మద్దతు ఇస్తున్నారు. పవన్ పిలిస్తే జనసేన వైపు రావడానికి టాలీవుడ్ లో కొంతమంది రెడీగా ఉన్నట్టు ఇంటర్వ్యూలో చెబుతూ ఉంటారు. టాలీవుడ్ నిర్మాత పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు ప్రస్తుతం జనసేనలో చాలా యాక్టివ్ గా ఉన్నారు. అల్లు అర్జున్ తో ఫ్యామిలీకి విభేదాలు ఉన్నాయంటూ ప్రచారం జరుగుతున్న బహిరంగంగా రెండు కుటుంబాల హీరోలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్న సంఘటనలు ఎప్పుడు ఎదురు కాలేదు. రాజీవ్ గాంధీ రిక్వెస్ట్ రాజకీయాల్లోకి వచ్చిన సూపర్ స్టార్ కృష్ణ అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్కు బలమైన సపోర్టుగా నిలిచారు. ఇప్పటికీ పాతకాలం ఆర్టిస్టుల్లో కాంగ్రెస్ సానుభూతిపరులు ఉన్నారు. వైయస్సార్ బతికున్నప్పుడు జయసుధ ప్రజారాజ్యం విలీనమైన తర్వాత చిరంజీవి కాంగ్రెస్ లోనే కొంతకాలం కొనసాగారు. బిజెపిలోనూ సినిమా స్టార్లు బాగానే ఉన్నారు. అయితే ఈ సంఖ్య నార్తులో ఎక్కువ. తెలుగు రాజకీయాల్లోనూ గతంలో కోట శ్రీనివాసరావు లాంటివాళ్లు బిజెపి తరఫున ఎమ్మెల్యేలు కూడా అయ్యారు. ప్రస్తుత ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధ్రేశ్వరి సైతం సినీ కుటుంబం నుంచి వచ్చినవారే. డైరెక్ట్ గా బీజేపీలో చేరకపోయినా సైద్ధాంతిక పరంగా ఆ పార్టీకి మద్దతు ఇచ్చే సినీ ప్రముఖులు సినీ రంగంలో బాగానే ఉన్నారు.మొదటినుంచి వైసిపి సినీ ప్రముఖులనాకట్టుకోవడంలో విఫలం అవుతూనే వచ్చింది. రాజశేఖర్ జీవిత లాంటి వాళ్ళు మొదట్లో వైసీపీలో చేరినా చాలా తొందరగానే బయటికి వచ్చేసారు. అక్కడి వ్యవహారాలు తమకు సూట్ కావని బహిరంగంగానే ప్రకటన ఇచ్చారు. 2019 ఎన్నికల్లో మద్దతు ఇచ్చిన మంచు మోహన్ బాబు కూడా కొద్ది కాలానికి దూరం అయిపోయారు. ఇక సినిమా ఇండస్ట్రీ పై జగన్ ప్రభుత్వం అధికారం చెలాయించాలని చూసిందనే విమర్శలు టాలీవుడ్ నుంచి వినబడతాయి. చిరంజీవి, ప్రభాస్, మహేష్ బాబు లాంటి టాప్ స్టార్లను తన ఇంటి ముందు నడిపించి అవమానించారని ఒక వర్గం ఆరోపిస్తూ ఉంటుంది. సినీ నటుడు పృథ్వీ కి ఎస్వీబీసీ చైర్మన్ పదవి ఇచ్చినా ఆయన ఆరోపణలు ఎదుర్కొని బయటకు వచ్చేసారు. తనపై వైసీపీలో కుట్ర జరిగిందనేది ఆయన వెర్షన్. ప్రస్తుతం జనసేనలో ఆయన కొనసాగుతున్నారు. ఎన్నికల ముందు వైసీపీలో చేరిన ఆలీ 2024 ఫలితాలు తర్వాత జగన్ కి బై బై చెప్పేశారు. పార్టీలో చేరకపోయినా మద్దతు దారుడు గా కొనసాగిన పోసాని కూడా ప్రత్యక్ష రాజకీయాల నుండి తప్పుకుంటున్నట్టు ఎన్నికల తర్వాత ప్రకటించారు. అప్పట్లో పవన్ కళ్యాణ్ చంద్రబాబు లోకేష్ లపై తీవ్రమైన పదజాలంతో ఆయన చేసిన ఆరోపణలు ఇప్పుడు ఆయన అరెస్టు అయ్యేలా చేశాయి. కానీ విచిత్రంగా టాలీవుడ్ నుంచి ఆయనకు మద్దతుగా ఒక్కరంటే ఒక్కరు కూడా బయటకు వచ్చి మాట్లాడింది లేదు. పోసాని మాట ఎలా ఉన్నా అసలు వైసీపీ పార్టీనే టాలీవుడ్ నుంచి మద్దతు కోల్పోయిందనేది విశ్లేషకులు చెబుతున్న మాట. జగన్ ఫోటో తోటే ఎన్నికల్లో గెలుస్తాం తప్ప వేరే ఎట్రాక్షన్ స్టార్ పవర్ అవసరం లేదంటూ గతంలో వైసీపీ కీలక నేతలు చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీని టాలీవుడ్కు దూరం చేశాయని సినీ రంగ ప్రముఖులు చెబుతూ ఉంటారు. ప్రస్తుతం యాంకర్ శ్యామల లాంటి ఒకరిద్దరు మాత్రం వైసీపీతో ఉన్నా ముందు వరుసలో ఉండే స్టార్లెవరూ వైసిపి లో లేరు. నందమూరి, మెగా ఫ్యామిలీ లకు సొంత పార్టీలు ఉన్నాయనుకున్నా ప్రభాస్ మహేష్ బాబు లాంటి టాప్ స్టార్లైతే రాజకీయాల వాసనే దగ్గరకు రానివ్వరు. స్టార్ల విషయం పక్కన పెట్టి ఇతర ప్రముఖులు వైసిపి వైపు రావడానికి అక్కడి ఉన్న పరిస్థితులు అడ్డుపడుతున్నాయి అన్నది అంతర్గత సమాచారం. సినిమా వాళ్ళతో కలిసి ముందుకు వెళ్లడానికి అనువుగా ఉండాల్సిన సమన్వయం వైసీపీలో లేదనేది ఎక్కువగా వినబడుతున్న మాట. మరి వైసీపీ పెద్దలు ఈ విషయాన్ని పట్టించుకుంటారు లేదో చూడాలి.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి.

జయశంకర్ భూపాలపల్లి,

ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు, ఎల్ ఆర్ ఎస్ పెండింగ్ దరఖాస్తుల పూర్తి చేయు అంశాలపై శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రెవెన్యూ, ఇంటర్,



పంచాయతి రాజ్, మున్సిపల్, విద్యుత్, మున్సిపల్, ఆర్టీసీ, వైద్య, శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

ఈ నెల 5వ తేదీ నుండి 22వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణకు 8 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 34 కళాశాలల నుండి మొదటి, రెండవ మరియు వృత్తి విద్యా కోర్స్ అభ్యర్థులు మొత్తం 3720 మంది పరీక్షకు హాజరు అవుతున్నట్లు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల నుండి విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1.30 వరకు విద్యుత్ సమస్య రాకుండా నిరంతరాయ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. మెటీరియల్. పకడ్బందీగా పోలీస్ స్టేషన్లలో భద్రపరచాలని సూచించారు.

సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని ఆదేశించారు. సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసి వేయించాలని తెలిపారు. బాలురు, బాలికలను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించే ముందు తనిఖీ చేయాలని, సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ వాచీలు, ఇతర పరికరాలు పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. అత్యవసర వైద్య సేవల కేంద్రాలను ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఎల్ ఆర్ ఎస్ దరకాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దరఖాస్తు దారుల సమాచారం ఆధారంగా లేఖలు, ఫోన్ చేయాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు ఎల్ ఆర్ ఎస్ దరకాస్తుల విచారణ పూర్తి చేయాలని అన్నారు. ఇరిగేషన్, పంచాయతి రాజ్, మున్సిపల్, రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణరావు, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, డీఈఓ రాజేందర్ విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్టీసీ డిఎం ఇందు, వైద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు


## ఉచిత అన్నదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని

హైదరాబాద్‌పేదల ఆకలి తీర్చడం ఎంతో గొప్ప కార్యక్రమమని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం సనత్ నగర్ లోని మోడల్ కాలనీలో మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 90 రోజుల పాటు నిర్వహించే ఉచిత అన్నదాన శిబిరాన్ని ప్రారంభించి పేదలకు భోజనం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాల నుండి దాతల సహకారంతో పేదలకు ఎంతో నాణ్యమైన భోజనం అందిస్తూ ఆకలిని తీరుస్తుండటం పట్ల వారిని అభినందించారు. వేసవి ముగిసే వరకు ప్రతిరోజు సుమారు 300 మందికి భోజనం, 600 మంది వరకు మజ్జిగను అందించడం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు. ఆకలితో అలమటిస్తున్న అనేకమంది ఆకలిని తీరుస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మీ బాల్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, మేనేజింగ్ ట్రస్టీ బుచ్చిబాబు, ట్రస్ట్ సభ్యులు రవీంద్ర బాబు, శశికాంత్, మాచారావు, నాయకులు సురేష్ గౌడ్, ఖలీల్, శేఖర్, రాజేష్ ముదిరాజ్, జమీర్, సమీ ఉల్లా, సీనియర్ సిటిజన్ సభ్యులు పార్థసారథి, మాణిక్ రావు, అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 25 లక్షల ఇన్సూరెన్స్...

గుంటూరు, మార్చి 1, (న్యూస్ పల్స్)

రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యమే ప్రధానంగా ఏపీ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రస్తుత బడ్జెట్ 2025లో ప్రజా సంక్షేమానికే పెద్ద పీట వేసింది. రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి కొండంత అండగా నిలుస్తోంది. ఏపీ ప్రజల కోసం సరికొత్త ఇన్సూరెన్స్ స్కీమ్ తీసుకొస్తోంది. నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు ఈ ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు వార్షిక బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు. రాష్ట్రంలో ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల బీమా సౌకర్యాన్ని తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. అంతేకాదు.. ఈ ఆరోగ్య బీమా పథకం ఈ ఏడాది నుంచి అమలులోకి రానుందని వెల్లడించారు. ఇందుకోసం ఆరోగ్యశాఖకు రూ.19,264 కోట్లను బడ్జెట్లో కేటాయించారు.మధ్యతరగతి, పేద ప్రజలకు ఎలాంటి ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం అందేలా హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలు చేయనున్నట్టు బడ్జెట్ ప్రసంగంలో ఆయన పేర్కొన్నారు. రూ. 25 లక్షలతో ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమాను అందించనున్నట్టు తెలిపారు.ఎన్టీఆర్ వైద్య సేవను కొనసాగిస్తూనే.. ఆరోగ్య




బీమా పథకం అమలు చేయనున్నట్టు మంత్రి పయ్యావుల స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం అమల్లో ఉండగా.. అంతకన్నా మెరుగైనా వైద్య సేవలను అందించనుందా? అనేది తెలియాల్సి ఉంది. ఈ కొత్త ఇన్సూరెన్స్ స్కీమ్ అమలుకు సంబంధించి నియమ నిబంధనలపై ఎలాంటి ప్రకటన చేయలేదు. దాంతో ఎవరెవరు ఇందుకు అర్హులు అనేది స్పష్టత లేదు.ప్రస్తుత రోజుల్లో ఆస్పత్రుల ఖర్చులు భారంగా మారిన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ఇన్సూరెన్స్ సామాన్య, మధ్యతరగతి వారిలో వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించనుంది. మెరుగైన ఇన్సూరెన్స్ కవరేజ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని నిలుస్తుందని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. త్వరలోనే దీనికి సంబంధించి కొత్త నిబంధనలు విడుదల చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు

# మళ్లీ మట్టిపాత్రలలో వంటకాలు...

హైదరాబాద్, మార్చి 1, ( మట్టి పాత్రలు అంటే మన పూర్వీకుల కాలంలో వాడేవాళ్లు. ఇంకా చెప్పాలంటే రెండు తరాల కిందటి వరకు వాటిని బాగానే వినియోగించారు. మంచినీళ్లు తాగే కుండల నుండి వంట పాత్రల వరకూ అన్ని మట్టితో చేసినవే ఉండేవి. వాటిని వాడితేనే ఆరోగ్యం. అందుకే పెద్దలు మట్టి పాత్రలలో చేసే వంటలను ఇష్టంగా తినేవారు. తరువాత రోజుల్లో పరిస్దితులు మారిపోయాయి. కాలక్రమంలో మట్టి పాత్రలు కనుమరుగైయ్యాయి. ఎంతలా అంటే అప్పట్లో ఉండేవి ఇవి అనేలా పరిస్దితులు వచ్చాయి.కానీ నేటి రోజుల్లో సీన్ రివర్స్ అయ్యింది.మనం మట్టి నుండే వచ్చాం.. ఆ మట్టి నుండే మనుగడ నేర్చుకున్నాం.. దాన్ని మరిచినా భేషుగ్గా బ్రతకగలం అనుకున్నాం. కానీ కాలం గిర్రున తిరిగి మళ్లీ మట్టిని మన వంటింటికి చేర్చింది. విద్యుత్ కుక్కర్లు, నాన్‌స్టిక్ ప్యాన్‌లు, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ..ఇలా ఆర్టిఫిషియల్ రోజులకి గుడ్‌బై చెబుతూ... మట్టి పాత్రల్లో వంట చేసుకొని ఆహా ఏమి రుచి అనే రోజులొచ్చాసాయి. మన తాతల కాలమంతా మట్టి చుట్టే తిరిగింది. పంటల నుంచి వంటల దాకా...అంతా అప్పట్లో మట్టిని నమ్ముకునే జీవనం సాగించారు. అయితే కాలక్రమంలో మనిషి కొత్త 'పాత్ర'ల్లోకి మళ్లాడు. దాదాపుగా మట్టి పాత్రల్లో వంట అనేది మరిచిపోయాడు.కానీ ఇప్పుడు పరిస్థితుల్లో ఊహించని మార్పులొచ్చాయి. కోవిడ్ తరువాత ఆరోగ్యంపై పెరిగిన అవగాహన, సోషల్ మీడియా ప్రభావం పుణ్యమా అని మళ్లీ మట్టికి జీవం వచ్చింది. సహజమైన జీవన విధానం ద్వారా కలిగే లాభాలు అర్థం చేసుకున్న కొందరు మళ్లీ పాత రోజుల్ని గుర్తు చేస్తున్నారు. మట్టి పాత్రలనగానే కుండలు తప్ప మరేం గుర్తుకు రావు. కానీ మారుతున్న ఆలోచనా ధోరణులకు అనుగుణంగా మట్టితో చేసిన అన్ని రకాల వంట పాత్రలు ఇప్పుడు హైదరాబాద్ వంటి హైటెక్ నగరాలలో సైతం దొరుకుతున్నాయి. మట్టితో తయారు చేసిన కుక్కర్లు, కడాయిలు, ప్యాన్‌లు, జగ్గులు, గ్లాసులు, కప్‌లు.. ఇలా ఒకటేమిటి వంటింటి సామాన్లన్నీ ఇప్పుడు ఈజీగా దొరుకుతున్నాయి. ఆన్‌లైన్‌లోనూ ఈ పాత్రల అమ్మకాలు జోరుగా సాగుతుండం కూడా మరో హైలెట్ గా చెప్పవచ్చు.సిటీలో సహజ పద్ధతులంటే ఖర్చుతో కూడిన వ్యవహారమనే ఆలోచన ముందుగా కలుగుతుంది. కానీ మట్టి పాత్రల విషయంలో అలా కాదు. అదుబాటు ధరలలోనే మట్టి పాత్రలు దొరికేస్తున్నాయి. ఈ పాత్రలతో కాలుష్యం ఉత్పన్నం కాదు. మెటల్‌తో పోలిస్తే వీటిలో ఆహారం మెల్లిగా, సమంగా ఉ డుకుతుంది. మట్టికి సహజంగా హీలింగ్ ఎనర్జీ ఉంటుంది. మన మూడ్‌ని దానంతట అదే మార్చే గుణం మట్టికి ఉందని మరోవైపు పరిశోధనల్లో తేలింది. మనం డిప్రెస్‌డ్‌గా ఉన్నప్పుడు మట్టికి దగ్గరగా చేసే ఏ పనైనా మూడ్‌ని ఇట్టే మార్చేయటం గమనించొచ్చు. అంతెందుకు ఇప్పుడు ప్రకృతి వైద్య విధానాల్లోనూ మట్టి వినియోగం ప్రాధాన్యత తెలిసిందే. మట్టి పాత్రల్లో వంటే కాదు.. అందులో ఆహారం తినడం, కాఫీ తాగడం కూడా రుచిగా, కొత్తగా ఉంటుంది అంటున్నారు ఈ పాత్రలు అలవాటైన వాళ్లు.ఇప్పుడు మార్కెట్లో నల్ల, టెర్రకోట మట్టి పాత్రలు లభిస్తున్నాయి. వీటిలో క్షార గుణం ఉండటం వల్ల ఆహారానికి కొత్త, ఇంపైన రుచి వస్తుంది. బొమ్మిడాయిల కూర రాత్రి మట్టి పాత్రలో వండి మరుసటి రోజూ తింటే ఆ రుచి అద్భుతంగా ఉంటుందని నాన్ ప్రియులు చెబుతున్నారు. మట్టి పాత్రల్లో పులుసు, పప్పు, మాంసాహారం ఇలా ఏది వండినా రుచి, వాసన రెట్టింపవుతుంది. పైగా నూనె ఎక్కువ వేయాల్సిన అవసరం లేదు. వీటి వాడకంలో కొంత జాగ్రత్త అవసరం. అలాగే ఈ పాత్రలను శుభ్రం చేయడానికి డిటర్జెంట్‌లు వాడకూడదు. నిమ్మకాయ, చింతపండు, వేడి నీళ్లు, కొబ్బరి పీచులతో క్లీన్ చేయాలి. పాత్రలు వేడిగా ఉన్నప్పుడు శుభ్రం చేసినా, ఆదరాబాదరాగా వాడిన పగిలి పోయే ప్రమాదం ఉంది. ఇలా జాగ్రత్తగా వాడితే మట్టిన మంచిన ఆరోగ్యం లేదు.అందుకే నెమ్మదిగా మట్టి పాత్రలకు అలవాటు పడుతున్నారు ప్రజలు. అవగాహనా పెరగడంతో రోజురోజుకూ వీటి వాడకం పెరుగుతోంది.

## దాడులు చేసిన వారి చిట్టాను పింకు బుక్‌లో రాసుకుంటాం: కవిత హెచ్చరిక

హైదరాబాద్

సమయం వచ్చినప్పుడు వారి సంగతి తేలుస్తామన్న కవిత.సింగోటం ఆలయానికి కేసీఆర్ రూ.17 కోట్లు మంజూరు చేశారన్న కవిత.ఆ నిధులను జూపల్లి కృష్ణారావు రద్దు చేశారని ఆరోపణ,

తమ పార్టీ నాయకులు కార్యకర్తలపై దాడులు చేసిన వారి చిట్టా పింకు బుక్‌లో రాసు కుంటామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. తమకు సమయం వచ్చినప్పుడు వారి సంగతిని తేలుస్తామని ఆమె హెచ్చరించారు. కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డితో కలిసి ఆమె మీడియాతో మాట్లాడుతూ, సింగోటం లింగాకార లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం కోసం గతంలో కేసీఆర్ రూ.17 కోట్లు మంజూరు చేస్తే, ఆ నిధులను జూపల్లి కృష్ణారావు రద్దు చేయడం దారుణమని పేర్కొన్నారు.

ఒక ప్రభుత్వంలో ఇచ్చినటువంటి పథకాలు తర్వాత ప్రభుత్వం కొనసాగించాలని అన్నారు. అప్పుడే ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ప్రజల మీద కక్ష కట్టినట్లుగా దేవుడిపై కూడా కక్ష కట్టి రూ.17 కోట్లను రద్దు చేయించడం విడ్డూరమని అన్నారు. ఈ రద్దు చేసిన నిధులను తక్షణమే ఆలయ అభివృద్ధి కోసం ఉ పయోగించాలని డిమాండ్ చేశారు.

కొల్లాపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సామాజిక మాధ్యమంలో పోస్టులు పెడుతున్న బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని ఆమె అన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్త శ్రీధర్ రెడ్డిని హత్య చేశారని ఆరోపించారు. జూపల్లి కృష్ణారావు టూరిజం మంత్రిగా కాకుండా కొల్లాపూర్ నియోజకవర్గానికి అప్పుడప్పుడు వస్తూ టూరిస్ట్ మంత్రి గా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

# వచ్చే ఫస్ట్ నుంచి పురుష పొదుపు సంఘాలు

ఏలూరు, మార్చి 1, మహిళా సంక్షేమం కోసం తెలంగాణ, ఏపీతో పాటు కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రారంభించింది. వారికి స్వయం ఉపాధి కల్పించడంతో పాటు.. ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశ్యంతో పొదుపు సంఘాలకు రుణాలను మంజూరు చేస్తోంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మహిళలకు డ్వాక్రా గ్రూపులు ఉన్నట్లుగానే ఏపీలో పురుష కార్మికులకు కూడా పొదుపు సంఘాలు ఏర్పాటు కానున్నాయి. వీరికి కూడా రుణాలను మంజూరు



చేయనున్నారు.1982లో ప్రారంభించిన డ్వాక్రా పథకం గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంత మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతో తోడ్పాటును అందిస్తోంది. ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే కాకుండా.. స్వయం ఉపాధి అవకాశాలను ఈ పథకం కల్పిస్తుంది. ఈ పథకంలో మహిళలకు చాలా తక్కువ వడ్డీతో రుణాలను మంజూరు చేస్తారు.దీని మాదిరిగానే పట్టణాల్లో అసంఘటిత రంగంలో పనిచేసే పురుషుల కోసం స్వయం శక్తి బృందాలు ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం రుణాలను అందించనుంది. దీనిలో భాగంగానే పురుషుల కోసం ప్రత్యేకంగా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమైంది.దేశవ్యాప్తంగా ఈ పథకం ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కానుంది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, విశాఖపట్నంలో ఇప్పటికే పైలెట్ ప్రాజెక్ట్ కింద 2,841 గ్రూపులను ఏర్పాటు చేసినట్లు మెప్మా అధికారులు పేర్కొన్నారు. ఔజఒఓ (నేషనల్ అర్బన్ లైవ్‌లీవుడ్ మిషన్) 2.0 కొత్త గైడ్‌లైన్స్ ప్రకారం.. మహిళలు ఎలాగైతే స్వయం సహాయక గ్రూపులుగా ఏర్పడి రుణాలు పొందుతున్నారో.. అలానే పురుషులకు కూడా రుణాలను అందించేందుకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ఈ పథకం రూపొందించినట్లు మెప్మా అధికారులు తెలిపారు.డ్వాక్రా సంఘంలోని మహిళలు గ్రూపుగా ఏర్పడిన విధంగా.. పురుషులు కూడా కనీసం 5 మందితో గ్రూప్ ఏర్పాటు చేసుకోవచ్చు. గరిష్టంగా ఎంత మందైనా ఈ గ్రూపులో చేరవచ్చు. ఇలా ఒక గ్రూపుగా ఏర్పడిన వారికి మాత్రమే బ్యాంకులు రుణాలను మంజూరు చేస్తాయి. దీనిని వాయిదాల రూపంలో బ్యాంకులకు తిరిగి చెల్లించవచ్చు. ప్రతి ఒక్కరూ కనీసం రూ.100 పొదుపు చేయాల్సి ఉంటుంది.ఉదాహరణకు ఐదుగురు సభ్యులున్న గ్రూపులో రూ.500 పొదుపుతో మూడు నెలల పాటు క్రమం తప్పకుండా పొదుపు చేస్తే, రివాల్వింగ్ ఫండ్ కింద రూ. 25 వేలు మంజూరు చేస్తారు. వీటిని ఆరు నెలల పాటు క్రమంతో తప్పకుండా పొదుపు చేస్తే, ఫస్ట్ లింకేజీ కింద బ్యాంకులు ఆరు రెట్లు రుణం అందిస్తాయి. రుణాలు అందుకున్న పురుషులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వడ్డీని మాఫీ చేస్తాయి.వీటికి భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులతో పాటు.. రిక్షా కూలీలు, తోపుడు బండ్లు నడిపే వారు, గిగ్ వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు, కేర్ వర్కర్స్ అర్హులుగా ఉంటారు.

# ప్రజాభిమానాన్ని చూరగొన్న మహానేత స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు

### -పదవికి వన్నెతెచ్చిన గొప్ప నాయకుడు

### -శ్రీపాద జయంతిని అధికారికంగా చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రజాభిమానాన్ని చూరగొన్న మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు. ఈయన మార్చి 2, 1935న అప్పటి కరీంనగర్ జిల్లా ధన్వాడ గ్రామంలో (ప్రస్తుతం భూపాలపల్లి జిల్లా) జన్మించారు. న్యాయవిద్య అభ్యసించిన శ్రీపాదరావు ప్రారంభంలో పంచాయతి కార్యాలయంలో క్రిందిస్థాయి ఉద్యోగిగా జీవనం ఆరంభించి, రాజకీయాలలో ప్రవేశించి సర్పంచిగా, సమితి అధ్యక్షుడిగా, భూ తనఖా బ్యాంకు చైర్మెన్‌గా, మూడుసార్లు మంథని శాసనసభ్యుడిగా, శాసనసభ స్పీకరుగా అంచెలంచెలుగా ఎదిగారు.1935 సంవత్సరమలో మార్చి 2 న కాటారం మండల ధన్వాడ గ్రామానికి చెందినా మౌళి పటేల్ రాధాకిష్టయ్య, కమలా బాయి దంపతులకు జన్మించాడు. అమ్మమ్మ వారు నివాసముండే నాగపూర్ లో పుట్టిన అయన ప్రాధమికవిద్య ధన్వాడ గ్రామంలో చేసి, ఎస్ ఎస్ సి వరకు మంథనిలోని బావ సువర్ణ చంటయ్య ఇంట్లో ఉండి పూర్తిచేశాడు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్ లో చేసిన తరువాత ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతి ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం కొన్ని రోజులు చేశారు. ఆ తరువాత నాగపూర్ లో న్యాయవాదిగా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఎల్. ఎల్. బి. పూర్తి చేసి ప్రాక్టీసు పెట్టారు. తండ్రి మరణాంతరం స్వంత ఊరికి వచ్చిన శ్రీపాద వ్యవసాయమే వృత్తిగా చేసుకొని, గ్రామంలోనే ఉన్నాడు. కొన్ని రోజుల తరువాత స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామం నుండి సర్పంచ్ గా పోటీ చేయాలని ప్రజలు ఒత్తిడిచేశారు. నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద రాజకీయాల్లోకి అడుగిడాలని స్నేహితులు, హితులు ప్రోత్సాహించారు. ఆ దిశగా అడుగులు వేస్తూ పోటి చేసి మొదటిసారి సర్పంచ్ గా ఎన్నుకోబడ్డారు. వరుసగా మరో మారు ఆయనకే ప్రజలు మద్దతు పలకడంతో రెండవ సారి ఎన్నికయ్యారు. మహాదేవపూర్ సమితి అధ్యక్షునిగా ఎన్నికైన తరువాత ఎల్ ఎం బి ఛైర్మన్ పదవికి మంథని నుండి గెలిచాడు. ఆయన రాజకీయ ఎదుగుదలకు ఎల్ ఎం బి బ్యాంకు ఛైర్మన్ ఎన్నిక ఎంతో సహకరించింది. దీంతో పూర్తిగా నియోజకవర్గానికే ఆయన సుపరిచితమైనాడు. పదవివస్తే ముఖంచాటు చేసుకునే నాయకులకు భిన్నంగా అయన ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్ట, నష్టాలలో పాలు పంచుకొని ప్రజానాయకునిగా ఎదిగాడు.1984 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఏమ్మేల్లెగా పోటి చేసే అవకాశం లభించింది. అప్పుడే పురుడు పోసుకున్న తెలుగు దేశం పార్టీ ప్రభావం, ఎన్టిఆర్ ప్రభంజనం ముందు శ్రీపాదరావు విజయం సాదించగలుగుతాడా అనే అంశం పై స్వపార్టీ, విపక్షాలలో చర్చ జరిగింది. తెలుగుదేశం, సంజయ్ విచార మంచ్ మధ్య ఎన్నికల ఒప్పందం కారణంగా మంథని శాసనసభ నియోజకవర్గం నుండి పోటిగా విచార మంచ్ నుండి చంద్రుపట్ల రాజి రెడ్డి దిగారు. వీరిద్దరి మధ్య గట్టి పోటి నెలకొనగా చివరకు శ్రీపాదరావు విజయం సాధించారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసన సభ్యులుగాఎన్నికైన ఆయనకు శాసనసభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్ధతుతో పదవి నదిష్టించారు. ఆ పదివికి వన్నె తెచ్చారని ఎంతోమంది ప్రముఖులు, రాజకీయా విశ్లేసకులతో ప్రశంశలు పొందారు. ఒకవైపు స్పీకర్ పదవి బాధ్యతతో నిర్వహిస్తునే మరోవైపు తన స్వంత నియోజకవర్గ ప్రజలను మాత్రం మరిచిపోకుండా, మరింత దగ్గరయ్యారు. విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, అభివృదిపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారు. 1994 ఎన్నికల ముందు నక్సల్స్, పోలీసుల మధ్య జరిగిన ప్రత్యేక్ష పోరు తీవ్రంగా ప్రభావం చూపింది. తీవ్రఉద్రిక్త పరిస్థితుల్లో ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో శ్రీపాదరావు పరాజయం పాలయ్యాడు. అయిన ఓటమి పాలయిన ప్రజలకు మాత్రం దూరం కాలేదు. వారి మధ్య లోనే ఉంటూ వారికి తన శక్తి మేరకు సేవ చేస్తూనే ఉంటూ వచ్చాడు. పాలకపక్షం, ప్రాతినిధ్యం వహిస్తున్న అప్పటి శాసన సభ్యులు రామ్ రెడ్డి పై కనీసం పల్లెత్తు మాట, విమర్శ కూడా చేయకుండా హుందాగా వ్యవహరించి, తన ప్రజాభిమాన్ని మరింత చూరగొన్నారు.ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులను పట్టించుకునే పరిస్థితుల్లోనే ఆయనను మృత్యువు నక్సల్స్ రూపంలో కబళించింది. 1999 ఏప్రిల్ 13 న మహాదేవపూర్ మండలం అన్నారంకు తన అనుచర వర్గంతో వెళ్లివస్తున్న క్రమంలో మార్గ మధ్యంలోని అడవుల్లో ఆయన వాహనాన్ని నక్సల్స్ ఆపివేసి, ఆయనతో మాట్లాడాలని చెప్పి లోపలి తీసుకెళ్ళి కరుకు తుపాకి తూటాలతో విగత జీవున్ని చేశారు. ఈ సంఘటన రాష్ట్రాన్ని కుదిపివేసింది. ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకుణ్ణి నిష్కారణంగా హతమార్చిన నక్సల్స్ పై విమర్శలు గుప్పు మన్నాయి. రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి నెలకొంది. ప్రజల కోసం తుపాకులు పట్టినట్లు చెప్పుకొనే నక్సల్స్ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం ప్రతి ఒక్కరు ప్రత్యేక్షంగా విమర్శించారు. అప్పటి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సైతం హుటాహుటిన మర్చురీలో ఉన్న మృత దేహాన్ని చూసేందుకు తరలివచ్చారు. నక్సల్స్ కు వెతిరేఖంగా నినాదాలు చీస్తూ, కన్నీటి పర్యంతమై అయన అంత్య క్రియల్లో పాల్గొన్నారు. అయన మరణించిన ఇప్పటికి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు. అజాత శత్రువుగా పేరొందిన శ్రీపాదరావును బుచ్చి పంతులు అని పిలిచేవారు. ఆయన మరణానంతరం వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రస్తుతం ఆయన ఐటి, పరిశ్రమల శాఖల మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో కీలక భూమిక పోషిస్తున్నారు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం శ్రీపాదరావు జయంతిని అధికారికంగా చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేయడంతో అరుదైన గుర్తింపునిచ్చినట్టయింది.

# జిల్లాల వారీగా నివేదికలు నామినేటెడ్ కసరత్తు...

అదిలాబాద్, మార్చి 1

నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ కాంగ్రెస్ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. మార్చి 10వ తేదీలోపు నియామకాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో ఈ ప్రకటన చేశారు. దీంతో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ మళ్లీ పట్టాలెక్కనుంది.టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి?. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని స్పష్టం చేశారు. ఇది నిరంతర ప్రక్రియ.. ఒకరోజుతో ముగిసేది కాదన్నారు. ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలని దిశానిర్దేశం చేశారుపార్టీ జెండా మోసినవారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుంది. పార్టీ కోసం కష్టపడినవారికే నామినేటెడ్ పదవులు ఇచ్చాం. సుదీర్ఘకాలంగా పని చేసినవారికి కొంతమందికి అవకాశాలు రాలేదు. వారినికాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీపై ఉంది. రాబోయే రోజుల్లో వారికి తప్పకుండా ప్రాధాన్యత కల్పిస్తాం. వివిధ జిల్లాల్లో ఖాళీగా ఉన్న కార్పొరేషన్లు, మార్కెట్ కమిటీలు, నామినేటెడ్ పోస్టుల భర్తీ చేయాల్సి ఉంది. మార్చి 10 లోగా అన్ని జిల్లాల్లో నియామకాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ మంత్రులకు ఆదేశాలు ఇస్తున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు.పదవులు వచ్చిన వారూ పార్టీ కోసం కష్టపడాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పనితీరు సరిగా లేని వారికి రిన్యూవల్ ఉ ండదని క్లారిటీ ఇచ్చారు. "ప్రభుత్వం చేసే మంచిని మైక్ లో చెప్పండి? చెడును చెవిలో చెప్పాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా.మన సక్సెస్ స్టోరీని మనమే చెప్పుకోవాలి. మన ప్రభుత్వం కులగణన చేసి దేశానికే ఆదర్శంగా నిలిచింది. పెద్ద పెద్ద విమర్శకులు కూడా మన ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు.. మన సక్సెస్ స్టోరీని ప్రజల్లోకి తీసుకెళ్లాలి'' అని రేవంత్ రెడ్డి నేతలకు దిశానిర్దేశం చేశారు.రూ.4200 కోట్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కోసం ప్రభుత్వం ఖర్చు చేసింది. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ అందిస్తున్నాం. రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. రైతు భరోసాను రూ.12 వేలకు పెంచడంతోపాటు భూమిలేని పేదల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తున్నాం.ఇది మన చిత్తశుద్ధికి నిదర్శనం ప్రభుత్వం చేసిన పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు మనమంతా కసితో పనిచేయాలని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. "మోదీని గద్దె దించే వరకు మనం కష్టపడాలి. రాహుల్ గాంధీ పట్టుదలతోనే కులగణన, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేయగలిగాం. రాష్ట్రంలో అధికారంలో ఉంటేనే ఇన్ని చేయగలిగితే? దేశంలో కాంగ్రెస్ ని అధికారంలోకి తీసుకొస్తే ఇంకెన్ని చేయొచ్చు. దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ గ్రామగ్రామాన తిరుగుతున్నారు. అలాంటి రాహుల్ గాంధీని ప్రధానిని చేసేవరకు విశ్రమించొద్దు రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ఎజెండాగా పనిచేయాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## మంచు కొండలు విరిగిపడిన ఘటనలో కొనసాగుతున్న సహాయక చర్యలు

ఉత్తరాఖండ్ఉత్తరాఖండ్ ఛమోలీ జిల్లాలో మంచు కొండలు విరిగిపడిన ఘటనలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఛమోలీ – బద్రీనాథ్ నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం పనులు చేస్తున్న కార్మికులపై ఒక్కసారిగా మంచు కొండ రాళ్లు విరిగిపడ్డాయి. గల్లంతైన 57 మందిలో 49 మందిని సురక్షితంగా రెస్క్యూ సిబ్బంది కాపాడారు. ముగ్గురు పరిస్థితి కొంత విషమంగా ఉండటంతో ఎయిర్ లిఫ్ట్ సహాయంతో ఆసుపత్రికి తరలించారుర. గల్లంతైన మరో 8 మంది కార్మికుల కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఘటన జరిగిన 24 గంటల్లోనే 49 మందిని రెస్క్యూ టీమ్ రక్షించింది.

# స్వాతంత్ర్య సమరయోధురాలు "నైటింగేల్ ఆఫ్ ఇండియా" సరోజినీ నాయుడు

స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహిళల కీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేసిన వారిలో సరోజినీనాయుడు ప్రముఖు రాలు. కవిత్వంతో మాధుర్యన్ని కురిపించి ' నైటింగేల్ ఆఫ్ ఇండియా' గా ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచారు. భారత జాతీయ కాంగ్రెస్ తొలి మహిళా అధ్యక్షురాలిగా, స్వతంత్ర భారతదేశపు మొదటి మహిళా గవర్నరుగా పనిచేసిన ఆమె రాజకీయాల్లో మహిళలకు అత్యున్నతస్థానం సాధ్యమే అని నిరూపించారు.ఫిబ్రవరి 13, 1897న హైదరాబాద్ లోని బెంగాలీ బ్రాహ్మణ కుంటుంబంలో ఆమె జన్మించారు. తల్లిదండ్రులు అఘోరనాథ చటోపాధ్యాయ, వరద సుందరీ దేవి. శాస్త్రవేత్త,తత్వవేత్త అయిన అఘోరనాథ చటోపాధ్యాయ హైదరాబాద్‌లో నిజాం కాలేజీ ని స్థాపించి, ప్రిన్సిపాల్‌గా చాలా కాలం పనిచేశారు. తల్లి వరద సుందరీ దేవి కవియిత్రి. అమ్మనాన్నల అక్షరజ్ఞానాన్ని, సాహిత్యా భిరుచిని పుణికిపుచ్చుకున్న సరోజిని నాయుడు చిన్నతనం లోనే ఉర్దూ, తెలుగు, ఆంగ్లం, పర్షియన్, బెంగాలీ భాషలు అనర్గళంగా మాట్లాడేది. పిబిషెల్లీ కవిత్వాన్ని ఆమె చాలా ఇష్టపడేవారు.మహిళల విద్యపై అనేక ఆంక్షలు ఉన్న ఆ రోజుల్లోనే తల్లిదండ్రుల ప్రోత్సహంతో సరోజిని ఉన్నతవిద్యను అభ్యసించింది. 1891లో జరిగిన మెట్రిక పరీక్షలో రాష్ట్రం లోనే ప్రథమస్థానం లో ఉత్తీర్ణత పొందిన ఆమె అందరి ప్రశంసలు అందుకున్నారు. ఆమె తెలివితేటలకు ఆశ్చర్య పడిన నిజాం నవాబు ఆమెను విదేశాలకు పంపించాడు. 1898 వరకు ఇటలీ,స్విట్జర్లాండ్ లో ఉండి అపారమైన విజ్ఞానాన్ని సంపాదించిన ఆమె ఎందరో ప్రపంచప్రఖ్యాతి గాంచిన రచయితల కవిత్వాలు, గ్రంధాలు చదివారు. ఎన్నో కవితలను రాసి విదేశీయుల ప్రసంశలను అందుకున్నారు. స్వదేశానికి తిరిగివచ్చిన తరువాత డిసెంబర్ 2, 1898లో డాక్టర్ గోవిందరాజులు నాయుడును ప్రేమవివాహము చేసుకున్నారు. వారి విహహాన్ని సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జరిపించాడు. సమాజంలో కులాంతర వివాహలను వ్యతిరేకిస్తున్నరోజుల్లో ఆమె తీసుకున్న సాహసోపేత చర్య ఎందరో ఆగ్రహానికి గురి చేసినా సరోజిని వాటిని లెక్కచేయకుండా ధైర్యంగా నిలిచారు. సాహిత్యంలోనూ విశేషకృషి చేశారు. 1905 గోల్డెన్ థ్రెషోల్డ్, 1912లో దబర్డ్ ఆఫ్ టైమ్, 1917లో ది బ్రోకెన్ వింగ్, ద పోయెమ్స్ ఆఫ్ లైఫ్ అండ్ డెత్ తదితర కవితాసంపుటాలు ప్రచురించబడ్డాయి.ప్రముఖపోరాటయోధుడు గోపాలకృష్ణాగోఖలేతో 1912 సంవత్సరంలో జరిగిన పరిచయం ఆమెలో నూతనఉత్తేజాన్ని తీసుకువచ్చింది. హిందూ ముస్లింల సఖ్యత గురించి ప్రజలకు వివరించాలని ఆమె నిర్ణయించుకున్నారు. మార్చి 22, 1912 లో లక్నో నగరంలో జరిగిన ముస్లింలీగ్ మహాసభలో హిందూ ముస్లీం భాయిభాయి అంటూ అనర్గళంగా ఆమె చేసిన ప్రసంగం ఎందరినో ప్రభావితం చేసింది. ఆమె వాగ్ధాటికి మంత్రముగ్ధులైన ప్రేక్షకులు చేసిన నినాదాలు మిన్నంటాయి. హిందూ ముస్లీంలు ఐక్యపోరాటం ద్వారా ఆంగ్లేయులను తరిమికొట్టాలన్న ఆమె సందేశం ఎందరిలోనూ మార్పు తీసుకువచ్చింది. జాతిపిత మహాత్మగాంధీని 1914 లో కలిసిన సరోజిని ఆయనకు ముఖ్యఅనుచరురాలిగా మారారు. 1916లో లక్నోలో జరిగిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సమావేశంలో పాల్గొ నడంతో ఆమె రాజకీయ జీవితం ప్రారంభం అయ్యింది. 1930లో దండయాత్ర, ఉప్పుసత్యాగ్రహాలలో పాల్గొనందుకు గాను ఆమె కారాగార శిక్షను అనుభవించారు. 1931లో లండన్‌లో జరిగిన రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్‌లో గాంధీజితో పాటుగా పాల్గొన్నారు. రాయల్ సొసైటీకి సభ్యురాలిగా ఎన్నికైయ్యారు. ఆమె కవితకు కెయిజర ఇ హింద్ స్వర్ణ పతకం లభించింది.

## ఎమ్మెల్సీ సీటు కోసం... పోటా పోటీ...

హైదరాబాద్, మార్చి 1, (

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ నోటిఫికేషన్ వచ్చేసింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నాలుగు ఎమ్మెల్సీ స్థానాలు ఇప్పుడు ఖాళీ అవుతున్నాయి. అయినా ఇప్పుడున్న సంఖ్య ప్రకారం బిఆర్ఎస్ పార్టీకి వచ్చేది ఒక ఎమ్మెల్సీ స్థానం మాత్రమే. ప్రతిపక్ష పార్టీకి పదవులు రావడం చాలా రేర్. అలాంటప్పుడు వచ్చిన అవకాశాల్ని పట్టుకోవాలని పార్టీలో ప్రతి నేత ఆలోచిస్తారు. ఇప్పుడు భారత రాష్ట్ర సమితిలోనూ అదే జరుగుతోంది. 38 మంది గెలిచినా.. పదిమంది కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో 28 మంది ఎమ్మెల్యేలు ప్రస్తుతం పార్టీలో ఉన్నారు. ఈ లెక్క ప్రకారం ఎమ్మెల్యే కోటాలో ఒక ఎమ్మెల్సీ గెలుచుకునే అవకాశం స్పష్టంగా ఉంది. ఖాళీ అవుతున్న నలుగురు మాజీ డిప్యూటీ సీఎం మహమ్మద్ అలీ, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ కేసీఆర్ అనుచరుడు సుభాష్ రెడ్డి, కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎగే మల్లేశం. సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ ఇద్దరు తమకు మరోసారి అవకాశం ఇస్తారని గట్టిగా నమ్ముతున్నారు. ఇక పార్టీలో గతంలో ఎమ్మెల్సీ స్థానం ఇచ్చిన గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉండి ప్రభుత్వ మారాక ఎమ్మెల్సీ రాని దాసోజు శ్రవణ్ కూడా ఈ అవకాశాన్ని ఆశిస్తున్నారు. ఎన్నికల తర్వాత పార్టీలో చేరి ఇప్పుడు పార్టీలో కీలకంగా ఉన్న మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా పోటీలో ఉన్నారు. ఇక దీంతో పాటు మాజీ మంత్రులు, మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయిన ఎమ్మెల్సీలు ఇదే సీటు కోసం ఆశలు పెట్టుకున్నారు. మరో ఆసక్తికర విషయమేంటంటే మొన్న తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో కేసీఆర్ పిలిచి మరీ సీనియర్ జర్నలిస్టు తంకశాల అశోక్‌ను పక్కన కూర్చోబెట్టుకున్నారు. దీంతో పార్టీలో ఆయన పేరు కూడా వినిపిస్తుంది. అయితే వీటన్నిటికంటే కొద్దిరోజుల క్రితమే సత్యవతి రాథోడ్‌కు కౌన్సిల్‌లో పార్టీ విప్ పదవిని కట్టబెట్టారు కేసీఆర్. దీంతో మరోసారి సత్యవతి రాథోడ్‌కు ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తారని గట్టిగా టాక్ వినిపిస్తుంది. ఎమ్మెల్సీ పదవి ముగుస్తుండటంగా ఇప్పుడు విప్ పదవి ఇవ్వడం అందుకు సంకేతంగా అనుకుంటున్నారు. మొత్తంగా ఒక్క ఎమ్మెల్సీ పదవి కోసం టిఆర్ఎస్ పార్టీలో 30 మంది దాకా పోటీ పడడం కనిపిస్తుంది.

## ట్రయాంగిల్ ఫైట్ లో గెలుపు మాదే

హైదరాబాద్, మార్చి 1,

కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎన్నికలలో గెలుపు ఎవరిది అనే చర్చ ప్రస్తుతం ఈ నాలుగు జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ చూసినా, ఇద్దరూ అంతకన్నా ఎక్కువ మంది కలిసినా చోటా ఈ టాపిక్ రావడం లేదంటే ఆశ్చర్యమే. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభద్రుల నమోదు ప్రారంభం నుండి ఇప్పటి వరకు అన్నీ వర్గాల్లో ఈ ఎన్నిక చాలా ముఖ్యమైన అంశం గా నిలిచింది. ఒకవైపు నమోదు చేసుకుంటూ మరోవైపు పార్టీ టికెట్ కోసం ప్రయత్నం చేసుకుంటూ ఒకరు ముందుకు సాగుతుంటే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు చేతులు కట్టుకొని, వచ్చిన తరువాత పార్టీ టికెట్ ప్రయత్నంలో కొంత మంది దృష్టి సారించటం వల్ల సమయానికి ప్రచారం చేయలేక వెనుకబడిపోయారు. ఈ విషయం లో నమోదు ప్రక్రియ, పరిచయ సభలు, ఆత్మీయ సమ్మేళనాలతో పధి అడుగులు ముందున్న ఆల్పోర్స్ నరేందర రెడ్డికి ప్రభుత్వంలో ఉన్న పార్టీ టికెట్ ఇవ్వడంతో ఆయన బలం పదింతలయ్యింది. ఆ పార్టీ టికెట్ ఆశించి, బంగపడ్డ మరో అభ్యర్థి కొత్తదారులు వెతుకుతూ, చివరికు బి.ఎస్.పి మద్దతుతో పోటీలో నిలిచాడు. మరోవైపు బి.జె.పి. ఎలాగైనా ఎంఎల్‌సి స్తానాన్ని కైవసం చేసుకోవాలనే ప్రయత్నంలో పొటీలో గట్టిగా నిలిచింధి. బీఆర్ఎస్. పార్తీ మాత్రమే పోటీలో అభ్యర్తులను పెట్టలేదు. ఆ పార్టీ టికెట్ కోసం ప్రయత్నం చేసిన వాళ్ళు పార్టీ టిక్కెట్ రాకపోవడమే వేరే పార్టీ నుంచీ పోటి చేయాల్సిన పరిస్తితి ఏర్పడింది. దీంతో టి.ఆర్.ఎస్. క్యాడర్ ఈ ఎన్నికల్లో ఎవరివైపు ప్రచారం చేయాలో తేల్చుకోలేక అగమ్య గోచారంలో పడ్డారు. కకావికలమైన పార్తీ క్యాడర్ అధిష్టానం నిర్ణయంపై అసంతృప్తికి లోనయ్యరు. ఒకవైపు ఎన్నికల యుద్దం జరుగుతుండగా చేతులు కట్టుకొని ఇంట్లో కూర్చోవాల్సి వచ్చింది. దీంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అన్నీ అనుకూలంగా మారాయి. బలమైనా అభ్యర్తీగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ అభ్యర్ధిని ఈవిధంగా ఎదురుకోవాలో తెలియక సోషల్ మీడియాను వేదికగా చేసుకొని వ్యతిరేకతను కలుగచేసేందుకు చెసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు ఎవరికి వారే క్యాడర్‌లో ఉత్సాహం నింపుతూ ముందుకు సాగడం, వ్యూహాత్మకంగా ప్రత్యర్థుల ను ఎదుర్కోవడంలో వేసిన పాచిక లాతో పూర్థిగా విజయ సూచిక ఒకవైపు తూగింది. దీనికీ తోడు ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడంతో పార్టీలో జోష్ పెంచింది. పోలింగ్ కు ముందు కూడా ఈవిధంగా వ్యవహారించాలనే విషయం లో పార్టీ క్యాదర్ కు సలహాలు ఇది కూడా చివరి వరకు అప్రమతంగా ఉండెల చర్యలు తీసుకున్నారు. రెండు రోజుల్లో విజయం ఎవరిని వరిస్తుందనేది తేలిపోనున్నా.. అభ్యర్తులందరూ మాత్రమే గెలుపు మాదే అని గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు

# కృష్ణమ్మ చుట్టూ అన్నీ రాజకీయ రభసలే..!

హైదరాబాద్, మార్చి 1, (

కృష్ణా నదిలో నీళ్లు తక్కువ, దానిమీద కట్టిన ప్రాజెక్టులు ఎక్కువ. గోదావరి నదిలో నీళ్లు ఎక్కువ.. ప్రాజెక్టులు తక్కువ. అందుకే జల వివాదాలూ తక్కువే. గోదావరి విషయంలో తెలంగాణకు ఆంధ్రప్రదేశ్‌తో పెద్దగా నీళ్ల పంచాయతీ లేనే లేదు. కానీ.. కృష్ణానదితోనే వచ్చింది గొడవంతా. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కల్పించుకున్నా.. కృష్ణవేణి చెంత రాజకీయ మంటలు మాత్రం చల్లారలేదు. నీటి జాడ లేక బావులన్నీ ఎండమావులౌతుంటే బతుకులన్నీ ఎండిపోతుంటే.. వేసవి సీజన్ ముంచుకొచ్చి నడినెత్తిన కూర్చుంటానంటుంటే.. సాగు-తాగు నీళ్ల అవసరాలు గుర్తుకొచ్చి నదీజలాల వాటాలపై సీరియస్‌గా దృష్టి పెట్టాయి రెండు తెలుగు ప్రభుత్వాలు. రెండురాష్ట్రాల మీదుగా సాగుతున్న కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్ల వాటాలు తేలక.. తెలుగురాష్ట్రాల మధ్య నిప్పులు కురుస్తూనే ఉన్నాయి. వివాదాల పరిష్కారం కోసం కెఆర్ఎంబీ, జీఆర్ఎంబీ పేర్లతో మేనేజ్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేసినా.. అవన్నీ ఉన్నా లేనట్టు.. ఉత్సవ విగ్రహాలుగానే మిగిలిపోతున్నాయి. ఎవరి రాష్ట్ర ప్రయోజనాలను వాళ్లు ఏకరూవు పెట్టుకుంటూ.. వాళ్ల వాళ్ల రాష్ట్రాల్లో ఓటు బ్యాంకులు సడలిపోకుండా అతి జాగ్రత్తపడుతూ.. చివరాఖరికి సమస్యను సమస్యగానే ఉంచేశారు. తెలంగాణ గడ్డ మీద నీటి కటకట తీవ్రస్థాయిలో ఉంది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నారు. సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా అనేక జిల్లాల్లో తాగునీటి అవసరాలు తీరనేలేదు. దీంతో సహజంగానే కృష్ణా నదీజలాల విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పుడే కాదు.. ఖరీఫ్, రబీ సీజన్లు మొదలయ్యే వేసవికాలం వస్తుందంటే చాలు ఏటా ఇవే టెన్షన్లు. కెఆర్ఎంబీ దగ్గర పంచాయతీలతో రెండు రాష్ట్రాల మధ్య అగాధం పెరుగుతూనే ఉంది.. ఎందుకు? ఒక్కో 'వాటర్ ఇయర్'లో 66:34 నిష్పత్తితో 512-299 టీఎంసీల చొప్పున క్రిష్ణనీళ్లను ఏపీ-తెలంగాణ రాష్ట్రాలు పంచుకోవాలి. ఇదీ విభజన తర్వాత జనాభా ప్రాతిపదికన 2015లో కుదిరిన ఒప్పందం. కాకపోతే.. ఈ డీల్ మాకు ఓకే కాదంటూ తెలంగాణ రాష్ట్రం పేచీ పెడుతూ రావడంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది. అప్పట్లో ఒక్క సంవత్సరం కోసం రాసుకున్న తాత్కాలిక డీల్ అది.. నిజానికి 71:29 దామాషాలో నీటి వాటాలు కేటాయించాలని వాదిస్తోంది తెలంగాణ. కనీసం ఫిఫ్టీ-ఫిఫ్టీ నిష్పత్తిలో క్రిష్ణమ్మ నీళ్లను పంచాల్సిందే అని మొండికేస్తోంది తెలంగాణ. ఇటీవల నెలరోజుల గ్యాప్‌లో నాలుగుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి సంప్రదింపులు జరిపినా.. పంపకాల సమస్య కొలిక్కిరాలేదు. పైగా.. కొత్త సమస్యలు ఎదురవ్వడంతో మీరూ మీరూ కూర్చుని మాట్లాడుకోండి.. న్యాయబద్ధంగా వాటాలు పంచుకోండి అంటూ చేతులెత్తేసింది. నీటివాటాలే కాదు.. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల భద్రత.. ఏపీలో ఏర్పాటు కాబోయే కార్యాలయం.. ఇలా వేటికవే ఎడతెగని సమస్యలు. అఖిలపక్షం వేసుకుందాం.. ఢిల్లీకి బండి కట్టుకుందాం.. కేఆర్ఎంబీతో కొట్లాడదాం.. అవసరమైతే మోదీ ఇంటి దగ్గరే సిట్టింగేద్దాం.. అని అపోజిషన్ పార్టీ ఎక్కితొక్కేస్తుంటే ఉక్కిరిబిక్కిరవుతోంది రేవంత్ సర్కార్. అటు.. ఏపీ చాటుమాటుగా లెక్కకు మించి నీళ్లను వాడుకుంటోందనేది తెలంగాణ మోపుతున్న మరో అభియోగం. చంద్రబాబు ప్రభుత్వం నీళ్లను తరలించుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఫిడేల్ వాయిస్తున్నారంటూ సెటైర్ల తాకిడిని పెంచింది గులాబీ దండు. కృష్ణానదిలో నీళ్ల వాడకం లెక్క పక్కాగా తేలాలంటే టెలిమెట్రీ పరికరాలు అమర్చాలన్న డిమాండ్లు కూడా వినిపించాయి. అయినా.. తమ వాదనలను కేఆర్ఎంబీ పెడచెవిన పెడుతోందని.. ఏపీకి వత్తాసు పలుకుతోందని, పైనుంచి కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని తెలంగాణ సర్కార్ ఆరోపిస్తోంది. ఈ విధంగా బీజేపీ కూడా కార్నర్ అవుతోంది. కానీ.. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి నాటకాలాడుతున్నాయని, క్రిష్ణమ్మ నీళ్లను అప్పనంగా ఏపీకి సమర్పించారని రివర్స్‌లో కొడుతోంది కమలం పార్టీ. మీ రాజకీయాల్లోకి మమ్మల్ని లాగొద్దు మేస్టారూ.. అంటూ వ్యూహాత్మక మౌనం పాటిస్తోంది ఏపీ సర్కార్. రెండు రాష్ట్రాల మధ్య ఇలా నీళ్ల లొల్లి పీక్స్‌కి చేరుకున్నా.. కృష్ణా రివర్ బోర్డు పెద్దలు దిక్కులు చూస్తున్నారు. ప్రతి 15 రోజులకొకసారి సమావేశమై నీటి వినియోగాన్ని సమీక్షించుకుందామంటూ.. వీళ్లను దేవుడే కాపాడాలి.. అని సణుక్కుంటూ.. ఇప్పటికింతే అని సమావేశాన్ని వాయిదా వేసి చక్కా వెళ్లిపోయారు ఛైర్మన్‌సారు. వీళ్లిద్దరి నీళ్ల కొట్లాటతో ఆయన తలబొప్పి కట్టడం ఇది పధ్నాలుగోసారనుకుంటా..! విభజన చట్టం ప్రకారం.. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నేతృత్వంలో.. ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేసి.. దానికి కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అని పేరు పెట్టి.. మార్గదర్శకాలు రాసిచ్చి కూర్చుని మాట్లాడుకోండయ్యా అంటే.. ఇక్కడ ఎవరికి వారే యమునా తీరే. దీంతో.. ఏ ఏటికాయేడు కృష్ణానదీ జలాల పంపకం సంక్లిష్టంగానే మారుతూనే ఉంది. దశాబ్దం గడిచినా.. ముఖ్యమంత్రులు మారినా చిక్కుముళ్లు వీడింది లేదు. తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయిందే నీళ్లు నిధులు నియామకాల కాన్సెప్ట్ మీద. ఇందులో మొదటిది నీళ్లు. విభజన జరిగితే నీటి యుద్ధాలు ఖాయమని, మనతో మనమే కొట్లాడుకుంటామని అప్పట్లో అసెంబ్లీ వేదికగా సీఎం హోదాలో కిరణ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు.. ఏటా వేసవి సీజన్ రాగానే రెండు రాష్ట్ర ప్రభుత్వాల చెవుల్ని ఇప్పటికీ తూట్లు పొడుస్తున్నాయి. శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లపై పట్టు కోసం రెండు రాష్ట్రాలూ ఇప్పటికీ కయ్యమాడుతూనే ఉన్నాయి. 2023 డిసెంబర్ ఫస్ట్‌వీక్‌లో సాగర్ డ్యామ్‌పై హైపర్ టెన్షన్ సీన్లు మర్చిపోదామన్నా మర్చిపోలేం. అట్నుంచి వెయ్యిమంది, ఇట్నుంచి వెయ్యమంది పోలీసుల్నేసుకుని.. ఇరిగేషన్ అధికారులు బాహాబాహీ తలబడ్డ యాక్షన్ సీక్వెన్స్ అది. నీళ్ల వాటా విషయంలో కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఇప్పుడు రేవంత్.. ఒక్కోసారి వైఎస్ఆర్‌ని కూడా సీన్లోకి తీసుకొచ్చి కృష్ణా జలాల వివాదాన్ని జఠిలం చేస్తూనే ఉన్నాయి పొలిటికల్ పార్టీలు. ఎన్నికలొచ్చిన ప్రతీసారీ ఇదొక ప్రచారాస్త్రంగా కూడా మారుతోంది. రాయలసీమ ఎత్తిపోతలకు తెలంగాణ ససేమిరా అంటే.. పాలమూరు, డిండి ప్రాజెక్టుల మీద ఏపీ సర్కార్ చెయ్యడ్డం పెట్టడంతో.. గతంలో కూడా కేఆర్ఎంబీ మీటింగులు హీటెక్కాయి. ఏటా వేసవిలో నీటివాటాలపై జగన్, కేసీఆర్ ప్రభుత్వాధినేతలుగా ఉన్నప్పుడూ రాజీ కుదిరింది లేదు, 2021లో కూడా కృష్ణా జలాల పంపకాలపై రెండు రాష్ట్రాల మధ్య లేఖల యుద్ధం జరిగింది. కృష్ణా జలాలను చెరి సగం పంచాలని తెలంగాణ, రెండో ట్రిబ్యునల్ ఆదేశాల మేరకే పంపకాలు జరగాలని ఏపీ.. గట్టిగా వాదించాయి. ఉమ్మడి ప్రాజెక్టుల్లో కూడా నీటి వాటాలు ప్రాజెక్టుల వారీగా జరగలేదని కేఆర్ఎంబీ దృష్టికి తీసుకెళ్లింది ఏపీ సర్కార్. శ్రీశైలం నుంచి చెన్నైకు, సాగర్ నుంచి హైదరాబాద్‌కు తాగునీటి కోసం మాత్రమే నీళ్లను తీసుకునేందుకు వెసులుబాటు ఉందని, మిగతాదంతా పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరింది ఏపీ. నాలుగేళ్లు గడిచినా.. తెలంగాణ కోరుతున్న ఫిఫ్టీ-ఫిఫ్టీ డిమాండ్ ముందుకు జరగడం లేదు. మహారాష్ట్రలో పుట్టి తూర్పు దిశగా పయనించి కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా ప్రవహించి బంగాళాఖాతంలో కలిసే కృష్ణానది.. నాలుగు రాష్ట్రాల నీటి అవసరాలకు ఆసరానిస్తోంది. ఆ మేరకు వివాదాలకూ తావిచ్చింది. 70 ఏళ్లకిందట 2060 టీఎంసీలున్న కృష్ణా జలాల పంపకం దగ్గర నాలుగు రాష్ట్రాల మధ్య లడాయి ముదిరింది. పరిష్కారం కోసం రెండు సార్లు ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేసింది కేంద్ర ప్రభుత్వం. ట్రిబ్యునళ్లను దాటి సుప్రీంకోర్టు దాకా వెళ్లింది కృష్ణా జలాల వివాదం. అది గతం. 2014లో ఆంధ్రప్రదేశ్ విడిపోయి.. కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జల జగడం 2.0 మొదలైంది. మా రాష్ట్రం సంగతేంటి అని తెలంగాణ నిలదియ్యడంతో.. కొత్తగా గైడ్‌లైన్స్ రాసుకోవాల్సి వచ్చింది. ప్రాజెక్టుల వారీగా రెండు రాష్ట్రాలకూ నీటి కేటాయింపులు జరగాలని, నీటి విడుదలకూ ప్రొటోకాల్స్ సిద్ధం చేయాలని, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా కేంద్ర జల వనరుల శాఖ మంత్రి ఛైర్మన్‌గా ఒక ఎపెక్స్ కమిటీని వేయాలని ప్రతిపాదించింది విభజన చట్టం. అప్పటి కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఛైర్మన్‌గా ఏర్పాటైన అపెక్స్ కమిటీ అపెక్స్ కమిటీ తొలి సమావేశం 2016లో జరిగింది. నాలుగేళ్ల తర్వాత రెండోసారి సమావేశమైంది. రెండురాష్ట్రాల నదీజలాల చాప్టర్‌లో అది కీలక పరిణామం. ఇలా కొన్ని బలమైన ప్రపోజల్స్ పెట్టారు ఏపీ సీఎం జగన్. వీటన్నిటికంటే ముఖ్యమైనది నీటి వాటాల పంపకం. 2015 జూన్‌లో జరిగిన ఒప్పందం ప్రకారమే నీటి పంపకాలు జరగాలి.. దీన్ని కృష్ణా బోర్డు అమలుచేయాలి.. అని గట్టిగా చెప్పారు జగన్. ఇటు.. తెలంగాణ వైఖరి కూడా అంతే కఠినంగా ఉంది. రాయలసీమ ఎత్తిపోతల, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుల్ని వెంటనే నిలిపెయ్యాలన్నది అప్పట్లో కేసీఆర్ పెట్టిన ప్రధాన డిమాండ్. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతను తమకే అప్పగించాలన్నది మరో మెలిక. కృష్ణా బోర్డు ఏపీకి మద్దతుగా, తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేస్తోందని ఆరోపించడం ద్వారా.. అప్పట్లోనే కయ్యానికి సై అన్నారు కేసీఆర్. కృష్ణా, గోదారి జలాల విషయంలో రెండు రాష్ట్రాలదీ చెరో దారి. ముఖ్యంగా నీటి పంపిణీ మీద కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీలకు పూర్తి అధికారం ఉంటుందని, బోర్డుల అనుమతి లేకుండా ఎవ్వరూ ఏమీ చెయ్యొద్దని కేంద్రప్రభుత్వం సూచించింది. ఇలా.. నీటి వాటాలపై నాలుగేళ్ల కిందట పడ్డ పీటముడి ఇప్పటికీ విడిపోలేదు. రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారి.. కొత్త ముఖ్యమంత్రులు వచ్చినా.. కృష్ణానదీ జలాల విషయంలో రాజీ కుదరలేదు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కోరిక మేరకు.. కేఆర్ఎంబీ ప్రత్యేకంగా సమావేశమైనా.. పరిష్కారం దిశగా అడుగులు పడలేదు. నీటివాటాలు తేలకుండా కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత జరిగిందని, ఒక్క సంవత్సరం కోసం చేసుకున్న ఒప్పందాన్ని పదేళ్ల తర్వాత కూడా కాంగ్రెస్ కొనసాగించిందని.. దీంతో సమస్య మరింత క్లిష్టమైందని వాదిస్తోంది బీఆర్ఎస్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారం లేకపోతే కృష్ణానది నీటివాటాలు తేలడం అసాధ్యమని తేలిపోయింది. కానీ.. నీళ్లను పరిమితికి మించి వాడుకుంటోందని, కేంద్రప్రభుత్వాన్ని మేనేజ్ చేస్తూ కేఆర్ఎంబీని తమకు అనువుగా మలుచుకుంటోందని తెలంగాణ వైపు నుంచి తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఏపీ వైఖరి ఎలా ఉండబోతోంది అనేది మెగా సస్పెన్స్. రెండురాష్ట్రాల మధ్య ఈ చిక్కుముడి వీడాలంటే ఇటువంటి సమ్మర్ సీజన్లు ఇంకా ఎన్ని పోవాలో మరి..!

## నడ్డా వారసుడి కోసం రంగం సిద్ధం...



న్యూఢిల్లీ, మార్చి 1, వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారం సాధించి, దేశంలోని అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీకి నెక్స్ట్ బాస్ ఎవరనే ప్రశ్న ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. జేపీ నడ్డా తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎవరు వస్తారని ఆ పార్టీతో పాటు దేశ రాజకీయ వర్గాలన్ని ఎదురుచూస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్చి 15 లోపు బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. బీజేపీ అధ్యక్షుడి ఎన్నికకు, 50 శాతం రాష్ట్రాలలో సంస్థాగత ఎన్నికలు తప్పనిసరి. దానికి ముందు, బూత్, మండల్, జిల్లా స్థాయిలకు ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుతం 36 రాష్ట్రాలలో 12 రాష్ట్రాలలో మాత్రమే ఎన్నికలు పూర్తయ్యాయి. కాబట్టి కనీసం ఆరు రాష్ట్రాలలో యూనిట్ చీఫ్‌ల ఎన్నికలు అవసరం. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తమిళనాడు, బెంగాల్, ఉత్తరప్రదేశ్, అస్సాంచ, గుజరాత్ రాష్ట్రాలలో బీజేపీ ఈ ప్రక్రియను వేగవంతం చేస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఎటువంటి మార్పు ఉండదు. అత్యున్నత పదవికి ప్రతిపాదిత పేర్లను సమర్పించాలని రాష్ట్ర ఇన్‌చార్జ్‌లను ఇప్పటికే పార్టీ అధిష్టానం కోరింది. ప్రస్తుతానికైతే ఏ ఒక్కరి పేరు కూడా బీజేపీ జాతీయ అధ్యక్షుడి రేసులో వినిపించడం లేదు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నియమించబడాలంటే.. కచ్చితంగా ఆ వ్యక్తికి ఆర్ఎస్ఎస్ ఆమోదం ఉండాల్సిందే. బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావజాలం గురించి తెలిసి, ఆ సిద్ధాంతాన్ని నమ్మి, పాటించే వ్యక్తికే బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి దక్కనుంది. 2019లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జేపీ నడ్డా పార్టీ బాధ్యతలను స్వీకరించారు. జనవరి 2020లో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన కంటే ముందు ప్రస్తుత కేంద్ర హోంమంత్రి అమిత్ షా బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న విషయం తెలిసిందే. ఆయన నుంచి నడ్డా ఆ బాధ్యతలు స్వీకరించారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా నడ్డా పదవీకాలాన్ని జూన్ 2024 వరకు పొడిగించారు. ఆ తర్వాత ఆయన ప్రభుత్వంలోకి ప్రవేశించడంతో, పార్టీ ఆయన తర్వాత ఎన్నికయ్యే అభ్యర్థుల కోసం చూస్తోంది. కానీ ఈ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. పార్టీలోని అగ్రనేతలు ఈ అంశంపై ఏకాభిప్రాయం సాధించాలని ఆశిస్తున్నారు. మరి చూడాలి ఎంతో పవర్ ఫుల్ పొజిషన్‌గా భావిస్తున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎవరు వస్తారో. బీజేపీ జాతీయ అధ్యక్ష రేసులో పలువురి పేర్లు ఉన్నాయి. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాజస్థాన్ మాజీ సీఎం వసుంధర రాజే, పార్టీ జనరల్ సెకెటరీ సునీల్ బన్సల్, అగ్రనేతలు ధర్మేంద్ర ప్రధాన్, భూపేందర్ యాదవ్, వినోద్ తావ్డే వంటి ప్రముఖులు ఉన్నారు. అయితే, అధికారిక ప్రకటన వచ్చే వరకు ఎవరనేది నిర్ధారణ కాదు.

## సీఎం రేవంత్ ను కలిసి వరంగల్ ప్రజాప్రతినిధులు

హైదరాబాద్

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు శనివారం కలిసారు. వరంగల్ ఎంపీ కావ్య, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, నాగరాజు, డీసీసీ అధ్యక్షుడు భరత్ సింహారెడ్డి, తదితరులు సీఎం ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో సీఎంకు అభినందనలు తెలిపారు.

హ్యాండ్ టూ హ్యాండ్ ప్రదర్శన ప్రారంభం

హైదరాబాద్

బంజారాహిల్స్ లోని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన హ్యాండ్ టూ హ్యాండ్ చేనేత వస్త్ర ప్రదర్శన మిస్ అండ్ మిసెస్ స్ట్రాంగ్ అండ్ బ్యూటిఫుల్ వ్యవస్థాపకురాలు కిరణ్మయి అలివేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలులో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులు తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు. భారతీయ సంస్కృతి లో పట్టు, హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని కిరణ్మయి అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలెదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని, ప్రతి ఒక్కరు చేనేతకారులను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ, ఈ నెల 5వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు

## నీటి పారుదల శాఖ మంత్రి కి హరీష్ రావు ఫోన్

హైదరాబాద్

ఎండిపోతున్న పంటలను కాపాడి రైతులను ఆదుకోవాలి. మిడ్ మానేరు నుండి 1 టి ఎం సీల నీటిని రంగనాయక సాగర్ లోకి ఎత్తి పోయండి. యాసంగి పంట పూర్తి అయ్యేంత వరకు పంట పొలాలకు సాగు నీటిని అందించాలి. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో ఫోన్ లో కోరిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సిద్దిపేట నియోజకవర్గం లో పంట పొలాలకు సాగునీళ్లు అందుక పంట పొలాలు ఎండి పోతున్నాయని మిడ్ మానేరు నుండి రంగనాయక సాగర్ లోకి నీటిని ఎత్తి పోయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఫోన్ లో మాట్లాడారు. నియోజకవర్గం లో గత నాలుగు సంవత్సరాల నుండి యాసంగి పంటకు నియోజకవర్గ ప్రాంతం లోని రంగనాయక సాగర్ కాల్వల ద్వారా రైతుల పంట పొలాలకు సాగు నీటిని అందిస్తున్నామని. ఈయేట యాసంగి పంటకాలం పూర్తి అయ్యే వరకు సాగు నీటిని అందించాలని రైతుల పక్షాన ఫోన్ ద్వారా కోరారు. రైతులకు మంచి పంట రాబడి పెరిగింది. రంగనాయక సాగర్ కింద ఇలా ప్రతి యేటా గణనీయంగా పంట రాబడి పెరుగుతుందన్నారు. ఈ ఏటా 50వేల ఎకరాల పంట ఉన్నదని ఫోన్ లో పేర్కొన్నారు. రంగనాయక సాగర్ లో ఇటీవల మీరు 2.4 టి ఎం సిల నీళ్లు పంపింగ్ చేశారని ప్రస్తుతం రంగనాయక సాగర్ లో 1.5 టీ ఎం సి ల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నాయని చెప్పారు. యాసంగి పంటకు పూర్తి స్థాయిలో నీరు అందాలి అంటే ఇంకా కనీసం 1 టిఎంసి ల నీళ్లు అవసరం ఉన్నాయన్నారు. కావున మిడ్ మానేరు నుండి రంగనాయక సాగర్ లోకి వెంటనే నీళ్లు పంపింగ్ చేయాలనీ ఇరిగేషన్ అధికారులను ఆదేశించగలరని విజ్ఞప్తి చేశారు. రైతులు సాగు నీళ్లు లేక పంటలు ఎండి పోయే పరిస్థితి ఉంది అన్నదాతలు తీవ్ర ఆందోళన లో ఉన్నారని గుర్తు చేసారు. పంటలను కాపాడి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు గత నాలుగు సంవత్సరాల నుండి యాసంగి కి రైతులకు సాగు నీరు అందించినట్టు గా ఈ యాసంగి పంటకాలం పూర్తి అయ్యేఅంత వరకు రైతుల పంట పొలాలకు సాగు నీరు అందిచాలని సిద్దిపేట నియోజకవర్గ రైతుల పక్షాన తమరికి విజ్ఞప్తి చేయుచున్నట్లు ఫోన్ ద్వారా కోరారు.

## కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న సస్పెన్షన్

హైదరాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై కాంగ్రెస్ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. ఫిబ్రవరి నెలలో ఇచ్చిన షోకాజ్ నోటీసులకు తీన్మార్ మల్లన్న ఇవ్వలేదు. పార్టీ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడటంతో వివాదం మొదలయింది. క్రమశిక్షణ కమిటి ఇచ్చిన రిపోర్టు మేరకు మల్లన్న ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ప్రకటన ఇచ్చింది.

# ప్రణాళికాబద్ధంగా పెండింగ్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ లు డా. శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి

**-టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలి.**

**-మండలాల్లో అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేయాలి.**

**-ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్రూటినీ, పరిష్కారంపై సంబంధిత అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన అదనపు కలెక్టర్ లు.**





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), మార్చ్ 01:ప్రణాళికాబద్ధంగా పెండింగ్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను మార్చి నెలాఖరు లోగా స్రూటినీ పూర్తి చేసి పరిష్కరించేలా చూడాలని అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు.శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఎల్.ఆర్.ఎస్. పై సంబంధిత అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ పెండింగ్ ఉన్న ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్రూటినీ కోసం అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి బృందంలో నీటి పారుదల శాఖ అధికారి, రెవెన్యూ అధికారి, టౌన్ ప్లానింగ్, సంబంధిత అధికారులు ఉండాలని అన్నారు. మండలంలో అవసరమైన మేర లాగిన్ అందించడం జరుగుతుందని, అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకొని ప్రతి రోజూ ఎన్ని దరఖాస్తులు స్రూటినీ జరుగుతుందో లక్ష్యాలు నిర్దేశించుకోవాలని అన్నారు. భూ క్రమబద్ధీకరణలో భాగంగా ప్రభుత్వ భూములలో, నీటి వనరుల ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో క్రమబద్ధీకరణకు అనుమతించరాదని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ధృవీకరణ చేయాలని, బృందంలో ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తును పూర్తి స్థాయిలో స్రూటినీ చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. భూ క్రమబద్ధీకరణలో ఎక్కడైనా అవతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఎల్.ఆర్.ఎస్. స్రూటినీ పూర్తి చేసుకుని ఆమోదించిన దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ మార్చి 31 లోపు ప్రభుత్వం అందించే రాయితీ వినియోగించుకునేలా చూడాలని అన్నారు. అనంతరం మండలాల వారిగా అదనపు కలెక్టర్ సమీక్షించి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యల గురించి వివరించి, సందేహాలను నివృత్తి చేసారు. ఈ సమావేశంలో డిపిఓ ఆశాలత, డిఎల్పీఓ రాంబాబు, ఖమ్మం నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీయుల్లా, తహసీల్దార్ లు, ఎంపిడిఓ, నీటి పారుదల శాఖ, టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీషు ఒలంపియాడ్ లో స్మార్ట్ కిడ్జ చిన్నారుల ప్రతిభ.





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), మార్చ్ 01:స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో గోల్డ్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య తెలిపారు. సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ సంస్థ నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ టెస్ట్ లో తమ పాఠశాల విద్యార్థులు 61 మంది జోనల్ లెవెల్ గోల్డ్ మెడల్స్ 40 సాధించారని, జోనల్ లెవెల్ బ్రాంజ్ మెడల్స్ 8 మంది విద్యార్థులు, స్కూల్ లెవెల్ గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సెన్స్ 8 మంది విద్యార్థులు సొంతం చేసుకున్నారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రతిభ చూపిన పాఠశాల విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మెరిట్ సర్టిఫికెట్లను, మెడల్స్ ను శనివారం అందజేశారు. తమ పాఠశాలలో విద్యార్థులను చదువుతోపాటు ఒలంపియాడ్ , క్రీడా, సాంస్కృతిక , ప్రతిభాపాటవ పోటీలలో తీర్చిదిద్దుతున్నామని ఆయన తెలిపారు. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

# డోంట్ వర్రీ...వార్ వన్ సైడ్ - గెలుపు మనదే

## సంబరాలకు సిద్ధం కండి... కాంగ్రెస్ శ్రేణులకు వివన్ఆర్ పిలుపు



కరీంనగర్, మార్చి 01(భారత శక్తి):ఈనెల 27 న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ జరిగిందని గెలుపు కాంగ్రెస్ పార్టీదేనని కార్యకర్తలంతా సంబరాలకు సిద్ధంకావాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ వద్ద గల ఓ హోటల్ వద్ద కార్యకర్తలతో సరదాగా చాయ్ తాగుతూ చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు నుండే తన ప్రచారం ఉమ్మడి నాలుగు జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోని ఉద్యోగ, నిరుద్యోగ పట్టబద్రులను ప్రత్యక్షంగా కలిసి తాను ఎమ్మెల్సీగా గెలిస్తే ఎలాంటి ప్రణాళికతో ముందుకెళ్తానో చెప్పడం జరిగిందని వారంతా తన అభ్యర్థనను నిన్న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత వేశారని రేపటి కౌంటింగ్ లో తాను మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.గతంలో ఎన్నడూ లేనంతగా శాతం పెరిగిందని బిజెపి బీఎస్పీ పార్టీల అభ్యర్థులు సోషల్ మీడియా వేదికగా తన పై చేసిన ఆరోపణలను,విష ప్రచారాన్ని పట్టభద్రులు నమ్మలేదని ఓటరు సైలెంట్ గాఓటు వేసి తన పని తాను చేసుకొని వెళ్లాడని తన గెలుపును జీర్ణించుకోలేని వారే ఓడిపోతున్నాడని, మూడో స్థానానికి వెళుతున్నాడని గ్లోబల్ ప్రచారానికి తెర లేపారని మండిపడ్డారు. కోట్ల రూపాయలతో పట్టుపడ్డ.ప్రతిపక్షాలకంటే చేసింది నేరం కాదని తాను ఫోన్ లిఫ్ట్ చేయడని తన కళాశాలలో ఫీజులు తక్కువ చేయడని విష ప్రచారం చేస్తున్నారని అవన్నీ పట్టబద్రులు పట్టించుకోలేదని తన ప్రచారంలో అల్ఫోర్స్ కుటుంబ సభ్యులతో పాటు,కాంగ్రెస్ శ్రేణులు అంతా కష్టపడి తనకు మద్దతుగా నిలిచారని వారందరికీ తాను రుణపడి ఉంటానని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియాగాంధీకి విజయాన్ని బహుమతి ఇస్తానని వడిపించారు.

# రైతులకు భీమా కల్పించలేని వ్యవసాయ కమిషనర్ ను తొలగించాలి:బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

కరీంనగర్, మార్చి 01(భారత శక్తి):ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన చొప్పదండి మండలం భూపలపట్నం గ్రామానికి చెందిన రైతు గుజ్జుం దేవేందర్ రెడ్డి కి ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ తో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు గుర్రం దేవేందర్ రెడ్డి కి 2022 లోనే పట్టాదారు పాస్ బుక్ జారీ అయినప్పటికీ రైతు బీమా పథకంలో అతని పేరు నమోదు కాలేదని , ఇన్నేళ్లుగా అతని పేరు బీమా పథకంలో నమోదు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. బీమా లేని కారణంగా మృతుడు దేవేందర్ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందన్నారు. ఆపదలో రైతు కుటుంబాలను ఆదుకునేందుకు ఉద్దేశించిన రైతు భీమా పథకం పరిహారం అందక నేడు అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుందన్నారు. రైతు భీమా నమోదు చేయించని సంబంధిత అధికారుల, ప్రభుత్వ వైఫల్యానికి భాధ్యత వహించి చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం రైతు కుటుంబానికి ఐదులక్షల ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హత కలిగి రైతు బీమా లో నమోదు చేయించబడని రైతుల సంఖ్య ఏడున్నర లక్షలు గా ఉందని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయన్నారు. తెలంగాణ పల్లెల్లో ప్రతి గ్రామంలో సుమారు 50 నుంచి 100 మంది రైతులు రైతు బీమా పథకంలో నమోదు చేయబడలేదన్నారు. ఇలాంటి రైతులకు బీమా లేని కారణంగా ఆకస్మాత్తుగా ఏదైనా ప్రమాదంలో చిక్కుకుంటే వాళ్ల కుటుంబాలకు ధిక్కెవరని ఆయన ప్రశ్నించారు. బడ్జెట్లో రైతు బీమాకు డబ్బులు కేటాయించామని గొప్పలు చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం ఆచరణలో అర్హత ఉన్న రైతులను కూడా నమోదు చేయడంలో అశ్రద్ధ , నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు . రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఏడున్నర లక్షల మంది రైతులను బీమా పథకంలో నమోదు చేయించకుండా వ్యవసాయ శాఖ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, దీనికి బాధ్యత వహిస్తూ తెలంగాణ వ్యవసాయ కమిషనర్ ని వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయ శాఖ పనితీరు పట్ల అశ్రద్ధను చూపుతున్న ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తొట్ల తిరుపతి గుడిపాక సురేష్, మాజీ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య ,భూపాలపట్నం మాజీ ఉపసర్పంచ్ బైరగొని కిట్టు గౌడ్ , నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య , ఉకంటి నరసింహారెడ్డి, దామెర మధుసూదన్ రెడ్డి ,వెంకటేష్ అఖిల్ గాండ్ల వేణు గోపాల్ ,గోపు వెంకట్ రెడ్డి , శంకర్, దూస చిరంజీవి, టంగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీ జూనియర్ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి:గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భీమా సాహెబ్



కరీంనగర్, మార్చి 01(భారత శక్తి):ఇంటర్ విద్యార్థిని చితకబాదిన కళాశాల సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకొని యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోడా మోహన్ నాయక్, బీమా సాహెబ్ డిమాండ్ చేశారు. స్థానిక సాలెహనగర్ ట్రినిటీ బాయ్స్ క్యాంపస్ లో తరుణ్ అనే విద్యార్థి సీఈసీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. అతనికి ఆ కళాశాల పీఈటీ, ప్రిన్సిపాల్ చితకబాదిన సంఘటన సరైంది కాదన్నారు.. ట్రినిటీ కళాశాల యాజమాన్యం విద్యను వ్యాపారంగా చేస్తూ విద్యార్థులను విద్యను అందించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. విద్యార్థులను విద్యాబుద్ధి చెప్పే గురువులే విద్యార్థులను చితక బాదడం సిగ్గుచేటు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.. కళాశాలలో భోజన సౌకర్యం కూడా సరిగా లేదని వారు ఇప్పటివరకు కళాశాలలో ఇంటర్మీడియట్ అధికారులు కలెక్టర్లు ఉన్నత స్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడం వల్ల ఈలాంటి సంఘటనలు జరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.. వారు. విద్యార్థులకు విద్యను అందించడంలో పూర్తిగా విఫలమైన కళాశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకొని కళాశాల అనుమతులను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు .కళాశాలను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర లక్షల్లో ఫీజులు దోపిడీ చేస్తున్నారని వారు అడ్మిషన్ పేరుతో బుక్స్ ల పేరుతో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యం కనీసం విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పకపోవడం చాలా సిగ్గుచేటువని వారు తెలిపారు. కళాశాల వారు కళాశాలలను తనిఖీలు నిర్వహించకపోవడం వల్ల కేవలం డబ్బులు సంపాదించాలనే దృక్పథంతో కళాశాలను నడుపుతున్నారని అన్నారు. వారు ఇప్పటికైనా విద్యార్థిని చితకబాదిన వారి పై శాఖ పరమైన చర్యలు తీసుకొని యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు..కళాశాల అనుమతిని తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా భోజనశాలను ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని నాణ్యత గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులపై ఉందని వారు తెలియజేశారు. ఇప్పటికైనా గౌరవ కలెక్టర్ తక్షణమే స్పందించి జరిగిన సంఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు లేని పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు.

::డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తాం::

ఇంటర్ విద్యార్థిని చితకబాదిన ట్రినిటీ కళాశాల సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకొని యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడుతామని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి హెచ్చరించారు. నగరంలోనీ సాలెనగర్ ట్రినిటీ బాయ్స్ క్యాంపస్ లో తరుణ్ అనే విద్యార్థి సీఈసీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు అతనికి ఆ కళాశాల పిటి మరియు ప్రిన్సిపాల్ చితకబాదిన సంఘటన డివైఎఫ్ఐ నాయకులకు తెలిసిన అనంతరం డివైఎఫ్ఐ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేష్ పటేల్ తిరుపతి ఆధ్వర్యంలో కళాశాలను సందదర్శించి విద్యార్థిని పరామర్శించి అక్కడ ఉన్న ప్రిన్సిపాల్ రాంబాబును కలిసి జరిగిన సంఘటన గురించి తెలుసుకొని అనంతరం గేటు ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నరేష్ తిరుపతి మాట్లాడుతూ ట్రినిటీ కళాశాల యాజమాన్యం విద్యను వ్యాపారంగా చేస్తూ విద్యార్థులను విద్యను అందించడంలో పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. విద్యార్థులను విద్యాబుద్ధి చెప్పే గురువులే విద్యార్థులను చితక బాదడం సిగ్గుచేటు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థికి క్రమశిక్షణ లేదని శతక భాదమని ప్రిన్సిపాల్ తెలియజేయడం పిల్లలకు ఎలాంటి క్రమశిక్షణ నేర్పిస్తున్నారో ప్రిన్సిపాల్ చెప్పే విధానం బట్టి అర్థమవుతుందని వారు అన్నారు. కళాశాలలో భోజన సౌకర్యం కూడా సరిగా లేదని వారు ఇప్పటివరకు కళాశాలలో ఇంటర్మీడియట్ అధికారులు కలెక్టర్లు ఉన్నత స్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడం వల్ల ఈలాంటి సంఘటనలు జరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తరుణ్ చేయి వీపు పైన బలమైన గాయాలు అయ్యాయని వారు అన్నారు. చితకబాదిన విద్యార్థికి తర్వాత రోజున హాస్పిటల్ చేర్పించి చికిత్స అందించారని ప్రిన్సిపాల్ తెలిపారని వారు అన్నారు. వారు. విద్యార్థులకు విద్యను అందించడంలో పూర్తిగా విఫలమైన కళాశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకొని కళాశాల అనుమతులను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు .కళాశాలను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర లక్షల్లో ఫీజులు దోపిడీ చేస్తున్నారని వారు అడ్మిషన్ పేరుతో బుక్స్ ల పేరుతో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యం కనీసం విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పకపోవడం చాలా సిగ్గుచేటువని వారు తెలిపారు. కళాశాల చైర్మన్ కళాశాలలను తనిఖీలు నిర్వహించకపోవడం వల్ల కేవలం డబ్బులు సంపాదించాలనే దృక్పథంతో కళాశాలను నడుపుతున్నారని అన్నారు. వారు ఇప్పటికైనా విద్యార్థిని చితకబాదిన పీడీ సంజీవ్ ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి పై శాఖ పరమైన చర్యలు తీసుకొని యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ కళాశాల అనుమతిని తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా భోజనశాలను ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని అనుమతులు ఉన్నాయా లేదా తెలుసుకోవాల్సిన బాధ్యత ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులపై ఉందని వారు తెలియజేశారు. ఇప్పటికైనా గౌరవ కలెక్టర్ తక్షణమే స్పందించి జరిగిన సంఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు లేని పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్ సింహాద్రి అరవింద్ రాజేష్ శివ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ హైదరాబాద్ పరుగులు

హైదరాబాద్, మార్చి 1,

రైజింగ్ తెలంగాణ పేరుతో రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. మరో భారీ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ప్రస్తుత రింగ్ రోడ్డు నుంచి త్వరలోనే నిర్మించనున్న రీజినల్ రింగ్ రోడ్డుకు అనుసందానంగా దాదాపు.. 41.5 కివిూ మేర నిర్మించనున్నారు. దీనికి దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా పేరును పెట్టాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా రూ.4.030 కోట్ల మేర ఖర్చు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అంచనాలు రూపొందించగా.. హైదరాబాద్ నగరాన్ని దక్షిణం వైపు విస్తరించాలన్న రేవంత్ ఆలోచనలకు ఈ ప్రాజెక్టు కీలకంగా పని చేస్తుందని అంటున్నారు.హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా రూపొందించాలనే ప్రణాళికల్లో నుంచి పుట్టుకు వచ్చిన ఫూచర్ సిటీ నిర్మాణంతో పాటుగా మహానగరాన్ని అన్ని వైపులా విస్తరించాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక. అందుకు తగ్గట్టుగానే.. ఓవైపే నెలకొన్న పరిశ్రమలు, ఐటీ సెక్టార్ వంటి రంగాలను నగరం చుట్టూరా విస్తరించేందుకు.. ఫ్యూఛర్ సిటీని శంషాబాద్ వైపు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఆలోచనలకు కొనసాగింపుగా.. మరో భారీ గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణానికి రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపారు. ఇందులో భాగంగా.. ప్రస్తుతం నగరం చుట్టూ ఉన్న రీజినల్ రింగ్ రోడ్డు రావిర్యాల ఇంటర్ ఛేంజ్ నుంచి ఆమన్ గల్ దగ్గర ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు వరకు దాదాపు 41.05 కి.మీ మేర నిర్మించనున్నారు. ఓఆర్ఆర్ ? ఆర్ఆర్ఆర్ మధ్య అనుసంధానంగా ఈ నూతన హైవే ఉండాలన్నది సర్కార్ ఆలోచనగా కనిపిస్తోందిప్రస్తుత మహానగరానికి ఓఆర్ఆర్ బాటలు వేస్తే.. భవిష్యత్ విశ్వనగర ఆవిష్కరణలో ఆర్ఆర్ఆర్ కీలక పాత్ర పోషిస్తుందన్నది తెలంగాణ ప్రభుత్వ ఆలోచన. అందులో భాగంగానే.. నిర్మించ తలపెట్టిన ఫ్యూచర్ సిటీ, ఆదిభట్ల వంటి కీలక ప్రాంతాల నుంచి ఆమన్ గల్, దాని సమీప ప్రాంతాలకు రవాణాను సులభతరం చేయొచ్చని భావిస్తున్నారు. రేవంత్ రెడ్డి కలల ప్రాజెక్టు అయిన ఫ్యూచర్ సిటీకి సకల సౌకర్యాలు, అన్ని వైపుల నుంచి ప్రయాణ మార్గాల్ని అనుసంధానించేందుకు.. ఈ రహదారి నిర్మించాలని ఆలోచిస్తున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతల్ని రేవంత్ సర్కార్.. హైదరాబాదా మెట్రో డెవలప్ మెంట్ అథారిటీ , హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ లకు అప్పగించారు.రేవంత్ సర్కార్ యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని తలపెడుతున్న ఈ ప్రాజెక్టు కోసం ఫిబ్రవరి 28 నుంచి ఊఓఆం బిడ్లు ఆహ్వానించనున్నట్లు తెలిపింది. ఈ భారీ ప్రాజెక్టు నిర్మించేందుకు అర్హులైన బిడ్డర్లు, ఏజెన్సీలు కొటేషన్లు సమర్పించాలని కోరారు. కాగా.. ఈ రతన్ టాటా రేడియల్ రహదారిని రెండు ఫేజ్ లలో నిర్మించనున్నారు. ఇందులో మొదటి భాగాన్ని ఓఆర్ఆర్ దగ్గరి రావిర్యాల నుంచి మీర్ ఖాన్ పేట్ వరకు 19.2 కి.మీ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ.1,665 కోట్ల అంచనా వ్యయాన్ని ఖర్చు చేయనున్నారు.రెండో దశలో మీర్ ఖాన్ పేట నుంచి ఆమన్ గల్ దగ్గరి ప్రతిపాదిత ఆర్ఆర్ఆర్ రోడ్డు వరకు 22.30 కి.మీ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ. 2,365 కోట్లను వెచ్చించనున్నట్లు సమాచారం. రేవంత్ సర్కార్ తలపెట్టిన ఈ ప్రతిపాదత రహదారిని 6 లేన్లతో నిర్మించనుండగా.. ఇది ఇబ్రహీం పట్నం, మహేశ్వరం,కందుకూరర్, యాచారం, కడ్తాల్, అమన్ గల్ మండలాలతో పాటు రంగారెడ్డి జిల్లాలోని 14 గ్రామాల నుంచి వెళ్లనుంది.

# వైఎస్ఆర్ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, మార్చి, 01 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అన్ని ప్రాధాన్యత అంశాలలో వైఎస్ఆర్ జిల్లాను అగ్రభాగంలో నిలపాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ, వేసవిలో త్రాగునీటి సమస్యలు, నీటి ద్వారా సంభవించే వ్యాధుల పట్ల ముందస్తు చర్యలు, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎంఈ సర్వే, నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్కు, ఫీడర్ స్థాయి సోలరైజేషన్ పథకంకు భూమి కేటాయింపు.. తదితర అంశాలపై.. రాష్ట్ర పంచాయతీరాజ్ %డ% గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ కుమార్, రాష్ట్ర సమాచార %డ% పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లా తదితరులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ అదితి సింగ్ పాల్గొన్నారు. సీఎస్ విసి ముగిసిన అనంతరం.. జిల్లాలోని అన్ని మున్సిపల్ అధికారులు, ఎంపిడివోలతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి విసి ద్వారా సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అందించిన సూచనలను క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అన్ని ప్రాధాన్యత అంశాలలో వైఎస్ఆర్ జిల్లాను అగ్రభాగంలో నిలపాలని సూచించారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా ఈ నెలలోఎన్టీఆర్ పెన్షన్ భరోసా లబ్ది మొత్తాన్ని పంపిణీ చేసే సమయాన్ని ఉదయం 7 గంటల నుండి ప్రారంభించాలని సూచించారు. పెన్షన్లను పంపిణీ చేసే సిబ్బంది పెన్షనర్ల పట్ల గౌరవంగా చిన్న చూపు లేకుండా నడుచుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా పెన్షనర్ల దగ్గర డబ్బులు వసూలు చేయరాదని పెన్షన్ పంపిణీ సిబ్బందికి హెచ్చరికలు జారీ చేశారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని హడావిడిగా చేయకుండా ఉపాధి పనులు, ఇతర వ్యవసాయ పనులకు వెళ్ళేవారిని దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యతతో పెన్షన్ లసంపంపిణీ చేయాలన్నారు. పెన్షన్ ఇచ్చే ముందు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఒక ఆడియోను లబ్ధిదారులకు ఖచ్చితంగా వినిపించాలన్నారు. జిల్లాలో ఎక్కడా భూగర్భ జలాలు అడుగంటిన పరిస్థితులు లేవని, అన్ని జలాశయాలు నుండి నీరు పుష్కలంగా అందే అవకాశాలు ఉన్నాయన్నారు. వేసవిలో ఎక్కడా కూడా నీటి ఎద్దడి ఎదురయ్యే పరిస్థితులు లేవన్నారు. అయినప్పటికీ కూడా జిల్లాలో ఏ కుగ్రామంలో కూడా తాగునీటి కొరత రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అంతే కాకుండా కేవలం తాగునీరు అందించడమే కాకుండా సురక్షితమైన నీటిని అందివ్వడం కూడా అంతే ముఖ్యం అన్నారు. ఎక్కడైనా తాగునీరు కలుషితం అయిన కేసులు నమోదైతే సంబంధిత మున్సిపల్, పంచాయతీ అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని పంచాయతీ, మున్సిపాలిటీలలో ప్రతి రోజు తాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో జరుగుతున్న పి-4 సర్వేని వేగవంతం చేయాలన్నారు. ఇంకా కొన్ని మండలాల్లో పీపుల్ సర్వే పూర్తి కాలేదని నిర్ణీత గడువులోగా అన్ని మండలాల్లో మార్చి 2వ తేదీ లోపు సంపూర్తి చేయాలన్నారు. సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ అంశంలో జిల్లాలో పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే జిల్లాలో కొనసాగుతున్న ఎమ్ఎస్ఎంఈ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న వాటిని ఉపయోగంలో తీసుకురావాలని, ఆయా సెంటర్లలో విద్యుత్తు, నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. వివిధ సంస్థల్లో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న జిల్లాకు సంబంధించిన ఉద్యోగుల డేటా సర్వేను పారదర్శకంగా ఖచ్చితంగా నిర్వహించాలని జిఎస్ డబ్ల్యుఎస్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బోర్డు మీటింగ్ హాలు నుండి కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, సిపిఓ హజరతయ్య, డిపిఓ రాజ్యలక్ష్మి, డిఆర్డీఏ, డ్వామా పిడిలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, పరిశ్రమల శాఖ జీఎం చంద్ బాషా తదితరులు హాజరవ్వగా ఆయా మండలాలు, మున్సిపాలిటీ ల నుండి మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు తదితరులు హాజరయ్యారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి




సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, మార్చి 01:విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు.సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియం సమీపంలోని శివాజీ నగర్ లో ఉన్న షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం రాత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో కిచెన్ షెడ్డును, డైనింగ్ హాల్ను, స్టోర్ రూమ్ లో నిత్యవసర వస్తువులను పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున చదువుపై విద్యార్థులు దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ నిలిపివేయాలని ఎంపీ రఘునందన్ రావుకు వినతి



గుమ్మడిదల(సంగారెడ్డి )భారత శక్తి ప్రతినిధి, మార్చి 01: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారా నగర్ లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ ను తొలగించాలని కోరుతూ రైతు జేఏసీ అధ్యక్షులు చిమ్ముల జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు మెదక్ పార్లమెంట సభ్యుడు రఘునందన్ రావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ వల్ల గుమ్మడిదల, నర్సాపూర్, శివంపేట్ మండలాల్లోని 74 గ్రామాల ప్రజల ఆరోగ్యానికి, జీవనోపాధికి ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

నర్సాపూర్ అడవి నష్టపోవడంతో వన్యప్రాణులు ప్రమాదంలో పడే అవకాశం ఉందని తెలిపారు. డంపింగ్ యార్డ్ వ్యర్థజలాలు రాయారావు చెరువు సహా 20 చెరువులను కలుషితం చేసే ప్రమాదం ఉందని, దీని ప్రభావం వ్యవసాయం, పాల ఉత్పత్తిపై పడుతుందని అన్నారు. దీంతో హైదరాబాద్‌కు సరఫరా అవుతున్న పాలు, కూరగాయల గుణనిలువ దెబ్బతిని ప్రజారోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని తెలిపారు. వ్యవసాయంపై ఆధారితపడి జీవనం సాగిస్తున్న తమ బ్రతుకులను ఆగం చేయొద్దని కోరారు. ఈ డంపింగ్ యార్డ్‌ను తక్షణమే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని రైతు జేఏసీ తరఫున ఎంపీ రఘునందన్ రావును కోరారు.

# చార్లెట్ హోం ఆనాధ పిల్లల ఆశ్రమం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు కు జన్మదిన శుభాకాంక్షలు

**సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్**




సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) మార్చి 01:సూర్యాపేట పట్టణ కేంద్రం 4వ వార్డు రామకోటి తండా నందు చార్లెట్ హోం ఆనాధ పిల్లల ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు పుట్టినరోజు సందర్భంగా శనివారం సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్, చివ్వేంల మండల పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. గుగులోతు బాలాజీ నాయక్ తో కలిసి పూల బొకే అందజేసి శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎంతో మంది ఆనాధ పిల్లలను చేరదీసి నిస్వార్థ సేవలు అందిస్తూ మానవ సేవయే మాధవ సేవగా నిరంతరం నిస్వార్థ ప్రేమను పంచుతూ పేద ఆడపిల్లలకు వివాహాలు చేస్తూ, వరద బాధితులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేస్తూ ప్రజల, మరియు ప్రభుత్వ మన్ననలు పొందుతున్నారు. చార్లెట్ హోం ఆనాధ ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు ఇంకా మరెన్నో జన్మదిన వేడుకలు యేసు క్రీస్తు దయవలన జరుపుకోవాలని వారి కోరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమం లో జాటోత్ దాసు నాయక్,జాటోత్ శంకర్ నాయక్ ఎల్ ఐ సి ఏజెంట్, దుర్గం హెప్సిబా,చార్లెట్ హోం డైరెక్టర్ జాటోత్ రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలి: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

**-నూతన దివ్యాంగులకు మీ సేవా ద్వారా యూ.డి.ఐ.డి. కార్డు దరఖాస్తు**

**-సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులకు డి.ఆర్.డి.ఓ. లు యూ.డి.ఐ.డి. జనరేట్ చేయాలి**

**-యూ.డి.ఐ.డి. కార్డులు దివ్యాంగులకు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉపయోగ పడతాయి**



ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), మార్చ్ 01:ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి. నెంబర్ జనరేట్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శనివారం రాష్ట్ర సెర్ప్ సి.ఈ.ఓ. డి. దివ్య సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిజెబిలిటి ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డు జారీ ప్రక్రియ, తీసుకోవాల్సిన చర్యలు, సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటుకు ప్రణాళికలు, తదితర అంశాలపై చర్చించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. వీడియో సమావేశం అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులతో మాట్లాడుతూ, జిల్లా ఆసుపత్రి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయ పరిధిలో పనిచేసే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, మీసేవా కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, సీసీ లకు ఎంపీడీఓలకు, ఏపిఎం, సంబంధిత అధికారులకు యూ.డి.ఐ.డి. దరఖాస్తుల నమోదుపై అవగాహన, శిక్షణ అందించాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి, గ్రామీణ అభివృద్ధి అధికారి సంయుక్తంగా ప్లాన్ చేస్తూ ఈ శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిజెబిలిటి ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుందని, ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని తెలుపుతూ, వీటిపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారికి తెలిపారు. సదరం సర్టిఫికెట్ నుంచి యూ.డి.ఐ.డి. కార్డ్ జనరేట్ చేసిన తర్వాత యూ.డి.ఐ.డి. కార్డు చేరని దివ్యాంగులు ఎవరైనా ఉంటే సదరు వివరాలు సేకరించి రిపోర్ట్ చేయాలని అన్నారు. యూ.డి.ఐ.డి. కార్డ్ పై వైద్యులకు కూడా అవగాహన కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ. డిజెబిలిటి నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు ఏర్పాటు సందర్భంగా దివ్యాంగులకు కుర్చీలు, త్రాగు నీరు వంటి వసతులు కల్పించాలని అన్నారు. ఆసుపత్రులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నూతనంగా అవసరమైన ప్రతిపాదనలు అందజేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి దివ్యాంగుడి యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి. పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు



సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డుల కోసం మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడిఐడి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28, 2025 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్లతో చేయూత పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసే సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి. జనరేట్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా డిఆర్డివో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బైంసా ఆరాధనా హాస్పిటల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు:డాక్టర్. స్నేహ రెడ్డి, స్త్రీ వైద్య నిపుణులు.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి01: నిర్మల్ జిల్లా బైంసా పట్టణములో అన్ని వసతులతో (సౌకర్యాలతో) కూడిన ఏకైక హాస్పిటల్ ఆరాధన హాస్పిటల్ లో డాక్టర్. స్నేహ రెడ్డి (స్త్రీ వైద్య నిపుణులు) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. డాక్టర్ స్నేహ రెడ్డి మాట్లాడుతూ




ఆరాధన హాస్పిటల్లో"అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు మరియు ఎల్లప్పుడూ, మహిళల ఆరోగ్యం, సమానత్వం మరియు సాధికారతకు ప్రాధాన్యత ఇద్దాం. అనే ఉద్దేశంతో ఆరాధన హాస్పిటల్లో ఇస్తున్న ఈ అవకాశాన్ని బైంసా పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. "ఆరోగ్యకరమైన మహిళలు = ఆరోగ్యకరమైన కుటుంబాలు = ఆరోగ్యకరమైన సమాజాలు"అని అన్నారు.

అదేవిధంగా ఆరాధన హాస్పిటల్లో ప్రత్యేక ఆఫర్ 1వ తేదీ శనివారం నుండి 8 వ మార్చి 2025 వరకు ఉంటుందని తెలిపారు.

1. ఉచిత కన్సల్టేషన్

2. అన్ని శస్త్రచికిత్సలపై 25శాతం తగ్గింపు ఉంటుందన్నారు.

ప్రత్యేక మహిళా ఆరోగ్య ప్యాకేజీ ఏ రూ. 999 మాత్రమే (1- 8 వ మార్చ్ వరకు)

ఫోన్ నెంబర్ : 8185014140 కు సంప్రదించాలని తెలిపారు.

ప్యాకేజీతో సహా..

1. ఉచిత గైనకాలజికల్ కన్సల్టేషన్,2.%ూూ% స్మెర్ టెస్ట్

3. %ఖ+% - పెల్విస్ %డ% బ్రెస్ట్,4. రక్త పరీక్షలు - థైరాయిడ్ ప్రొఫైల్, %ంద్మ1జ, జద్మ,ఞు=,=దీూ,ా%. క్రియాటినిన్, క్యూ,5. %శ% - రే,6. క్యాన్సర్ స్క్రీనింగ్ అందుబాటులో ఉన్న సేవలు, సాధారణ డెలివరీ

-సిజేరియన్ విభాగం-అన్ని రకాల గర్భాశయ శస్త్రచికిత్స- వంధ్యత్వం- కౌమార ఆరోగ్యం-బహిష్టు %డ% మెనోపాజ్ సంబంధిత సమస్యలు

- లాపరోస్కోపిక్ గైనే శస్త్రచికిత్సలు మరియు మొదలగు వైద్య సేవలో అందుబాటులో ఉంటాయని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ స్నేహ రెడ్డి అన్నారు.

# దివ్యాంగులకు యూడిఐడి నెంబర్ జనరేట్ చేయాలి:సెర్ప్ సిఈఓ దివ్యదేవరాజన్

## విడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





కరీంనగర్, మార్చి 01(భారత శక్తి):ప్రతి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలని సెర్ఫ్ సీఈవో దివ్యదేవరాజన్ అన్నారు. శనివారం సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. సెర్ఫ్ సి ఈ ఓ మాట్లాడుతూ దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరన్ సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీ కు బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్యశాతం తో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి అడ్రస్ కు అందుతుందని ఆమె తెలిపారు. అంధులకు విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూ.డి.ఐ.డి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28 వరకు జారీ చేసిన సదరన్ సర్టిఫికెట్లతో చేయుట పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు , సీసీలకు ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూ.డి.ఐ.డి దరఖాస్తుల నమోదు పై అవగాహన శిక్షణ అందించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వస్తువులు కల్పించాలని అన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాదనలు అందజేయాలని ఆమె కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరేట్ చేయాలని అన్నారు. ప్రధానమంత్రి కుసుం పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలలో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేసే విధంగా డి.పి.ఆర్.లను తయారు చేయాలని సి ఈ ఓ సూచించారు. వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులు, ప్రధానమంత్రి కుసం పథకం వినియోగించుకొని రైతులు మహిళా సంఘాల ద్వారా నడిపేలా చిన్న చిన్న సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ శ్రీధర్, సిడిపిఓ శ్రీమతి పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు ఎప్పుడు?: వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్

కరీంనగర్, మార్చి 01(భారత శక్తి):కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడిచిపోయిన ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తానన్న హామీ ఇంకెప్పుడు అమలు చేస్తారని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ముకుందలాల్ మిశ్రాభవన్ లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు పదిహేను వేల రూపాయలు ఇస్తానని అదేవిధంగా ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఇస్తామని ఇప్పుడున్న పెన్షన్ను పెంచి 4000 రూపాయలు ఇస్తానని , ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా దాటవేస్తుంది. ఇది నిరుపేదలను వహించడమే అవుతుందని అన్నారు అదేవిధంగా ఉపాధిహామీ కార్మికులకు రావాల్సిన 1000 కోట్ల రూపాయలు కోసం కేంద్ర



ప్రభుత్వం పైన ఎటువంటి ఒత్తిడి తీసుకురావడం లేదు నిరుపేదలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు ఇప్పటికైనా వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి అజయ్, ఉపాధ్యక్షులు మాతంగి శంకర్, ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు, సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పవిత్రమైన రంజాన్ మాసం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా బ్యూరో( భారత శక్తి) మార్చి 01:పవిత్రమైన రంజాన్ మాసం ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో రంజాన్ మాసం ఏర్పాట్లు పై అధికారులతో, ముస్లిం మత పెద్దలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముస్లిం మతపెద్దలకి, ప్రజలకి ముందుగా రంజాన్ మాస శుభాకాంక్షలు తెలుపుతూ మార్చి 2 నుండి మొదలయ్యే రంజాన్ మాసం లో ఉపవాసం చేయుటకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మినహాయింపు ఇవ్వాలని అధికారులకి సూచించారు.పండుగ రోజు పాలు ఎక్కువ సరఫరా చేయాలని,షాప్స్,హోటల్స్ ఎక్కువ సేపు ఓపెన్ చేసేందుకు మున్సిపల్,లేబర్, పోలీస్ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు.వార్డులలో, గ్రామాలలో త్రాగునీరు ఎక్కువ సరఫరా చేయాలని అవసరం ఉన్న చోట ట్యాంకర్ల సహాయం ద్వారా నీరు సరఫరా చేయాలని తెలిపారు.విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం సరఫరా చేయాలని, అప్రోచ్ రోడ్లకి గుంటలు ఉంటే పుడ్చాలని సూచించారు.ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలుకాపాడుకొనుటకు , ట్రాఫిక్ నియంత్రణ కొరకు పోలీస్ శాఖ అధికారులు పకడ్బ%శీ%ది బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.పవిత్రమైన రంజాన్ మాసంలో పేదవారికి ధానధర్మాలు,సేవ చేయాలని గంగ జమునా తెహజీబ్ లాగా హిందూ ముస్లిం సోదరులు కలిసి మెలిసి పవిత్రమైన రంజాన్ మాసం సోదరభావంతో జరుపుకునేలా మత పెద్దలు, శాంతి (పీస్ )కమిటీ సభ్యులు సహకరించాలని కోరినారు. తదుపరి ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ



సందర్భంగా ప్రతి గ్రామంలో, మున్సిపల్ వార్డు లలో మసీదు,ఈద్గాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని, మురికి కాల్వలలో ఉన్న చెత్త తొలగించి దోమలు లేకుండా స్ప్రే చేయాలని, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, వీధి దీపాలు వెలిగేలా చూడాలని, అధికారులకి సూచించారు. ముస్లిం ఉద్యోగులు రంజాన్ మాసం

కబరస్థాన్ లో పిచ్చి చెట్లు తీపించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమావేశం లో అదనపు ఎస్పీ నాగేశ్వరావు, జిల్లా మైనార్టీ అధికారి జగదీశ్వర్ రెడ్డి, డి యం హెచ్ ఓ కోటాచలం, ఆర్డీఓ లు వేణుమాధవ రావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, డిఎస్పీ రవి, మున్సిపల్ కమిషనర్లు, మత పెద్దలు, ఇమామ్ లు,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి అండగా నిలిచిన బండి సదానందం యాదవ్



మందమర్రి టౌన్ మార్చి 01భారతశక్తి):కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, అఖిల భారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ మానవత్వానికి ప్రతీకగా నిలిచారు.కోటపల్లి మండలం జనగామ గ్రామానికి చెందిన కుకట్ల పోశం మల్లీశ్వరి, కుటుంబాన్ని పోషించేందుకు మందమర్రిలోని ఇందు గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కష్టపడి పనిచేస్తున్నారు. ఆమె కుమార్తె అంజలి వివాహం ఈ నెల 9న జరగనుండగా, పెళ్లి ఖర్చులను ఎలా సమకూర్చుకోవాలనే ఆందోళనతో బాధపడుతున్నారనే విషయం తెలుసుకున్న బండి సదానందం యాదవ్, సహాయ హస్తం అందించేందుకు ముందుకొచ్చారు. తన స్వగృహంలో మల్లీశ్వరి దంపతులకు రూ. 50,000 నగదు మరియు పెళ్లి బట్టలు అందజేశారు. కాబోయే వధువు అంజలిని తన కుటుంబ సభ్యులా భావించి, ప్రేమతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కూకట్ల పోషం మల్లేశ్వరి దంపతులు బండి సదానందం యాదవ్ చేసిన సహాయం మరువలేనిదని కృతజ్ఞతలు తెలియజేశారు.

# అమరవీరులకు శ్రద్ధాంజలి

మందమర్రి టౌన్, మార్చి 01,(భారత శక్తి): ఎస్సీ వర్గీకరణ ఉద్యమం జరుగుతున్న సమయంలో అసువులు బాసిఅమరులైన ఎమ్మార్పీఎస్ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరు సమ్మయ్య మాదిగ మండల ఇన్చార్జి సారంగం లు మాట్లాడుతూ గత కొన్ని నేలగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమాల్లో అమరులైన మాదిగ సోదరులందరికీ నివాళులర్పించారు మందమర్రిలో పెరిక నరసయ్య గిన్నారపు రవి తదితరులు అమరులయ్యారని వారి పోరాటాలు చిరకాలం గుర్తు ఉంటాయని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్నూరు సమ్మయ్య జిల్లా అధ్యక్షుడు, మండలి ఇన్చార్జి జీడి సారంగం,మందమర్రి పట్టణ అధ్యక్షుడు చిలుముల రాజ్ కుమార్, విహెచ్ పిఎస్ టౌన్ అధ్యక్షుడు రామ్ శ్రీనివాస్,మందమర్రి మండల



ప్రధాన కార్యదర్శి తైదల జంపయ్య,సప్పిడి శ్రీనివాస్,రత్నం మొగిలి వేల్పుల మధురయ్య, కాపల్లి కుమార్ వేల్పుల రాజారాం,నంది పాట రవి కన్నూరి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలను ప్రత్యేక తనిఖీలు:జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ



కరీంనగర్,మార్చి 01(భారత శక్తి):గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం %-% 1994 పరిధిలోని జిల్లా సలహా కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ కె. వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది. శనివారం కమీషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలను ప్రత్యేక బృందం ద్వారా తనిఖీ చేస్తామని తెలిపారు. ప్రత్యేక బృందంలో గైనకాలజిస్ట్, ప్రోగ్రామ్ అధికారి, మహిళా తహశీల్దార్, మహిళా పోలీస్ అధికారి, సఖి కన్సల్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉంటారని చెప్పారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడూ స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన, చేయించుకున్న, అందుకు ప్రోత్సహించిన వారికి చట్ట ప్రకారం మూడు సంవత్సరాల వరకు జైల్ శిక్ష, పది వేల రూపాయల జరిమానా విధించబడుతుందని, అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్కాన్నింగ్ కేంద్రాలలో కచ్చితంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ధరల పట్టిక, సరైన రికార్డుల నిర్వహణ ఉండాలని, ప్రతి నెల జరిగే స్కానింగ్ వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరమని, పుట్టబోయే బిడ్డ ఆడ, మగ అని చెప్పకూడదని బోర్డులు స్కానింగ్ కేంద్రాలలో ప్రదర్శించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను కూడా పరిశీలించి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందో లేదో పరిశీలిస్తామని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గారు తెలిపారు. ఎక్కువగా అబార్షన్స్ జరిగే ఆసుపత్రులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, డ్రగ్ ఇన్ స్పెక్టర్ తో సమన్వయం చేసుకుంటూ అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ కె. వెంకటరమణ, డి.టి.సి.ఓ., డా. రవీందర్ రెడ్డి, పి.ఓ.డి.టి.టి., డా. ఉమాశ్రీ, డి.ఐ.ఓ., డా. సజీదా అతహరి, గైనకాలజిస్ట్, డా. కె. నిర్మల, పెడియాట్రీషన్ డా. కల్యాణి, రేడియాలజిస్ట్ డా. దివ్య, ప్రకృతి %చీ+ూ%, రమాదేవి, ప్రశాంత్ భువన్ %చీ+ూ%, సిస్టర్ సిరిల్, డీప్యూటీ.డిఎం%డ%హేఛ్.ఓ., డా. సుజాత, డా. సనా జవేరియా, రాజగోపాల్, విజయమణి, డి. లక్ష్మి, సఖి కన్సల్టెంట్, కైక, సయీద్ సబీర్, పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రం సందర్శించిన జిల్లా కలెక్టర్

కరీంనగర్, మార్చి 01(భారత శక్తి):కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో గల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం కేంద్రంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. కౌంటింగ్ పిజియన్ బాక్స్ లను, సిసి కెమెరాలని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 3 నుండి జరగబోయే కౌంటింగ్ కోసం మైక్రో అబ్జర్వర్లు, సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రాడ్యుయేట్ ఓట్ల కోసం మొత్తం 21 టేబుళ్లు, టీచర్స్ 14 టేబుల్లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి టేబుల్ వద్ద మైక్రో అబ్జర్వర్, సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు విధులు చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియకు సుదీర్ఘ సమయం పట్టే అవకాశం ఉన్నందున కౌంటింగ్ సిబ్బంది 3 షిఫ్ట్ లలో విధులు



నిర్వహిస్తారని వెల్లడించారు. ఈ సందర్శనలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణ్, ఆర్డీఓ మహేశ్వర్ పాల్గొన్నారు.

# బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి హుండీ లెక్కింపు



బీరంగూడ( సంగారెడ్డి )భారత శక్తి ప్రతినిధి, మార్చి 01: సంగారెడ్డి జిల్లా లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి హుండీలను శనివారం ఉత్సవాల ముఖ్య అధికారిని అన్నపూర్ణ,ఆలయ ఈవో శశిధర్ గుప్తా,దేవాలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణంలో లెక్కింపు చేపట్టారు.

నాలుగు రోజుల ఉత్సవాల హుండీలను సేవ టికెట్ల ద్వారా టెండర్ల ద్వారా ఆదాయం లెక్కించగా 47,99,283 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 10,10,982 రూపాయల ఆదాయం అదనంగా వచ్చిందని తెలిపారు.ఈ ఉత్సవాలకు సహకరించిన వివిధ శాఖల అధికారులకు భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు చంద్రశేఖర్,లక్ష్మికాంతరావు, మల్లేష్,మహిపాల్ రెడ్డి,దీపక్ గౌడ్,మహేష్ కుమార్,ఎల్లయ్య,శ్రీనివాస్,నిర్మల,అరుణదేవి ,ప్రహ్లాద్,ప్రధాన అర్చకులు,బిరాంగూడ శివాలయ సేవానమితి ఆనంద్,రామకోటేశ్వేర్ రావు,చలపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఐసీసీ రూల్స్.. భారత స్పిన్నర్ల ఆధిపత్యానికి గండి: అశ్విన్

వన్డేల్లో ఐసీసీ తీసుకొచ్చిన నిబంధనలతో స్పిన్నర్లకు ముప్పు వాటిల్లిందని భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ వ్యాఖ్యానించాడు. ఇప్పటికైనా ఆ రూల్స్‌ను తీసేయాలని.. లేకపోతే వన్డేల మనుగడ ప్రమాదంలో పడుతుందని అశ్విన్ ఆందోళన వ్యక్తంచేశాడు. తాజాగా జరుగుతోన్న ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచులపైనా అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.



"అఫ్గానిస్థాన్, ఇంగ్లండ్ మ్యాచ్‌కు ముందు నేను వన్డే ఫార్మాట్ గురించి కాస్త ఆందోళన పడ్డా. వన్డేల భవితవ్యం ఎలా ఉంటుందోనని ఆలోచించా. ఎందుకంటే టీ20లను చూసేందుకు ప్రేక్షకులు భారీగా వస్తున్నారు. నాలుగు గంటల్లోనే ఫలితం వచ్చేయడంతో చూసేందుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తారు. ఇటీవల టెస్టులకూ ప్రేక్షకాదరణ బాగుంది. అఫ్గానిస్థాన్ వంటి టీమ్‌ల దేశవాళీ క్రికెట్‌లో మార్పులు తీసుకొస్తే టెస్టులు మరింత ఆసక్తికరంగా మారతాయి" అని అశ్విన్ తెలిపాడు.

బ్యాటర్లకు అడ్వాంటేజ్..

"2013-14 సీజన్ వరకు వన్డేల్లో కేవలం ఒక్క బంతితోనే ఇన్నింగ్స్ ఆడించారు. ఎప్పుడైతే రెండు బంతులు వాడటంతోపాటు సర్కిల్ లోపల ఐదుగురు ఫీల్డర్లను అనుమతించారో.. అప్పటి నుంచి స్పిన్నర్ల ఆధిపత్యానికి ముప్పు వాటిల్లింది. మరీ ముఖ్యంగా భారత స్పిన్ ఆధిపత్యాన్ని నాశనం చేసేందుకే ఇలాంటి రూల్స్ తెచ్చినట్లు అనిపిస్తోందనేది నా వ్యక్తిగత అభిప్రాయం. ఆట పైనా తీవ్ర ప్రభావం పడింది. రివర్స్ స్వింగ్ కనుమరుగవుతోంది. ఇక ఫింగర్ స్పిన్నర్ల ప్రభావం కూడా తగ్గిపోతోంది" అని భారత మాజీ క్రికెటర్ వ్యాఖ్యానించాడు.

2027 వన్డే ప్రపంచకప్ నిర్వహణ కఠిన సవాలే

"దక్షిణాఫ్రికా వేదికగా 2027 వన్డే ప్రపంచ కప్ జరగనుంది. అయితే, దీనిని నిర్వహించడం ఐసీసీకి కఠిన సవాళ్లతో కూడుకున్నదే. వన్డే ఫార్మాట్‌కు ఇప్పుడు అసలు చోటు ఉందా? అనిపిస్తోంది. కానీ, అఫ్గానిస్థాన్ - ఇంగ్లండ్ మ్యాచ్ ముందు వరకు ఛాంపియన్స్ ట్రోఫీ పైన పెద్దగా ఆసక్తి లేకుండా పోయింది. కానీ, ఆ మ్యాచ్‌లో అఫ్గాన్ అద్భుతంగా పోరాడి విజయం సాధించి పోరును రసవత్తరంగా మార్చింది. మున్ముందు ఈ ఫార్మాట్‌కు భవిష్యత్తు ఉండాలంటే కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది" అని అశ్విన్ తెలిపాడు.

# సెమీస్‌లో భారత్ ప్రత్యర్థి ఎవరు? అఫ్గాన్‌కూ ఓ ఛాన్స్.. సమీకరణాలు ఇలా



ఛాంపియన్స్ ట్రోఫీ లో సెమీస్ బెర్తుల్లో మూడు ఖరారు అయిపోయాయి. గ్రూప్ నుంచి భారత్, న్యూజిలాండ్ జట్లు సెమీస్‌కు అర్హత సాధించాయి. గ్రూప్ స్టేజ్‌లో వీరి మధ్య ఆదివారం చివరి మ్యాచ్ జరగనుంది. ఇందులో గెలిచిన జట్టు అగ్రస్థానానికి చేరుకుంటుంది. మరోవైపు గ్రూవ్ లో ఆస్ట్రేలియా ఇప్పటికే సెమీఫైనల్‌కు చేరుకుంది. నెట్ రన్‌రేట్ ప్రకారం దక్షిణాఫ్రికా సెమీస్ బెర్తుకు చేరువగా ఉండగా.. అఫ్గానిస్థాన్ ఆ తర్వాత కాచుకుని ఉంది. ఇవాళ తన చివరి లీగ్ మ్యాచ్‌లో సఫారీ జట్టు ఇంగ్లండ్‌తో తలపడనుంది. భారత్‌ను సెమీస్‌లో ఢీకొట్టేదెవరనేది ఆదివారం తేలనుంది. ఆ ప్రత్యర్థి ఎవరో తెలుసుకోవాలంటే ఈ సమీకరణాలు అత్యంత కీలకం.

ప్రస్తుతం గ్రూప్ %దీ%లో ఆస్ట్రేలియా మూడు మ్యాచుల్లో ఒకటి గెలిచింది. మరో రెండు వర్షం కారణంగా రద్దయ్యాయి. దీంతో ఆసీస్ ఖాతాలో 4 పాయింట్లు ఉన్నాయి. సెమీస్‌కు చేరుకుంది.

దక్షిణాఫ్రికా (3 పాయింట్లు, ం2.140) రెండు మ్యాచుల్లో ఒకటి గెలిచింది. మరొకటి రద్దైంది. చివరి మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో తలపడనుంది. అఫ్గానిస్థాన్ (3 పాయింట్లు, - 0.990) ఒక మ్యాచ్‌లో గెలిచి, మరొక దాంట్లో ఓడింది. ఒక మ్యాచ్ రద్దైంది. నెట్‌రన్‌రేట్ పరంగా సఫారీ జట్టే ముందుంది.

ఒకవేళ చివరి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై ఇంగ్లండ్ విజయం సాధించిందనుకుందాం. అప్పుడు నెట్ రన్‌రేట్ కీలకం కానుంది. ఈ విషయంలో అఫ్గాన్ కంటే దక్షిణాఫ్రికా కిందికి వెళ్లాలంటే పెను సంచలనమే జరగాలి. తొలుత ఇంగ్లండ్ బ్యాటింగ్ చేసి 300ం స్కోరు రాబడితే.. దక్షిణాఫ్రికాను 207 పరుగుల తేడాతో ఓడించాలి. ఒకవేళ ఇంగ్లండ్ రెండోసారి బ్యాటింగ్ చేసినప్పుడు 300ం టార్గెట్‌ను 11.1 ఓవర్లలోనే ఛేదించాలి. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా గెలిస్తే మాత్రం ఈ సమీకరణాలతో పనే లేదు. నేరుగా అగ్రస్థానంతో సెమీస్‌కు చేరుతుంది.

ఇప్పుడు గ్రూవ్ %ూ%లో న్యూజిలాండ్, భారత్ చెరో నాలుగేసి పాయింట్లతో ఉన్నాయి. తమ ఆఖరి మ్యాచ్‌లో ఎవరు గెలిస్తే వారిదే తొలి స్థానం. ఆదివారం పోరులో కివీస్‌పై గెలిస్తే భారత్ టాప్‌లోకి దూసుకెళ్తుంది.

పైన పేర్కొన్న సఫారీ జట్టు అగ్రస్థానం, ఆసీస్ రెండో స్థానంతో సెమీస్‌లో అడుగుపెట్టాయనుకుందాం. అప్పుడు భారత్ %ఎం% ఆసీస్, న్యూజిలాండ్ %జం% దక్షిణాఫ్రికా తలపడే అవకాశాలు ఉంటాయి. భారత్, దక్షిణాఫ్రికా తమ చివరి లీగ్ మ్యాచుల్లో ఓడినా సెమీస్ ప్రత్యర్థుల్లో మార్పు ఉండదు.

ఒకవేళ కివీస్‌పై భారత్ గెలిచి.. ఇంగ్లండ్ చేతిలో దక్షిణాఫ్రికా ఓడిపోయిందనుకుందాం.. అప్పుడు సెమీస్‌లో సఫారీ జట్టుతో టీమ్‌ఇండియా తలపడుతుంది. న్యూజిలాండ్ - ఆస్ట్రేలియా రెండో సెమీఫైనల్‌లో ఆడతాయి. కివీస్ చేతిలో భారత్ ఓడి.. ఇంగ్లండ్‌పై దక్షిణాఫ్రికా గెలిచినా సెమీస్‌లోనూ ఇదే పోరు కొనసాగుతుంది.

దక్షిణాఫ్రికా సెమీస్‌కు చేరుకోకపోతే మాత్రం ఆ స్థానంలో అఫ్గానిస్థాన్ వచ్చేస్తుంది. అప్పుడు టీమ్‌ఇండియా అగ్రస్థానంలో ఉంటే అఫ్గాన్‌తోనే సెమీఫైనల్‌లో ఆడాల్సి ఉంటుంది. భారత్ రెండో స్థానానికి పరిమితమైతే మాత్రం ఆసీస్‌తో బరిలోకి దిగాల్సిన పరిస్థితి ఎదురైనా ఆశ్చర్యపోనక్కరలేదు.




# భారత సీనియర్ పేసర్‌కు గాయం.. న్యూజిలాండ్‌తో మ్యాచ్‌కు విశ్రాంతి?

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ లో భారత్ హవా కొనసాగుతోంది. వరుసగా రెండు మ్యాచ్‌లు గెలిచి సెమీస్‌కు దూసుకెళ్లింది. ఇక గ్రూవ్ స్టేజ్‌లో న్యూజిలాండ్‌తో టీమ్‌ఇండియా చివరి మ్యాచ్‌లో తలపడనుంది. ఆదివారం జరగనున్న ఈ పోరుకు సీనియర్ పేసర్ మహ్మద్ షమీ దూరమయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. తొడ కండరాలు పట్టేసిన సమస్యతో ఆయన బాధపడుతున్నట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. దీంతో అతడికి విశ్రాంతి ఇచ్చి యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం ఇస్తారని సమాచారం. ఆ తర్వాత కీలకమైన సెమీస్, ఫైనల్ మ్యాచుల నేపథ్యంలో షమీ విషయంలో రిస్క్ తీసుకోకూడదని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ప్రాక్టీస్ సెషన్‌లో అర్ష్‌దీప్ 13 ఓవర్లపాటు బౌలింగ్ చేయగా.. షమీ ఆరేడు ఓవర్లే వేశాడు. తక్కువ రనప్‌తోనే బౌలింగ్ చేశాడు. పాక్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ షమీ తొలి స్పెల్ అనంతరం ఫిజియోతో ట్రీట్‌మెంట్ తీసుకుని మరీ వచ్చిన సంగతి తెలిసిందే. అయితే, షమీని న్యూజిలాండ్‌తో మ్యాచ్‌కు దూరంగా ఉంచుతారా? లేదా? అనే దానిపై మేనేజ్‌మెంట్ నుంచి స్పష్టత రాలేదు.

ఆసీస్‌కు షాక్..

గ్రూవ్ %దీ% నుంచి ఇప్పటికే ఆస్ట్రేలియా సెమీస్‌కు దూసుకుపోయింది. అయితే, ఆ జట్టుకు షాక్ తప్పేలా లేదు. ఆసీస్ ఓపెనర్ మాథ్యూ షార్ట్ గాయపడినట్లు తెలుస్తోంది. అఫ్గానిస్థాన్‌తో ఆసీస్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దైన సంగతి తెలిసిందే. మోకాలి వద్ద నొప్పి కారణంగా అఫ్గాన్‌తో బ్యాటింగ్ సమయంలోనూ షార్ట్ ఇబ్బంది పడ్డాడు. దీంతో సెమీస్ నాటికి కోలుకుని రావడం కష్టమే. ఇదే విషయంపై ఆసీస్ కెప్టెన్ స్టీవ్ స్మిత్ స్పందించాడు. "షార్ట్ ఇబ్బంది పడుతున్నాడు. మ్యాచ్ తర్వాత కూడా నడవడంలో సౌకర్యవంతంగా అనిపించలేదు. మ్యాచ్‌ల మధ్య సమయం కూడా ఎక్కువగా లేదు. కాబట్టి, కోలుకుని రావడం తేలికేం కాదు'' అని స్మిత్ వెల్లడించాడు. ఒకవేళ షార్ట్ తదుపరి మ్యాచ్‌కు దూరమైతే అతడి స్థానంలో జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ బరిలోకి దిగే అవకాశం లేకపోలేదు. ఆరోన్ హార్డీ రూపంలో ఆల్‌రౌండర్‌ను పరిశీలించే ఛాన్స్ ఉంది.

## కేరళ పోరాడినా.. విదర్భకు ఆధిక్యం

నాగ్‌పుర్: విదర్భ, కేరళ జట్ల మధ్య రంజీ ట్రోఫీ ఫైనల్ హోరాహోరీగా సాగుతోంది. రెండు జట్లు నువ్వానేనా అన్నట్లు తలపడుతుండటంతో మ్యాచ్ ఉత్కంఠభరిత ముగింపు దిశగా పయనిస్తోంది. మొదటి మూడు రోజుల ఆటలో రెండు జట్లు దాదాపు సమానంగా పోరాడినా.. విదర్భకు 37 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. దీంతో చివరి రెండ్రోజుల ఆట కీలకంగా మారింది. రెండో ఇన్నింగ్స్‌లో ఎవరెలా ఆడతారన్న దానిపైనే మ్యాచ్ ఫలితం ఆధారపడి ఉంది. విదర్భ ఎడమచేతి వాటం స్పిన్నర్ దూబె రంజీ ట్రోఫీ చరిత్రలోనే ఒక సీజన్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 69 వికెట్లు పడగొట్టిన దూబె.. 2018-19 సీజన్‌లో అశుతోష్ అమన్ (68) పేరిట నమోదైన రికార్డును బద్దలుకొట్టాడు.

ఓవర్‌నైట్ స్కోరు 131/3తో శుక్రవారం ఉదయం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన కేరళ రోజంతా పోరాడింది. మూడో రోజు మ్యాచ్ నిలిచే సమయానికి 125 ఓవర్లలో 342 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ సచిన్ బేబీ (98బీ 235 బంతుల్లో 10ఐ4) అద్భుతమైన బ్యాటింగ్‌తో ఇన్నింగ్స్‌కు వెన్నుముకగా నిలిచాడు. ఆదిత్య సర్వాటె (79బీ 185 బంతుల్లోబీ 10ఐ4), సల్మాన్ నిజార్ (21), మహ్మద్ అజహరుద్దీన్ (34)లతో కలిసి విలువైన భాగస్వామ్యాలు నెలకొల్పిన అతడు.. జట్టును ఆధిక్యం దిశగా నడిపించాడు. అయితే సెంచరీకి రెండు పరుగుల దూరంలో ఉన్నప్పుడు ఏకాగ్రత కోల్పోయిన సచిన్.. భారీషాట్‌కు ప్రయత్నించి ఔటయ్యాడు. ఎడమచేతి వాటం స్పిన్నర్ పార్థ్ రెఖాడె (3/65) బౌలింగ్‌లో స్లాగ్ స్వీప్ ఆడిన సచిన్.. డీప్ మిడ్ వికెట్లో కరుణ్ నాయర్ చేతికి చిక్కాడు. ఆ సమయంలో మైదానంలో బౌండరీ లైన్ దగ్గర ఫీల్డింగ్ చేస్తున్న ఆటగాడు అతనొక్కడే. సచిన్ నిష్క్రమణ మ్యాచ్‌ను మలుపు తిప్పింది. విదర్భ స్కోరు (379)ను అందుకోడానికి మరో 55 దూరంలో ఉన్నప్పుడు సచిన్ ఔటవడం కేరళకు నష్టం చేసింది. 18 పరుగుల వ్యవధిలో కేరళ చివరి మూడు వికెట్లు కోల్పోయింది.



# పిచ్ రిపోర్ట్.. పెళ్లిలాంటిది: నెట్టింట హాట్‌టాపిక్‌గా అజయ్ జడేజా వ్యాఖ్యలు

భారత మాజీ క్రికెటర్ అజయ్ జడేజా ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారిపోయాడు. పిచ్ రిపోర్ట్‌కు సంబంధించి ఓ చిట్‌చాట్‌లో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అయిపోయాయి. భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ ఆ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ ఎందుకు ఇలా చేసినట్లు జడేజాను అడిగాడు. దానికి అజయ్ జడేజా క్లారిటీ ఇచ్చాడు.

భారత మాజీ క్రికెటర్ అజయ్ జడేజా, పాక్ మాజీ వసీమ్ అక్రమ్ ఓ క్రీడా ఛానల్‌లోని 'డ్రెస్సింగ్ రూమ్' షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజయ్ జడేజా మాట్లాడుతూ.. "ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరికీ వివాహమైంది. కాబట్టి, పిచ్ రిపోర్ట్ గురించి ఓ విషయం చెబుతున్నా. పిచ్ రిపోర్ట్ కూడా పెళ్లిలాంటిదే. ముందు ఒక విషయం చూస్తారు. ఆట ప్రారంభమయ్యే నాటికి పరిస్థితులు మారిపోతాయి. వాస్తవమేంటో ఆడేటప్పుడే తెలుస్తుంది" అని తెలిపాడు. ఈ వ్యాఖ్యలే ఇప్పుడు నెట్టింట దుమారానికి కారణమయ్యాయి. భార్యలను అలా పోల్చడం సరైంది కాదంటూ కామెంట్లు వచ్చాయి. దీంతో తాజాగా మరో ఎపిసోడ్‌లో జడేజాను దీనిపై క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ వివరణ అడిగాడు.

"అప్పుడు మేం పిచ్ పరిస్థితి గురించి చర్చిస్తున్నాం. పిచ్‌ను కప్పి ఉంచే హోవర్ కవర్ ఎలా పనిచేస్తుందనే దానిపైనా మాట్లాడుకున్నాం. పెళ్లిని కుదుర్చే క్రమంలో బంధువులు ఎలా ప్రవర్తిస్తారనేది ఉదాహరణగా చెప్పా. ఇక వివాహం తర్వాత కూడా వారు గమనిస్తూనే ఉంటారు. ఇది పురుషులు, స్త్రీలకు వర్తిస్తుంది. ఆ రోజు మహిళలను ఉద్దేశిస్తూ మాత్రమే సరదాగా చెప్పా. కానీ, అదే సూత్రం భర్తలకూ వర్తిస్తుందని కచ్చితంగా చెప్పగలను" అని జడేజా వివరణ ఇచ్చాడు.

# పాక్ కెప్టెన్ రిజ్వాన్ ఇంగ్లిష్‌పై యాంకర్ ఎగతాళి.. స్పందించిన నెటిజన్లు

పాకిస్థాన్ జట్టు సారథి మహ్మద్ రిజ్వాన్ ఇటీవల ఓ మీడియా సమావేశంలో మాట్లాడాడు. అందులో అతడు ఇంగ్లిష్ మాట్లాడిన విధానాన్ని ఉద్దేశిస్తూ ఆ దేశ టీవీ యాంకర్ తబీష్ హాష్మీ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారి తీశాయి. రిజ్వాన్ నైపుణ్యాలను ఎగతాళి చేసినట్లుగా వ్యాఖ్యానించారంటూ కొందరు అభిమానులు మండిపడ్డారు. "రిజ్వాన్ 25 కోట్ల మంది ప్రజల తరఫున ప్రాతినిధ్యం వహించారు. అతడు చూడడానికి మంచిగా, అనర్గళంగా మాట్లాడాలని, క్రికెట్‌లో ఉత్తమ ప్రదర్శన ఇవ్వాలని కోరుకుంటాం. ఇటీవల రిజ్వాన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడడం చూశాను. అయితే.. అతడు ఇంగ్లిష్‌లోనే మాట్లాడాలని నేను అనడం లేదు. కానీ, రిజ్వాన్ ఉర్దూలో చక్కగా మాట్లాడగలడు" అని యాంకర్ వ్యాఖ్యానించాడు. ఆయన వ్యాఖ్యలకు క్రికెటర్ అహ్మద్ షెజాద్ నవ్వారు. అందుకు సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరలయ్యాయి. దీనిపై స్పందించిన నెటిజన్లు.. 'మన దేశ జట్టు కెప్టెన్‌ను ఎగతాళి చేస్తారా..?'.. 'ఇలా కామెంట్ చేయడం సరైంది కాదు' అంటూ కొందరు పోస్టులు పెట్టారు. మరికొందరు యాంకర్ వ్యాఖ్యలకు మద్దతు తెలిపారు. ఇదిలా ఉండగా.. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు పేలవ ప్రదర్శన ఇచ్చింది. న్యూజిలాండ్, భారత్‌తో జరిగిన మ్యాచుల్లో పరాజయం పాలైన సంగతి తెలిసిందే.



# అర్ధరాత్రి 2 గంటల వరకు మెయిల్స్‌కు రిప్లై: తండ్రి గురించి ఆసక్తికర విషయం చెప్పిన ఆకాశ్

: నాన్న పనితీరు తనకెంతో స్ఫూర్తినిస్తుందని ముకేశ్ అంబానీ తనయుడు, రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ ఛైర్మన్ ఆకాశ్ అంబానీ వెల్లడించారు. ఈసందర్భంగా ఓ ఆసక్తికర విషయం వెల్లడించారు

"ఇప్పటికీ తనకొచ్చిన ప్రతీ మెయిల్‌కు సమాధానమిస్తారు. అందుకోసం అర్ధరాత్రి రెండు గంటల వరకు మేల్కొని ఉంటారు. నాలుగు దశాబ్దాలకు పైగా రిలయన్స్ అభివృద్ధి కోసం ఆయన పనిచేస్తూనే ఉన్నారు. ఇది 45వ ఏడాది. ఆ పనితీరే నాకు అత్యంత స్ఫూర్తినిస్తోంది" అని ముంబయి టెక్ వీక్ ఈవెంట్‌లో తన తండ్రి గురించి వెల్లడించారు.

"అమ్మ కూడా అంతే. తనకు, నాకు క్రికెట్ అంటే ఇష్టం. టీవీలో మ్యాచ్‌లు చూస్తుంటాం. కానీ తను చాలా చిన్నచిన్న విషయాలు కూడా గమనిస్తుంది. అవి నాకు ఆశ్చర్యమేస్తుంటాయి. అన్నింటికీ మించి ఇద్దరిలోని అంకితభావం మిక్కిలి స్ఫూర్తి కలిగిస్తుంటుంది" అని అన్నారు. కుటుంబమే తనకు వర్క్-లైఫ్ బ్యాలెన్స్ గురించి నేర్పిందన్నారు. జీవితంలో పని, కుటుంబం తనకు అతిపెద్ద ప్రాధాన్యతలని, ప్రతిఒక్కరూ తమ ప్రాధాన్యాలను తెలుసుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఒక ఉద్యోగి ఆఫీసులో పనిచేసే గంటల సంఖ్యను చూడనని, రోజువారీ పని నాణ్యతే తనకు ముఖ్యమని చెప్పారు.

ఈశా, శ్లోక గురించి ఏమన్నారంటే..?

"ఈశా, నేను కవలలం. అందుకే మా ఇద్దరి మధ్య క్లోజ్‌నెస్ ఎక్కువ. కుటుంబ విలువలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాం. నాకు ఇద్దరు పిల్లలు. వారితో గడిపేందుకు నా మనసు వెనక్కి లాగుతుంటుంది. శ్లోక భార్యగా రావడం నా అదృష్టం. ఆమె నన్ను ఎంతగానో అర్థం చేసుకుంటుంది" అని చెప్పారు. ఇదిలాఉంటే.. గత ఏడాది అంబానీ ఇంట వరుస వేడుకలు జరిగిన సంగతి తెలిసిందే. అప్పుడు వ్యాపార కార్యకలాపాలకు తాత్కాలిక విరామం ఇచ్చి, కుటుంబ సభ్యులంతా సందడి చేశారు.

టెక్ వీక్ ఈవెంట్‌లో ఆకాశ్ మాట్లాడుతూ.. కృత్రిమ మేధపై ముందుకువెళ్లేందుకు 1000 మంది డేటా సైంటిస్ట్‌లు, రీసెర్చర్‌లు, ఇంజినీర్‌లతో కూడిన బృందాన్ని కంపెనీ ఏర్పాటు చేసిందన్నారు. దేశ ఏఐ ప్రయాణంలో భాగమయ్యేందుకు జామ్‌నగర్‌లో 1 గిగావాట్ సామర్థ్యం కలిగిన డేటా కేంద్రాన్ని నెలకొల్పుతున్నట్లు తెలిపారు. గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్ల (జీపీయూ)ను అందించేందుకు కంపెనీ యోచిస్తోందన్నారు. త్వరలో క్లౌడ్ పర్సనల్ కంప్యూటర్ తీసుకొస్తామన్నారు. రాబోయే త్రైమాసికాల్లో జియో బ్రెయిన్ పేరుతో ఏఐ సూట్‌ను ఆవిష్కరించనున్నట్లు ఆకాశ్ అంబానీ తెలిపారు.

# త్వరలో క్విక్ ఫుడ్ డెలివరీ విభాగంలోకి ఎంట్రీ




ప్రముఖ క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ బిగ్‌బాస్కెట్ పబ్లిక్ ఇష్యూకి రావాలని యోచిస్తోంది. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఈ ప్లాట్‌ఫామ్ నిత్యావసర సరకుల నుంచి యాపిల్ ఐఫోన్ల వరకు అనేక వస్తువులను నిమిషాల్లోనే డెలివరీ అందిస్తోంది. క్విక్ కామర్స్ విభాగంలో పెరుగుతున్న డిమాండ్‌ను అందిపుచ్చుకొనేందుకు ప్రయత్నిస్తోంది. అందులోభాగంగానే ఐపీఓకు రావాలని చూస్తోంది.

2026 మార్చి నాటికి బిగ్‌బాస్కెట్ తన వ్యాపారాన్ని రెట్టింపు చేసే దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టింది. ప్రస్తుతం 35 నగరాల్లో ఉన్న తన సేవల్ని వచ్చే ఏడాది నాటికి 70కి పెంచేందుకు ప్రణాళికలు రచిస్తోంది. రానున్న 18 నుంచి 24 నెలల్లో పబ్లిక్ ఇష్యూకి వెళ్లాలని యోచిస్తోందని కంపెనీ సీఈఓ హరిమీనన్ తెలిపారు. తాజాగా ముంబయిలో జరిగిన రిటైల్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన ఓ వార్తా సంస్థతో ఈ విషయాన్ని పంచుకున్నారు. త్వరలోనే క్విక్ ఫుడ్ డెలివరీ విభాగంలో అడుగుపెట్టనున్నట్లు తెలిపారు. అయితే ఎప్పటిలోగా ఈ సేవల్ని ప్రారంభించనున్నారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు.

దేశీయ క్విక్ కామర్స్ పరిశ్రమ రెండంకెల వృద్ధిని నమోదు చేస్తోంది. స్విగ్గీ-ఇన్‌స్టామార్ట్, జొమాటో- బ్లింకిట్ వంటి సంస్థలు మహానగరాల్లో కేవలం 10 నిమిషాల్లో డెలివరీలు అందిస్తూ ఈ విభాగంలో ఉన్న డిమాండ్‌ను సద్వినియోగం చేసుకుంటున్నాయి. అంతేకాదు మార్కెట్లో తమ వాటా పెంచుకొనేందుకు ఈ విభాగంలో పెట్టుబడుల్ని పెంచుతున్నాయి. మరోవైపు బిగ్‌బాస్కెట్ ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, ఫార్మా ప్రొడక్ట్స్, ఫ్యాషన్ విభాగంలో తన వ్యాపారాన్ని విస్తరిస్తోంది. క్విక్‌ఫుడ్ డెలివరీ విభాగం కూడా ఊపందుకుంటోంది. జొమాటో బిస్ట్రో పేరిట ఈ తరహా సేవలు అందిస్తుంటే, స్విగ్గీ .. 'బోల్ట్' పేరిట, జెప్టో 'జెప్టో కేఫ్' పేరిట కేవలం 10 నిమిషాల్లోనే వినియోగదారులకు ఆహార పదార్థాలను డెలివరీ చేసే సేవలందిస్తోంది.

# స్పెషల్ ఎఫ్‌డీలు.. పన్ను ఆదాకు లాస్ట్ ఛాన్స్..మార్చి డెడ్‌లైన్లు ఇవే




ఆర్థిక సంవత్సరంలో కీలకంగా పరిగణించే మార్చి నెలలో అడుగు పెట్టేశాం. ఈ నెల 31తో ఆర్థిక సంవత్సరంతో పాటు పలు కీలకమైన గడువులూ తీరనున్నాయి. వివిధ బ్యాంకులు అందిస్తున్న స్పెషల్ ఎఫ్‌డీలతో పాటు.. పన్ను ఆదా చేసుకోవడానికి ఉన్న చివరి ఆప్షన్ కూడా ఈ ఒక్క నెలే!

పన్ను ఆదా పెట్టుబడులు

పాత పన్ను విధానాన్ని కొనసాగిస్తున్న వారు పన్ను ఆదా చేసుకోవడానికి ఇదే చివరికి అవకాశం. 2025 మార్చి 31లోగా మీ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని తగ్గించేందుకు పన్ను ఆదా పెట్టుబడి పథకాల్లో పెట్టుబడి పెట్టేందుకు ఈ ఒక్క నెలే గడువు ఉంది. ప్రస్తుతం ఆదాయపు పన్ను చట్టం కింద పన్ను మినహాయింపు అందిస్తున్న పథకాల్లో నేషనల్ పెన్షన్ స్కీమ్ , ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పన్ను ఆదా చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్ వంటి అనేక పథకాలు ఉన్నాయి. వీటిని ఓసారి పరిగణనలోకి తీసుకోవడం మంచిది.

ఐటీ రిటర్నుల అప్‌డేట్

మునుపటి ఐటీఆర్‌లో ఏవైనా తప్పులు నమోదు చేసినా లేదా ఏదైనా ఆదాయాన్ని వదిలిపెట్టినా.. వాటిని అప్‌డేట్ చేసిన రిటర్న్‌లు తిరిగి దాఖలు చేయొచ్చు. ఇందుకు చివరి తేదీ 2025 మార్చి 31అని గుర్తుంచుకోండి. సాధారణంగా ఈ %×ు=-ఖ%ని దాఖలు చేసేందుకు సంబంధిత అసెస్‌మెంట్ ఇయర్ (మదింపు సంవత్సరం) ముగింపు నుంచి రెండు సంవత్సరాల వరకు గడువు ఉంటుంది.

ప్రత్యేక ఎఫ్‌డీలు ఇవే..

అమృత వృష్టి పేరిట ఎస్‌బీఐ ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాన్ని అందిస్తోంది. 444 రోజుల కాల వ్యవధితో అందిస్తున్న ఎఫ్‌డీపై సాధారణ ప్రజలకు 7.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.75 శాతం వడ్డీ ఇస్తోంది. ఈ పథకం కూడా మార్చి 31 వరకు అందుబాటులో ఉంటుంది.

స్పెషల్ డిపాజిట్ స్కీమ్ ఎస్‌బీఐ అమృత్ కలశ్ గడువు కూడా మార్చి 31తోనే ముగియనుంది. ఈ పథకం వ్యవధి 400 రోజులు. ఈ స్కీమ్ కింద సీనియర్ సిటిజన్లకు 7.6 శాతం, మిగిలిన వారికి 7.1 శాతం వడ్డీరేటు లభిస్తుంది.

ఐఎన్‌డీ సూపర్ 300, ఐఎన్‌డీ సూపర్ 400 అంటూ రెండు కాల వ్యవధులతో ప్రత్యేక ఎఫ్‌డీ స్కీమ్‌లు ఇండియన్ బ్యాంక్ అందిస్తోంది. వీటిపై సీనియర్ సిటిజన్లకు గరిష్ఠంగా 8.05 శాతం వరకు వడ్డీ లభిస్తుంది. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంతో ఈ పథకాలు కూడా ముగుస్తాయి. వివిధ రకాల కాల వ్యవధులతో ఐడీబీఐ అందిస్తున్న ఉత్సవ్ ఎఫ్‌డీ పథకం కూడా ఈ నెలతోనే ముగియనుంది.

# ఒక్క రోజులో రూ.9 లక్షల కోట్లు.. ఐదు నెలల్లో రూ.94 లక్షల కోట్లు



కెనడా, మెక్సికో ఉత్పత్తులపై 25% టారిఫ్‌లను మార్చి 4 నుంచి అమలు చేస్తామని, చైనా ఉత్పత్తులపై అదనంగా 10% టారిఫ్ విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన తాజా ప్రకటన ప్రపంచ మార్కెట్లను కుదిపేసింది. ఆ ప్రభావం మన మార్కెట్‌పైనా పడటంతో మన సూచీలూ క్షీణించాయి. నిఫ్టీ వరుసగా ఎనిమిదో రోజూ డీలాపడింది. విదేశీ సంస్థాగత మదుపర్ల (ఎఫ్ఐఐ) అమ్మకాలు మరింత పెరగడం, ప్రపంచ ఆర్థిక అనిశ్చితులు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. దేశీయంగా చూస్తే అక్టోబరు-డిసెంబరు త్రైమాసికానికి జీడీపీ వృద్ధి గణాంకాల విడుదల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తతతో వ్యవహరించారు. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 28 పైసలు తగ్గి రూ.87.46 వద్ద ముగిసింది. బ్రెంట్ ముడి చమురు 1.27% నష్టంతో రూ.73.10 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లన్నీ నష్టాల్లోనే ముగియగా.. ఐరోపా మార్కెట్లు ప్రతికూల ధోరణిలోనే మొదలయ్యాయి.

మదుపర్ల సంపదగా పరిగణించే బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ శుక్రవారం ఒక్క రోజే రూ.9,08,798.67 కోట్లు తగ్గి రూ.3,84,01,411.86 కోట్ల (4.39 లక్షల కోట్ల డాలర్ల)కు పరిమితమైంది. ఈ వారం మొత్తం మీద రూ.20 లక్షల కోట్ల మేర మదుపర్ల సంపదకు నష్టం వాటిల్లింది. 2024 సెప్టెంబరు 27 నాటి జీవనకాల గరిష్ఠమైన రూ.4,77,93,922.68 కోట్లతో పోలిస్తే ఈ 5 నెలల్లో రూ.93.91 లక్షల కోట్ల సంపద ఆవిరవ్వడం గమనార్హం.

బీఎస్ఈ సెన్సెక్స్ క్రితం ముగింపు (74,612.43)తో పోలిస్తే 410.66 పాయింట్ల నష్టంతో 74,201.77 పాయింట్ల వద్ద ఆరంభమైంది. అదే ఒరవడి కొనసాగిస్తూ 73,141.27 పాయింట్ల వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని చేరింది. చివరకు 1414.33 పాయింట్ల నష్టంతో 73,198.10 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 420.35 పాయింట్లు కోల్పోయి 22,124.70 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 22,104.85 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని, 22,450.35 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని ఈ సూచీ తాకింది.

ఈ ఏడాదిలో సెన్సెక్స్, నిఫ్టీకి ఒక రోజులో వచ్చిన అత్యధిక నష్టాలివే.

ఫిబ్రవరి మొత్తం మీద సూచీలు 6% వరకు డీలాపడ్డాయి. వరుసగా అయిదో నెలనూ నష్టాలతో ముగించాయి.

జీవనకాల గరిష్ఠాల నుంచి 15-16% పతనం

2024 సెప్టెంబరు 27న సెన్సెక్స్ 85,978.25 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్ఠాన్ని తాకింది. అక్కడ నుంచి చూస్తే, ఇప్పటికి 12,780.15 పాయింట్లు లేదా 14.86% మేర సూచీ నష్టపోయింది. నిఫ్టీ కూడా తన జీవనకాల గరిష్ఠమైన 26,277.35 పాయింట్ల నుంచి 4,152.65 పాయింట్లు లేదా 15.70% దిగివచ్చింది. జీవనకాల గరిష్ఠాల నుంచి నిఫ్టీమిడ్‌క్యాప్ 100 సూచీ 22%, స్మాల్‌క్యాప్ 100 సూచీ 26% నష్టపోయాయి.

ఆ 5 షేర్ల వల్లే 47% నష్టాలు

శుక్రవారం సెన్సెక్స్ 30 షేర్లలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ (1.86%) మినహా మిగతా కంపెనీల షేర్లన్నీ నష్టాల్లోనే ముగిశాయి. నిఫ్టీ 50 మొత్తం నష్టంలో (420 పాయింట్లు) 5 కంపెనీలు- ఇన్ఫోసిస్, ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, టీసీఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్ల వాటానే 47% (195 పాయింట్లు) వరకు ఉంది. ఇన్ఫోసిస్ (-4.42%) ఒక్కటే సూచీని 57.3 పాయింట్ల మేర కిందకు లాగింది. నిఫ్టీ 50లో 45 కంపెనీలు భారీ నష్టాలతో ముగిశాయి.

# ఫిబ్రవరి జీఎస్టీ వసూళ్లు రూ.1.84 లక్షల కోట్లు




దిల్లీ: దేశంలో వస్తు, సేవల పన్ను వసూళ్లు మరోసారి భారీ స్థాయిలో నమోదయ్యాయి. ఫిబ్రవరి నెలకు గానూ రూ.1.84 లక్షల కోట్లు వసూలైనట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే వసూళ్లలో 9.1 శాతం వృద్ధి నమోదైంది. జీఎస్టీ ఆదాయంలో దేశీయ రెవెన్యూ వసూళ్లు 10.2 శాతం మేర పెరిగి రూ.1.42 లక్షల కోట్లకు చేరగా.. దిగుమతుల ద్వారా వచ్చే ఆదాయంలో 5.4 శాతం వృద్ధితో రూ.41,702 కోట్లుగా నమోదైంది.

ఫిబ్రవరి నెలకు వసూలైన మొత్తం వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ నుంచి రూ.35,204 కోట్లు, స్టేట్ జీఎస్టీ నుంచి రూ.43,704 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ నుంచి రూ.90,870 కోట్లు వసూలైనట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి. సెస్సుల రూపంలో రూ.13,868 కోట్లు సమకూరినట్లు కేంద్రం తెలిపింది. ఈ ఏడాది జనవరిలో అత్యధికంగా రూ.1.96 లక్షల కోట్లు వసూళ్లు నమోదైన సంగతి తెలిసిందే.



# ఫామ్‌లో లేడన్నారు.. కానీ పెద్ద మ్యాచ్‌లో సత్తా చాటాడు.. కోహ్లీపై రిజ్వాన్ ప్రశంసలు

ఛాంపియన్స్ ట్రోఫీ (లో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమ్ఇండియా 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ ఫలితంతో భారత్ దాదాపు సెమీస్ బెర్తు ఖరారు చేసుకోగా.. పాక్ ఇంటిముఖం పట్టినట్లే. ఫామ్ లేమితో తంటాలు పడుతున్న విరాట్ కోహ్లీ ((100లి) మేటి ఇన్నింగ్స్ ఆడి భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. కోహ్లీ చక్కని కవర్‌డ్రైవ్ షాట్లతో అలరించాడు. దీంతో విరాట్‌పై మాజీ భారత ఆటగాళ్లతోపాటు ఇతర దేశాల మాజీలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. భారత్‌తో మ్యాచ్ ముగిసిన అనంతరం పాక్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు. ఈసందర్భంగా కోహ్లీ ఆడిన తీరును మెచ్చుకున్నాడు. విరాట్‌ను ఔట్ చేయడానికి ఎంతో ప్రయత్నించామని.. కానీ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్‌ను తమ నుంచి లాగేసుకున్నాడని పేర్కొన్నాడు.

'విరాట్ కోహ్లీ హార్డ్ వర్క్ చూసి నేను ఆశ్చర్యపోయాను. ఈ మ్యాచ్ కోసం అతను చాలా కష్టపడి ఉంటాడు. చాలా ఈజీగా బంతిని బాదేశాడు. విరాట్‌ను ఔట్ చేయడానికి చాలా ప్రయత్నించాం. మేం అతడికి పరుగులు ఇవ్వొద్దనుకున్నాం. కానీ, సునాయాసంగా పరుగులు రాబట్టి మా నుంచి మ్యాచ్‌ని లాగేసుకున్నాడు. కోహ్లీ ఫిట్‌నెస్ లెవల్, అతను కష్టపడిన తీరును కచ్చితంగా మెచ్చుకుంటాను. ఎందుకంటే అతను క్రికెటర్. మేమూ క్రికెటర్లమే. కోహ్లీ ఫామ్‌లో లేడని అందరూ అన్నారు. కానీ, పెద్ద మ్యాచ్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడాడు' అని రిజ్వాన్ వివరించాడు.

మాకు ఆశ్చర్యంగా అనిపించలేదు: రోహిత్

'కోహ్లీ భారత్‌కు ప్రాతినిధ్యం వహించడాన్ని ఇష్టపడతాడు. ముఖ్యంగా అతను జట్టు కోసం ఆడాలని కోరుకుంటాడు. ఎప్పుడూ తన అత్యుత్తమ ఆటను ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తాడు.కీలక సమయంలో తనలోని నైపుణ్యాలను మరింత మెరుగ్గా ప్రదర్శిస్తాడు. పాక్‌పై కోహ్లీ భారీ ఇన్నింగ్స్ ఆడటం చూసి డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్నవారిలో ఒక్కరూ కూడా ఆశ్చర్యపోలేదు. ఎందుకంటే ఎన్నో సంవత్సరాలుగా జట్టు కోసం అతడేం చేస్తున్నాడో మనందరికీ తెలుసు. కోహ్లీ తనదైన స్టైల్‌లో మ్యాచ్‌ను ముగించడం బాగుంది' అని భారత కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు.

# కట్టుదిట్టంగా న్యూజిలాండ్ బౌలింగ్.. 200 దాటిన బంగ్లా స్కోర్

రావల్పిండి: ఛాంపియన్స్ ట్రోఫీలో చావో రేవో తేల్చుకోవాల్సిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ కష్టపడుతోంది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లా జట్టు 44 ఓవర్లు ముగిసే సమయానికి 7 వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ 77(110) మినహా మిగిలిన బ్యాటర్లు ఎవరూ పెద్దగా రాణించలేదు. ప్రస్తుతం జాకర్ అలీ 30(46), తాస్కిన్ అహ్మద్ 0(2) పరుగులతో క్రీజులో ఉన్నారు. న్యూజిలాండ్ బౌలర్లలో మైఖేల్ బ్రేస్‌వెల్ నాలుగు వికెట్లు తీయగా, విలియం రెండు, మాట్ హెన్రీ ఒక వికెట్ తీశారు.



# స్పిన్ బలహీనతను కింగ్ ఛేదించాడిలా..

విరాట్ కోహ్లీ ఇటీవల కాలంలో స్పిన్నర్లకు తరచూ వికెట్లు సమర్పించుకోవడం ఫ్యాన్స్‌ను ఆందోళనకు గురిచేసింది. గత ఆరు మ్యాచ్‌ల్లో ఐదుసార్లు రిస్ట్ స్పిన్నర్లకే వికెట్లు సమర్పించుకొన్నాడు. ఈ బలహీనతను అధిగమించేందుకు కింగ్ తన టెక్నిక్‌ను మెరుగుపర్చుకోవడంతో పాటు.. తీవ్రస్థాయిలో శ్రమించాడు. ఈ టోర్నమెంట్‌లో అతడి బ్యాటింగ్ శైలిలో మార్పు స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా ఫుట్‌వర్క్, స్వీప్ షాట్లలో మరింత పరిణతి కనిపిస్తోంది.

తాజాగా పాక్‌తో జరిగిన మ్యాచ్ సందర్భంగా నెట్స్ సెషన్‌కు అతడు దాదాపు రెండు గంటల ముందే చేరుకొన్నాడు. ముఖ్యంగా స్థానిక స్పిన్నర్లను పిలిపించుకొని సుదీర్ఘ సమయం ప్రాక్టీస్ చేశాడు. ముఖ్యంగా స్వీప్ షాట్ కొట్టడంపై దృష్టిపెట్టాడు. దీంతోపాటు క్రీజ్ లోపలికి వెళ్లి ఆడుతూ బ్యాక్‌ఫుట్ గేమ్‌కు పదునుపెట్టాడు.

దీనిపై స్టార్‌స్పోర్ట్స్‌లో మాజీ ఆటగాడు ఆకాశ్‌చోప్రా మాట్లాడుతూ.. "కొన్ని షాట్లు ఆడటంలో, రిస్ట్ స్పిన్‌ను ఎదుర్కోవడంలో కోహ్లీ సమస్యలను ఎదుర్కొంటున్నాడు. ఈవిషయాన్ని అతడు కూడా గ్రహించాడు. పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో అబ్రార్‌ను ఎదుర్కోవాల్సి ఉంటుందని అతడికి తెలుసు. అందుకే



స్లాగ్ స్వీప్, స్వీప్, బ్యాక్‌ఫుట్‌లో కట్స్ ఆడటంపై ఎక్కువ దృష్టిపెట్టాడు. ఇక దుబాయ్‌లో పిచ్ ఎలా స్పందిస్తోందో అతడికి తెలుసు" అని పేర్కొన్నాడు.

మ్యాచ్‌లో 14వ ఓవర్‌లో అబ్రార్ అహ్మద్ బౌలింగ్‌కు రావడంతో కోహ్లీ అప్రమత్తమయ్యాడు. సింగిల్స్‌తో మొదలుపెట్టాడు. ఆ తర్వాత కొన్ని డాట్‌బాల్స్ ఆడినా.. మంచి ఫుట్‌వర్క్‌తో మ్యాచ్ చివరివరకు అతడిని ఎదుర్కొన్నాడు. సింగిల్స్, డబుల్స్‌తో భారీ ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. అవసరమైనప్పుడు సీమర్ల నుంచి బౌండరీలు రాబట్టాడు.



# వన్డేల్లో తొలి 'డబుల్'.. సచిన్ రికార్డుకు 15 ఏళ్లు

సచిన్ తెందూల్కర్ ఆట గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. క్రీజులో కుదురుకున్నాడంటే ప్రత్యర్థి బౌలర్లపై బౌండరీలతో విరుచుకుపడటం లిటిల్ మాస్టర్ నైజం. గ్రౌండ్ ఏదైనా, ఏ టీమ్ అయినా సచిన్ పరుగుల వరద పారించేవాడు. సచిన్ తన సుదీర్ఘ కెరీర్‌లో అద్భుతమైన ఆటతీరుతో ఎన్నోరికార్డులు నెలకొల్పాడు. అందులో ఒక రికార్డు మాత్రం ప్రత్యేకమైనది అని చెప్పొచ్చు. అదే వన్డేల్లో డబుల్ సెంచరీ. సాధారణంగా 50 ఓవర్ల ఫార్మాట్‌లో సెంచరీ చేస్తేనే గొప్పగా భావిస్తారు. అలాంటిది సచిన్ ఏకంగా డబుల్ సెంచరీ బాదేసి క్రీడాలోకాన్ని ఆశ్చర్యానికి గురిచేశాడు. అప్పటికి సచిన్ వయసు 36 ఏళ్ల 10 నెలలు.

వన్డేల్లో తొలి 'డబుల్'

2010, ఫిబ్రవరి 24.. భారత్, సౌతాఫ్రికా మధ్య గ్వాలియర్‌లో రెండో వన్డే జరిగింది. ఈ మ్యాచ్‌లో సచిన్ (200లిబీ 147 బంతుల్లో 25 ఫోర్లు, 3 సిక్స్‌లు) ద్వి శతకం బాదేసి అజేయంగా నిలిచాడు. ఈ మేటి ఇన్నింగ్స్‌తో వన్డే క్రికెట్‌లో డబుల్ సెంచరీ చేసిన తొలి ఆటగాడిగా రికార్డు సృష్టించాడు మాస్టర్ బ్లాస్టర్. తర్వాత చాలామంది ఈ ఫీట్‌ను సాధించినా సచిన్ డబుల్ సెంచరీ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయింది. సచిన్ డబుల్ సెంచరీకితోడు దినేశ్ కార్తిక్ (79), ధోనీ (68) రాణించడంతో టీమ్ఇండియా 50 ఓవర్లలో 401/3 భారీ స్కోరు చేసింది. అనంతరం సఫారీలు 42.5 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌటయ్యారు. డివిలియర్స్ (114) ఒక్కడే పోరాడాడు. సచిన్ 24 ఏళ్ల కెరీర్‌లో 200 టెస్టులు ఆడి 15,921 పరుగులు చేశాడు. 463 వన్డేల్లో 18,425 రన్స్ చేశాడు. వన్డేలు, టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసింది సచినే.



# కోహ్లీ సూపర్ సెంచరీ.. అనుష్క శర్మ రియాక్షన్ ఇదే..

ఛాంపియన్స్ ట్రోఫీ (లో దాయాది పాకిస్థాన్‌ను భారత్ మట్టికరిపించింది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో నెగ్గి సెమీస్ బెర్తును దాదాపు ఖాయం చేసుకుంది. ముఖ్యంగా గత కొంతకాలంగా ఫామ్ లేమితో విమర్శలు ఎదుర్కొంటున్న స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (నిన్నటి మ్యాచ్‌లో అద్భుత ఇన్నింగ్స్‌తో శతకం సాధించడంతో అభిమానులు జోష్‌లో ఉన్నారు. కింగ్ సెంచరీపై ఆనందం వ్యక్తంచేస్తూ అతడి సతీమణి, నటి అనుష్క శర్మ ఇన్‌స్టా స్టోరీస్‌లో ఫొటో పంచుకుంది.

ఈ మ్యాచ్‌ను ఇంటినుంచి వీక్షించిన అనుష్క.. టీవీలో విరాట్ సెంచరీ సంబరాల ఫొటో తీసి షేర్ చేసింది. దానికి లవ్, హైఫై ఎమోజీలను జత చేసి తన ఆనందాన్ని పంచుకుంది. అంతకుముందు శతకం సాధించడంతో కోహ్లీ తన మెడలోని గొలుసుకున్న వెడ్డింగ్ రింగ్‌ను ముద్దాడాడు. అనుష్కకు సందేశమిచ్చేలా కెమెరాకు విజయసంకేతం చూపించాడు. ప్రస్తుతం అనుష్క పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారిందోు.

విరాట్ కోహ్లీ జిందాబాద్.. నిన్ను చూసి వేమంతా గర్వపడుతున్నాం - ప్రముఖ రచయిత జావెద్ అక్తర్

పాకిస్థాన్‌పై బ్యాటింగ్‌ను విరాట్ ఎంతగానే ఇష్టపడుతాడు.

నిజమైన హీరో - మహమ్మద్ కైఫ్

భారత్‌కు ఊహించిన విజయం. బ్యాట్‌తో, బంతితో నాణ్యమైన ప్రదర్శన చేసిన ఉన్నతమైన జట్టు మనది. కోహ్లీ, గిల్, శ్రేయస్ ఇన్నింగ్స్, మన బౌలింగ్ దళం అద్భుతం - సౌరభ్ గంగూలీ

ఎంతో ఉత్కంఠతో ఎదురుచూసిన మ్యాచ్‌కు తగిన ముగింపు. గొప్ప నాకౌట్. వెల్‌డన్ టీమ్ఇండియా. కోహ్లీ, శ్రేయస్, గిల్ సూపర్ ఇన్నింగ్స్ ఆడారు. బౌలర్లు కుల్‌దీప్, హార్దిక్ అద్భుతంగా బంతులేశారు - సచిన్ తెందూల్కర్

# రెండు మ్యాచ్‌ల్లో ఓడినా పాకిస్థాన్‌కు ఇంకా సెమీస్ అవకాశాలు.. ఎలాగంటే?

ఛాంపియన్స్ ట్రోఫీ 2025)లో ఆతిథ్య పాకిస్థాన్ జట్టు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఆ జట్టు ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడి సెమీస్ రేసులో చాలా వెనకబడి పోయింది.



# కివీస్.. సెమీస్ బెర్తులను తేల్చేస్తుందా?

రావల్పిండి: సెమీఫైనల్‌పై కన్నేసిన న్యూజిలాండ్ ఛాంపియన్స్ ట్రోఫీలో సోమవారం బంగ్లాదేశ్‌తో తలపడుతుంది. తొలి మ్యాచ్‌లో 60 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసిన కివీస్.. రెట్టించిన విశ్వాసంతో ఉంది. మంచి రన్‌రేట్ (1.200) కూడా కలిగి ఉన్న ఆ జట్టు గ్రూప్-ఎలో ప్రస్తుతం రెండో స్థానంలో ఉంది. మరోవైపు బంగ్లాదేశ్‌ది చావో రేవో తేల్చుకోవాల్సిన పరిస్థితి. తొలి మ్యాచ్‌లో భారత్ చేతిలో ఆరు వికెట్ల తేడాతో ఓడిన ఆ జట్టు, గ్రూపులో మూడో స్థానంలో ఉంది. బలంగా ఉన్న కివీస్‌ను అడ్డుకోవడం బంగ్లాదేశ్‌కు సవాలే. అయితే గత ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను బంగ్లా ఓడించింది. ఈ మ్యాచ్‌తో గ్రూప్-ఎలో సెమీస్ బెర్తులు తేలిపోయే అవకాశముంది. న్యూజిలాండ్ గెలిస్తే.. ఆ జట్టుతో పాటు భారత్ కూడా ముందంజ వేస్తుంది. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల నిష్క్రమణ ఖరారవుతుంది. కివీస్ ఓడితేనే పాక్, బంగ్లా రేసులో ఉంటాయి.

# కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోండిలా..!





కాలేయ వ్యాధుల పట్ల అవగాహన పెంచి మన లివర్ హెల్త్‌ను మెరుగుపరిచేందుకు ఏటా ఏప్రిల్ 19ని వరల్డ్ లివర్‌గా డేగా పాటిస్తుంటారు. శరీరం నుంచి వ్యర్థాలను లివర్ తొలగించి శరీరంలో ఆరోగ్యకర బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను నిర్వహించడంతో పాటు రక్తం గడ్డ కట్టడాన్ని నివారిస్తుందని కొలంబియా యూనివర్సిటీ సర్జరీ డిపార్ట్‌మెంట్ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. లివర్ 500కుపైగా భిన్నమైన కీలక విధులను నిర్వర్తించి కష్టపడే అవయవమని అమెరికన్ లివర్ ఫౌండేషన్‌ర వివరించింది. లివర్ కంటే కేవలం మెదడు మాత్రమే అధిక విధులను నిర్వర్తిస్తుంది.

శరీరంలో జీవక్రియలకు సంబంధించిన విధులను లివర్ అధికంగా నిర్వర్తిస్తుండటంతో మనం తీసుకునే ఆహారం లివర్ పనితీరుపై ప్రభావం చూపుతుంది. అధిక షుగర్, వేపుడు పదార్థాలు, మద్యం, ప్రాసెస్ చేసిన మాంసం వంటి ఆహార పదార్థాలు అధికంగా తీసుకుంటే లివర్ ఆరోగ్యం దెబ్బతింటుందని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి ఆహారం అతిగా తీసుకుంటే ఫ్యాటీ లివర్ వ్యాధి బారినపడే ముప్పు ఎక్కువగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

చక్కెరతో కూడిన పానీయాలను అధికంగా తీసుకుంటే కాలేయంపై భారం తీవ్రమవతుందని, ఆపై కొవ్వును అది నిల్వ చేసుకునే క్రమంలో నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ (ఎన్ఏఎఫ్ఎల్‌డీ) బారినపడే అవకాశం ఉందని యోగ, లైఫ్‌స్టైల్ నిపుణులు నమిత చంద్ర చెబుతున్నారు. అతిగా ఏం తీసుకున్నా చివరికి గ్లూకోజ్ అయినా ఫ్యాటీ లివర్‌కు కారణమవుతుందని, మరో రకమైన చక్కెర ఫ్రక్టోజ్ కూడా పలు కారణాలతో లివర్‌కు హానికారకమేని అన్నారు. ఆహారపదార్థాలకు రుచి పెంచే ఫ్రక్టోజ్‌తో మరింత ముప్పు ఉంటుందని చెప్పారు. ఇక పండ్లలోనూ ఫ్రక్టోజ్ ఉండటంతో వీటిని పరిమితంగా తీసుకుంటే మేలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రాసెస్డ్ ఫుడ్స్, వేపుళ్లు, షుగర్ డ్రింక్స్‌కు దూరంగా ఉంటూ మాంసం, మద్యం వంటివి మితంగా తీసుకుంటూ కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నమిత సూచించారు.

# కండ్లు పొడిబారుతున్నాయా?

కండ్లలో నీళ్లు ఉత్పత్తి కానప్పుడు, ఊరిన నీళ్లు వెంటనే ఆవిరైపోయి తగినంత తడి లేనప్పుడు మనకు కండ్లు పొడిబారే సమస్య ఏర్పడుతుంది. చాలామందిలో కనిపించే ఈ సమస్య కొన్నిసార్లు రోజువారీ పనులకు ఇబ్బందికరంగా మారుతుంది. దీని కారణంగా కండ్లలో మంట, ఎర్రబారడం, కాంతిని తట్టుకోలేకపోవడం, గరగరగా ఉండటం లాంటివి సంభవిస్తాయి. వాతావరణ పరిస్థితులు, ఎక్కువ సమయంపాటు స్క్రీన్లకు అతుక్కుపోవడం, ఇతర ఆరోగ్య సమస్యలు%ౌ% ఎలా వచ్చినాసరే డ్రైఐస్‌కు తగిన చికిత్స తీసుకోవాలి. అయితే, కొన్ని ఉపశమన చర్యల ద్వారా ఈ సమస్యను నివారించవచ్చు.



తగినన్ని నీళ్లు: శరీర ఆరోగ్యానికి తగినన్ని నీళ్ల తాగడం చాలా అవసరం. రోజులో తగిన మోతాదులో నీళ్లు తాగుతూ ఉంటే కన్నీళ్ల ఉత్పత్తికి సహకరిస్తుంది. అలా కండ్ల పొడిబారడాన్ని నివారించవచ్చు.

కంటిచుక్కలు: మందుల దుకాణాల్లో దొరికే ఐ డ్రాప్స్ కండ్లలో తగినంత తడిని ఉంచి పొడిబారకుండా చూస్తాయి. అయితే వీటిలో ప్రిజర్వేటివ్స్ లేనివాటిని ఎంచుకోవాలి. ప్యాక్‌మీదున్న సూచనలు పాటించాలి.

రెప్పలు వాల్చడం: ఎక్కువసేపు డిజిటల్ తెరలకు అతుక్కుపోవడంతో రెప్పలు వాల్చడం తగ్గిపోతుంది. దీంతో కండ్లు పొడిబారిపోతాయి. కాబట్టి, కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లు, ఇతర డిజిటల్ పరికరాలను చూస్తున్నప్పుడు తరచుగా రెప్పలు కొడుతూ ఉండాలి.

తెరలకు దూరంగా: కండ్ల మీద ఒత్తిడి తగ్గడానికి, పొడిబారకుండా ఉండటానికి తెరలకు ఎక్కువసేపు అంటుకుపోకూడదు. దీనికోసం 20 20 20 నియమం అనుసరించాలి. ప్రతి ఇరవై నిమిషాలకోసారి 20 సెకండ్లు బ్రేక్ తీసుకోవాలి. ఈ సమయంలో 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువుమీద దృష్టి సారించాలి.

హ్యుమిడిఫయర్ వాడటం: గదుల్లో ఫ్యాన్ల నుంచి వీచే గాలి కండ్లను పొడిబారుస్తుంది. హ్యుమిడిఫయర్లను వాడటం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చు.

దుమ్మునుంచి రక్షణ: బయటికి వెళ్లినప్పుడు గాలి, దుమ్ము, ఎండ నుంచి కండ్లను కాపాడుకోవడానికి సన్‌గ్లాసెస్ లేదా గాగుల్స్ వాడటం మంచిది.

మంచి ఆహారం: ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు ఎక్కువగా ఉండే సాల్మన్ చేపలు, అవిసెగింజలు, వాల్‌నట్స్ లాంటివి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి కండ్లలో మంటను తగ్గిస్తాయి. కన్నీటి నాణ్యతను పెంచుతాయి. అదనంగా విటమిన్ ఎ, సి, ఇ తగిన మోతాదులో ఉన్న ఆహారం తీసుకోవాలి.

ఎన్ని రక్షణ చర్యలు చేపట్టినా ఇబ్బంది అలానే ఉంటే కంటి వైద్యుణ్ని సంప్రదించాలి. కండ్లు పొడిబారడానికి కారణం తెలుసుకుని తగిన చికిత్స తీసుకోవాలి.

# కాలేయాన్ని కాపాడుకునేందుకు ఏ జాగ్రత్తలు తీసుకోవాలి?

లివర్ సంబంధిత వ్యాధుల గురించి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 19వ తేదీ “వరల్డ్ లివర్ డే” గా జరుపుకుంటున్నాం. ఈ మేరకు లివర్ వ్యాధుల తీవ్రత గురించి అందరికీ అవగాహన కల్పించే ఉద్దేశంతో “లివర్ క్యాన్సర్ పరిణామాలు.. చికిత్సా విధానాలు.. అధునాతన వైద్యం” గురించి తెలుసుకుందాం అని చెబుతున్న రెనోవా %-% ఎన్ ఐ జి యల్ హాస్పిటల్స్ కు చెందిన డైరక్టర్ %ఽ% సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు అండ్ లివర్ ట్రాన్సుప్లాంట్ సర్జన్ డాక్టర్. ఆర్.వి. రాఘవేంద్ర రావు గారు వివరించారు. అవేంటో ఆయన మాటల్లోనే..



1. లివర్ సర్జరీ (హెపటెక్టమీ):

ఈ అత్యున్నత సున్నితమైన శస్త్ర చికిత్స (హెపటెక్టమీ) ద్వారా క్యాన్సర్ సోకిన లివర్ భాగాన్ని తొలగించడం జరుగుతుంది. క్యాన్సర్‌ను పూర్తిగా నిర్మూలించడంలో ఈ హెపటెక్టమీ అనేది ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ప్రస్తుత కాలంలో ఈ ఆపరేషన్‌ను లాపరోస్కోపి, రొబోటిక్ అసిస్టెడ్ విధానాల ద్వారా చేయడానికి వీలవుతుంది. తద్వారా ఆపరేషన్ మెరుగ్గా చేయగలగడమే కాకుండా తొందరగా రోగి రికవరీ అవ్వడానికి కూడా ఈ విధానాలు దోహదపడుతాయి.

2. లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్:

లివర్ క్యాన్సర్ బాగా ముదిరిన దశలో ఉన్నప్పుడు లేదా క్యాన్సర్‌తో పాటుగా లివర్ సిర్రోసిస్ బాగా ముదిరిన దశలో ఉన్నప్పుడు లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేస్తారు. ఈ పద్ధతిలో చెడిపోయిన కాలేయాన్ని పూర్తిగా తొలగించి కొత్త కాలేయాన్ని అమర్చడం జరుగుతుంది. ఇందుకు ఆరోగ్యవంతమైన కాలేయాన్ని బ్రెయిన్ డెడ్ (కాడెవర్ లివర్ %-% డీడీఎల్‌టీ) అయిన వ్యక్తి నుంచి లేదా కుటుంబ సభ్యుల నుంచి (లివింగ్ డోనార్ %-% ఎల్ డి ఎల్ టి) ద్వారా పొందడానికి అవకాశం ఉంటుంది. అయితే ఈ విధానంలో అనేక సాధక బాధకాల్ని అధిగమించవలసిన అవసరం ఉంటుంది.

3. కీహొల్ ఆపరేషన్స్:

కొన్ని సందర్భాలలో ఈ క్లిష్టమైన హెపటెక్టమీ ఆపరేషన్స్‌ను తేలికపాటి లాపరోస్కోపి, రొబోటిక్ విధానాల ద్వారా చేయడానికి వీలవుతుంది. తద్వారా రోగి రికవరీని సుగమం చేయడమే కాకుండా ఆపరేషన్ చేసిన ప్రాంతంలో గాటు గాని మచ్చ గాని లేకుండా ఆపరేషన్ పూర్తి చేయడానికి వీలవుతుంది.

4. క్యాన్సర్ మందుల వాడకం:

ఆధునిక రీసెర్చ్ ద్వారా అందుబాటులోకి వచ్చిన పరిజ్ఞానంతో లివర్ క్యాన్సర్‌ను కొన్ని మందుల వాడకం ద్వారా నిర్జీవం చేయడానికి వీలవుతుంది. ఇందులో ప్రముఖంగా టార్గెటెడ్ థెరపీ, ఇమ్యునోథెరపీల ద్వారా శరీరం రోగ నిరోధక శక్తిని వినియోగించుకుంటూ లివర్ క్యాన్సర్ తీవ్రతను, వ్యాప్తిని అరికట్టడానికి అలాగే క్యాన్సర్ దశని తగ్గించడానికి వీలవుతుంది.

5. టీం వర్క్:

లివర్ క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన రోగాల్ని సమర్థవంతంగా ఎదుర్కోవడంలో అన్ని రంగాలు కలిసి పనిచేయడం చాలా ముఖ్యం. ఇందులో ప్రతి రోగిని ఆంకాలజిస్టు, హెపాటాలజిస్ట్, సర్జన్ అలాగే ఇతర రంగాల నిపుణులు పరిశీలించి విశ్లేషణ చేయడం ద్వారా రోగి పరిస్థితి, క్యాన్సర్ తీవ్రత, క్యాన్సర్ దశ లాంటి అనేక విషయాలను పరిగణలోకి తీసుకుంటూ మల్టీ డిసిప్లినరీ విధానాల ద్వారా క్యాన్సర్‌పై పై చేయి పొందడానికి వీలవుతుంది.

6. సవాలు:


ఇంత ఆధునిక పురోగతి జరిగినప్పటికీ కూడా లివర్ క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించడం అనేది ఇంకా ఒక్క సవాలుగానే ఉన్నది. అదే విధంగా క్యాన్సర్‌ను కలుగజేసే హెపటైటిస్ %దీ%, హెపటైటిస్ %జ% వైరస్ ల నియంత్రణ కూడా ఇంకా పూర్తిస్థాయిలో జరగాల్సి ఉన్నది. అయితే నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తూ ఆధునిక శస్త్ర చికిత్సలు అవలంబిస్తూ సమాజంలో లివర్ క్యాన్సర్ పైన దానికి అందుబాటులో ఉన్నటువంటి చికిత్స విధానాల పైన అవగాహన కల్పిస్తూ మరింత పురోగతి పొందడానికి అవకాశం ఉంది.

7. జాగ్రత్తలు:

అనేక రకాల లివర్ సమస్యలను క్రమబద్ధమైన జీవన సరళి, చక్కటి ఆహారపు అలవాట్లతో నివారించవచ్చు. మద్యపానానికి దూరంగా ఉండటం, హెపటైటిస్ వ్యాక్సిన్ తీసుకోవటం ద్వారా లివర్ వ్యాధులను నివారించుకోవచ్చు.

# కీలు మార్పిడితో కొత్త జీవితం

శరీర అవయవాల కదలికలకు కీళ్ల ఆరోగ్యమే కీలకం. కానీ, మారిన జీవన శైలి, ఆహారపు అలవాట్లు, ఆర్థరైటిస్ వంటి కారణాల వల్ల కీళ్లనొప్పులతో బాధపడుతున్న వారి సంఖ్య ఇటీవల క్రమేణా పెరుగుతున్నది. దీంతో చిన్న చిన్న పనులు చేసుకోవడంలోనూ శరీరం సహకరించని పరిస్థితి దాపురిస్తున్నది. తీవ్రమైన కీళ్లనొప్పులతో శారీరకంగా, మానసికంగా అంతులేని బాధ అనుభవించాల్సిన దుస్థితి నెలకొంటున్నది. అయితే, వైద్య శాస్త్ర రంగంలో అభివృద్ధి కారణంగా ఇప్పుడు కీళ్లు దెబ్బతిన్న వాళ్లు తమ జీవనయాత్రలో రాజీపడాల్సిన అవసరం ఎంతమాత్రమూ లేదు. కీలు మార్పిడి చేయించుకుని సాధారణ జీవితం గడిపేయవచ్చు. కీళ్లనొప్పులతో బాధపడుతూ మందులతో సరిపెట్టుకునే వాళ్లతో పోలిస్తే, కీలు మార్పిడి చేయించుకున్న వాళ్లు 90 శాతం మెరుగైన జీవితం గడుపుతున్నట్టు ఇటీవల ఓ అంతర్జాతీయ అధ్యయనం వెల్లడించింది.



మోకాళ్లు, తొడలు, భుజాలు తదితర ప్రదేశాలలో రెండు ఎముకలు ఒకదానిపై మరొకటి ఆధారపడి ఆ శరీర భాగంలో కదలికకు తోడ్పడే ఏర్పాటే కీలు. సాధారణంగా ఆర్థోపెడిక్ సర్జన్లే ఈ కీలు మార్పిడి శస్త్రచికిత్సను నిర్వహిస్తారు. నొప్పిని నివారించి, సాధారణ జీవితం గడిపేందుకు కీలు మార్పిడి చేయించుకోవలసిందిగా డాక్టర్లు సిఫారసు చేస్తారు. కీలు మార్పిడి శస్త్రచికిత్స అంటే చెడిపోయిన, పనిచేయలేని స్థితికి చేరిన కీలును తొలగించి దాని స్థానంలో కొత్తదైన కృత్రిమ కీలును అమర్చడమే. ఈ సర్జరీలో కొన్నిసార్లు కీలు మొత్తాన్ని కాకుండా దానిలో దెబ్బతిన్న కొంతభాగాన్ని మాత్రమే తొలగిస్తారు.

కీళ్లనొప్పుల సమస్య పరిష్కారానికి డాక్టర్లు సిఫారసు చేసే చిట్టచివరి చికిత్స కీలు మార్పిడి శస్త్రచికిత్స. మందులు, ఫిజియోథెరపీ వల్ల ప్రయోజనం కనిపించని పరిస్థితులలోనే డాక్టర్లు కీలు మార్పిడిని సూచిస్తారు. తీవ్రమైన ఆర్థరైటిస్, కీళ్లనొప్పులు, అంగవైకల్యాన్ని సరిచేయటానికి సంబంధించి కీలు మార్పిడి చాలా ప్రభావవంతమైన, కచ్చితమైన పరిష్కారం. చాలా సందర్భాలలో ఆస్టియో ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ కారణంగానే వ్యక్తి కీళ్లు పనిచేయలేని పరిస్థితికి చేరుకుంటాయి. భరించ శక్యం కాని కీళ్లనొప్పులు, కీళ్లు బిగుసుకుపోవడం, కుంటడం, కదలిక బాగా తగ్గిన వాళ్లకు కూడా డాక్టర్లు కీలు మార్పిడిని సిఫారసు చేస్తుంటారు.

కీళ్లు దెబ్బతిన్న స్థాయి తీవ్రతను బట్టి నడక, నిలబడటం, చెప్పులు వేసుకోవటం, మెట్లెక్కటం వంటి రోజువారీ పనుల్లో రోగులు ఇబ్బందిపడుతుంటారు. ఇలాంటివారికి దెబ్బతిన్న మృదులాస్థిని, ఎముకను మార్చివేసి కీలు కదలికను పునరుద్ధరించే విధంగా కీలు మార్పిడి సర్జరీ చేస్తారు. దీనిలో దెబ్బతిన్న కీలును సరిచేస్తూ అక్కడి కండరాలు, లిగ్మెంట్స్ అందుకు సహాయపడేలా చేస్తారు. కీలును ఎక్రిలిక్ సిమెంటుతో ఎముకకు అతికిస్తారు లేదా నొక్కి ఎముకకు బిగిస్తారు. ఇలా నొక్కి ఉంచటం వల్ల ఇన్‌ప్లాంట్ చుట్టూతా ఎముక అభివృద్ధి చెందుతుంది.

# ఈ తలనొప్పి ప్రమాదకరమా?

మా బాబు వయసు 10 సంవత్సరాలు. రెండు మూడు నెలలుగా తలనొప్పి అంటున్నాడు. వైద్యులను సంప్రదిస్తే పరీక్షలు చేసి, అంతా బాగానే ఉందని చెప్పారు. చదవడం ఇష్టంలేక అలా అంటున్నాడేమోనని అనుమానంగా ఉంది. బాగా చదువట్లేదనే కంప్లయింట్ ఉపాధ్యాయుల నుంచి కూడా రాలేదు. ముందునుంచీ బాగానేచదువుతాడు. ఈ మధ్య తరచూ తలనొప్పి అంటుంటే ఆందోళనగా ఉంది. ఈ తలనొప్పి ప్రమాదకరమా? సమాధానమివ్వండి.

మీ పిల్లవాడికి వైద్య పరీక్షలూ చేయించామని చెప్పారు. కానీ, ఎలాంటి పరీక్షలు చేయించారనేది తెలపలేదు. పిల్లల్లో తలనొప్పి రావడం సహజం. కానీ, అది ప్రమాదకరమైనదా.. కాదా అనేది తెలియాలంటే పిల్లల్లో ఎలాంటి లక్షణాలు ఉన్నాయో గ్రహించాల్సి ఉంటుంది. తలనొప్పితోపాటు వాంతులు, ప్రవర్తనలో మార్పులు, ఎప్పుడూ పడుకొని ఉండటం, పనులు శ్రద్ధగా చేయకపోవడం, ఫిట్స్ రావడం వంటివి ప్రమాదాన్ని సూచించే లక్షణాలు. పీడియాట్రీషియన్ సమక్షంలో కంటిచూపునకు సంబంధించి పరీక్షలు చేయాలి. కళ్లద్దాలు అవసరమో, కాదో చూసుకోవాలి. మెదడు పనితీరు, నరాల పనితీరు, నాడీ కణాల పనితీరుకు సంబంధించిన పరీక్షలు చేయాలి.

మెదడులో ఏదైనా కణితి ఉంటే తీవ్రమైన తలనొప్పి ఉంటుంది. అంతేకాకుండా మీ కుటుంబంలో ఎవరికైనా పార్శ్వపునొప్పి ఉందా.. లేదా అనే విషయం కూడా మీరు చెప్పలేదు. అలాంటిదేమైనా ఉంటే పిల్లలకు కూడా మైగ్రెయిన్ రావొచ్చు. ఈరోజుల్లో చాలామంది పిల్లలు ఎక్కువసేపు ఫోన్, ట్యాబ్లెట్, టీవీలతోనే గడుపుతున్నారు. వీటి ప్రభావం వల్ల తలనొప్పి, కళ్ల నుంచి నీరు రావడం, చూపు మందగించడం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ముందుగా పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్‌ను సంప్రదించడం మంచిది. బ్రెయిన్ ట్యూమర్ అని ముందే ఊహించుకొని ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అవసరమైతే పీడియాట్రిక్ ఆఫ్తాల్మాలజిస్ట్‌ను సంప్రదించి, సమస్య గురించి తెలిసిన తర్వాత తదుపరి నిర్ణయం తీసుకోవడం ఉత్తమం.



Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy